Downloaded from https:// www.studiestoday.com

కర్నాటక ప్రభుత్వం

# సమాజ విజ్ఞానం

# SOCIAL SCIENCE

తెలుగు మాధ్యమం

Telugu Medium

**6**

ఆరవ తరగతి

Sixth Standard

ద్వితీయ సెమిస్టర్

Second Semester

2015

©KTBS Not to be republished

KARNATAKA TEXT BOOK SOCIETY (R.)
100 Feet Ring Road, Banashankari 3rd Stage,
Bengaluru - 560 085.

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# విషయ సూచిక

## ద్వితీయ సెమిస్టర్


| క్ర. సం | పాఠం పేరు | పుట సంఖ్య |
|---|---|---|
| | **చరిత్ర** | |
| 1 | భక్తి మార్గాలు | 1 |
| 2 | మరచి పోలేని విజయ నగర సామ్రాజ్యం | 6 |
| 3 | బహమని రాజ్యం | 16 |
| 4 | మొగల్ సామ్రాజ్య స్థాపన - పతనం | 26 |
| 5 | ఛత్రపతి శివాజి | 37 |
| 6 | మైసూరు రాజ్యం | 43 |
| 7 | కెళది, చిత్రదుర్గం మరియు యలహంక | 53 |
| 8 | కొడగు, కిత్తూరు, తుళునాడు, హైదరాబాద్ - కర్నాటక | 60 |
| | **పౌర శాస్త్రం** | |
| 9 | కేంద్ర ప్రభుత్వం | 76 |
| 10 | రాష్ట్ర ప్రభుత్వం | 84 |
| 11 | మన న్యాయాంగం | 90 |
| 12 | జాతీయ సమైక్యత | 95 |
| 13 | జాతీయ చిహ్నాలు | 100 |
| | **భూగోళ శాస్త్రం** | |
| 14 | యూరప్- ఆసియా పర్యాయ ద్వీపం | 109 |
| 15 | ఆఫ్రికా - కేంద్రీయ భూఖండం | 127 |


©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 1 | భక్తి మార్గాలు |
|---|---|

**పాఠం పరిచయం**

మీకు పురందరదాసు మరియు కనకదాసు గార్ల విషయాలు తెలుసుకదా? వారు సమాజానికి ఏమి సేవలు చేశారు? వారిలాగా ఉత్తర భారత దేశంలో భక్తి సాదువులు తమ బోధనలతో సమాజాన్ని జాగృతి పరచారు.

ఈ పాఠంలో భక్తి మార్గపు ఆశయాలు, అర్థం మరియు లక్షణాలు తెలియ జేయడమైంది. శ్రీచైతన్యుడు, గురునానక్, మీరాబాయి మరియు సూఫి సాదువులను పరిచయం చేయడమైంది. వీటితోపాటు భక్తిమార్గాలు విభిన్న మతాల మధ్య సాధించిన సామరస్యం, స్థానిక భాషల అభివృద్ధికి చేసిన సేవలు వివరించడమైంది.

**సామర్థ్యాలు**

1 భక్తి సాదువుల బోధనలు సామాజిక సామరస్యానికి చేసిన సేవలను అర్థం చేసుకోవడం.

2 సాదువుల బోధనలను తెలుసుకొని, ఉదార భావనలు అలవరచుకోవడం.

©KTBS Not to be republished

❀ మనదేశం సాదుపుంగవులకు పుట్టినిల్లు. ఈ నేలలో వందలాది మంది సాదువులు కాలకాలానికి జన్మించారు. వీరు సమాజంలో సామరస్యం తేవడంతోపాటు ప్రజలను సన్మార్గంలో ముందుకు నడిపించారు. వారు సామాజిక లోపదోషాలను కూడా తప్పనిసరిగా ఎత్తి చూపారు.

సాదువులు భక్తి మార్గాలను బోధించారు. దేవుడి కృపను పొందడానికి భక్తియే మార్గమని నమ్మారు. ఈ సంప్రదాయాన్ని భక్తి మార్గం (భక్తి పంథం) అంటారు.

**భక్తి మార్గాల సారాంశం**

- భక్తి మార్గం మంచి చెడు అను భేదభావాలను ఖండించి సమానత్వాన్ని చాటిచెప్పింది.
- భక్తి సాదువులు మూఢాచారాలను వ్యతిరేకించి, వాటిని ఖండించారు.
- సూఫి సాదువులు మతం అనగా ప్రేమ, మానవ సేవ అని చాటి చెప్పారు. దేవుడు ఒక్కరే తప్ప చాలామంది లేరని నొక్కి చెప్పారు.
- సాదువులు ప్రజా హృదయాలను ఆకట్టుకొను కార్యాలు చేశారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## భక్తి సాధువులు


చిత్రం 1.1 - శ్రీ చైతన్యుడు

**శ్రీచైతన్యుడు:** వీరు పశ్చిమ బెంగాల్‌లో జన్మించారు. వీరు జాతి (కుల) భేదాలను వ్యతిరేకించి, ముక్తికి భక్తి ఒక్కటే మార్గమని తెలిపారు.

ప్రేమ, సహోదరభావం, దానగుణం మొదలగునవి శ్రీచైతన్యుడి బోధనలలోని సారాంశం. వీరు భారతదేశమంతటా తీర్థయాత్రలు చేసి, ప్రేమ సందేశం చాటి చెప్పారు.


చిత్రం 1.2 - గురునానక్

**గురునానక్:** గురునానక్ సిఖ్ మార్గపు వ్యవస్థాపకుడు. వీరు అప్పటి పాకిస్తాన్‌లో గల పంజాబ్‌లో జన్మించారు. వీరు హిందూ-ముస్లిం మతాల సమాన అంశాలను నొక్కి చెప్పారు. 'గ్రంథ సాహిబ్' అను సిక్కుల పవిత్ర గ్రంథంలో వారి 'జపజిలు' అను పిలువబడు పాటలున్నాయి. దేవుడి నామాన్ని జపించడం, మంచి కార్యాలు చేయడం సిక్కుమార్గం మహత్వాన్నిచ్చింది. అది స్త్రీ-పురుషుల సమానత్వాన్ని నొక్కి చెప్పింది. "రాజ మహారాజులకు, ప్రతిపాదకులకు జన్మనిచ్చు స్త్రీలు పురుషుల కంటే ఎలా తక్కువ కాగలరు?" అని గురునానక్ ప్రశ్నించారు. నాకు లక్ష నాలుకలున్ననూ, వాటి నన్నింటిలో ఒక దేవున్ని ప్రార్థిస్తానని గురునానక్ తెలిపారు. గురునానక్ తన దేశ సంచారంలో కర్నాటకను కూడా సందర్శించారు. వారు బీదర్‌లో బస చేసిన స్థళాన్ని గురునానక్ ఝురా అని పిలుస్తారు.


చిత్రం 1.3 - మీరాబాయి

**మీరాబాయి** : కలియుగ దేవతగా గౌరవించబడిన సాధువు మీరాబాయి భారతదేశపు మహాకీర్తనగార్తి. ఆమె రాజస్థాన్‌లోని రాజపుత్రుల రాజ కుటుంబంలో జన్మించింది. ఆమెకు తాత ఇచ్చిన కృష్ణుడి విగ్రహంతో రోజులు గడపడం చాలా ఇష్టం. కృష్ణుడే ఆమెకు ఆరాధ్యదైవం. ఆమె చేస్తున్న కృష్ణుడి ఆరాధనను ఆమె అత్త కఠినంగా వ్యతిరేకించింది. దీనిని తట్టుకోలేని మీరాబాయి రాజమహలు వదిలి, శ్రీకృష్ణుడి క్షేత్రమైన బృందావనానికి వెళ్ళింది. ఆమె రాసిన కీర్తనలలో భక్తి, ప్రేమ పుచ్చుకొంది. ఆమె పూజించిన దేవుడి పేరు "గిరిధర గోపాలుడు" తన వందలాది భజనలతో మీరాబాయి ప్రజాహృదయాలలో శాశ్వత స్థానం పొందారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

***ఇతర ప్రముఖ భక్తి సాధువులు***

• ***కబీర్‌దాస్:*** *వీరు కుల వ్యవస్థల అన్యాయం, విగ్రహపూజ, తీర్థయాత్రలు, ఉపవాసాలు, ముడుపులు, మతాచారాలను ఖండించారు. తాను అల్లా మరియు శ్రీరాముడి శిశువుగా చెప్పారు.*

• ***తులసీదాస్:*** *వీరు 'రామచరితమానస' అను ప్రసిద్ధ గ్రంథం రాశారు.*

• ***సూర్‌దాస్:*** *వీరు ఒక సాధుకవి. వీరి ప్రఖ్యాత గ్రంథాలు పుట్టుకతో గ్రుడ్డివాడు, 'సూర్ సాగరం'.*

**సూఫి మార్గం:** సూఫి మార్గం అరేబియాలో ఉద్భవించి, భారత దేశంలోనికి ప్రవేశించింది. పేదరికానికి ప్రతీకగా, సూఫి సాధువులు గరుకు ఉన్ని బట్టలను (సూఫ్) ధరించేవారు. అందువల్ల వీరిని సూఫీలుగా పిలిచారు. వీరు కాలక్రమేణ యోగా, వేదాంతం, బౌద్ధమతాల ఆలోచనలకు ప్రభావితులయ్యారు. అనేకమంది సూఫి సాధువులు (ఉదాహరణకు బాబా బుడన్) దత్తాత్రేయుడి ఆరాధకులు. బుడన్ అల్ దీన్‌లాంటి బీజాపూర్ సూఫి సాధువులు శ్రీ కృష్ణున్ని తమ పాటలలో స్తుతించారు.

మతం అనగా ప్రేమ, మానవసేవగా సూఫీలు చాటి చెప్పారు. కీర్తనలు, నర్తన వీరి భక్తి విధానం. ఈ రెండింటినీ సంప్రదాయవాదులు బహిష్కరించారు. సూఫీలలో మహిళలు కూడా ఉండేవారు. సూఫి అనుచరి బియా అను మహిళను ఇప్పుడు కూడా పూజిస్తారు.

**నిజాముద్దీన్ - ఔలియ :** వీరు భారతదేశ ప్రముఖ సూఫి సాధువు. వీరు ఢిల్లీలో స్థిరపడి పేదరికంగా జీవించారు. మసీదు ఆవరణంలో గల మైదానంలోని గడ్డిమీద వీరి కార్యాచరణాలు జరిపేవారు. వీరికి ఢిల్లీ సుల్తాన్ దానంగా ఇచ్చిన గ్రామాన్ని తిరస్కరించారు. రాజకీయాలకు దూరంగా ఉండేవారు. తనను దర్శించడానికి వచ్చే భక్తులకు సద్గుణాలు, కరుణ సందేశాలు ఇచ్చేవారు.



చిత్రం 1.4 - నిజాముద్దీన్-ఔలియ

**బందే నవాజ్:** వీరు ప్రఖ్యాత కర్నాటక సూఫి సాధువు. వీరి ఆకర్షణీయ దర్గా గుల్బర్గాలో ఉంది. వీరిని హిందువులు కేశవ చైతన్యుడిగా భావించి ఆరాధించేవారు.



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**చిస్తి:** సూఫి మార్గంలో చిస్తి తెగ ప్రముఖమైంది. దీని స్థాపకుడైన **ముయినుద్దీన్ చిస్తి** అజ్మీర్‌కు విచ్చేసి, అక్కడ తమ కేంద్రం స్థాపించారు. దైవభక్తి, గురుసేవ, సన్మార్గంలో నడవడం చిస్తి అనుచరుల లక్షణం. చిస్తీలకు హిందూ-ముస్లిం మత సామరస్యం గురించి నమ్మకముండేది. వీరు ప్రజలు ఉపయోగించు (మాట్లాడు) స్థానిక భాషలలో కవిత్వాలు రాశారు. వీరిలో ఆగ్రాలోని ఫతేపూర్‌లోగల సలీమ్ చిస్తి ప్రసిద్ధులు.



**చిత్రం 1.5 - సలీమ్ చిస్తి సమాధి - ఆగ్రా**

©KTBS Not to be republished

**భక్తి మార్గాల పరిణామాలు**

- భక్తి సాదువులు హిందూ-ముస్లిం మతసామరస్యం సాధించడానికి కారకులయ్యారు.
- భక్తి సాదువులు ప్రజలు మాట్లాడు స్థానిక భాషలలో సాహిత్య రచన చేశారు. దీనివల్ల భారతీయ భాషలు వృద్ధి చెందాయి. ✤

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ.)**

| | | |
|---|---|---|
| 1486 - 1534 | - | శ్రీ చైతన్యుడు |
| 1469 - 1538 | - | గురు నానక్ |
| 1498 - 1546 | - | మీరాబాయి |
| 1238 - 1325 | - | నిజాముద్దీన్ ఔలియ |
| 15వ శతాబ్దం | - | బందే నవాజ్ |
| 13వ శతాబ్దం | - | ముయినుద్దీన్ చిస్తి |
| 16వ శతాబ్దం | - | సలీమ్ చిస్తి |



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కొత్తపదాలు**

కందాచారాలు - కట్టుబాట్లు, కాజి - మహమ్మదీయ న్యాయాధీశుడు, సంప్రదాయం - పూర్వకాలంనుండి వచ్చిన ఆచారవిచారాలు, ఝురా - త్రాగు నీటి బుగ్గ.

***మీకిది తెలిసుండనీ :***

*శ్రీ చైతన్యుని జన్మ స్థళం - పశ్చిమ బెంగాల్‌లోని నవద్వీపం (నదియా), గురునానక్ జన్మస్థలం - పాకిస్తాన్‌లోని తలవండి, మీరాబాయి జోథ్‌పూర్‌కు చెందిన రాథోడ్ కుటుంబీకుల రతన్ సింగ్‌గారి ఏకైక కుమార్తె.*

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 భక్తి సాదువులు ఏమేమి బోధించారు.
2 గురునానక్ పాటలను ఏమని పిలుస్తారు?
3 భారత దేశ ప్రముఖ సూఫి సాదువులెవరు?
4 భక్తి మార్గ పరిణామాలు తెల్పండి.
5 సాదువులు ఏ మార్గాలను బోధించారు?
6 సిక్కుల పవిత్ర గ్రంథం ఏది?

**చర్చించండి**

భక్తి సాదువుల బోధనల ప్రాముఖ్యత.

***కార్యాచరణాలు***

*1 భక్తి సాధువుల ఛాయా చిత్రాలను వివరాలతో పాటు సేకరించండి.*

*2 శ్రీచైతన్యుడు, గురునానక్, మీరాబాయి, తులసీదాస్, కబీర్ దాస్, సూరదాస్ మరియు సూఫి సాదువుల చరిత్రలు చదవండి.*

*3 మీరాబాయి భజనలు వినండి.*

*4 అంతర్జాలం నుండి మరిన్ని సూఫి మార్గాల వివరాలు సేకరించండి. భారతదేశ బహుమత సమాజంపైన వారి ప్రభావం మరియు ఇప్పటి సన్నివేశాలలో వారి ప్రాముఖ్యతా విషయాలు చర్చించి, ఒకపుట నివేదిక తయారు చేయండి.*



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 2 | మరచి పోలేని విజయనగర సామ్రాజ్యం |
|---|---|

**పాఠం పరిచయం**

డిల్లీ సుల్తానుల సైనిక కార్యాచరణాలతో దక్షిణ భారతదేశ సేవుణ, (మహారాష్ట్ర) హొయ్సళ (కర్నాటక), కాకతీయ (ఆంధ్రప్రదేశ్) మరియు పాండ్యుల (తమిళనాడు) రాజ్యాలు నాశనమయ్యాయి. బలమైనరాజులు లేక జనజీవనం, సంస్కృతి అతలాకుతలం అయింది. ఇలాంటి భయంకర సమయంలో విజయనగర సామ్రాజ్యం స్థాపించబడి హిందూ మతం మరియు సంస్కృతులను, రక్షణ మరియు నివేదన చేయబడింది. ఈ సామ్రాజ్యం మూడు శతాబ్దాలకాలం (1336 - 1646) వైభవంగా వెలిగింది.

ఈ పాఠంలో ప్రముఖ విజయనగర రాజుల సాధనలు మరియు సామ్రాజ్య పతనానికి కారణమైన రక్కసతంగడి యుద్ధం (1565) మరియు దాని పరణామాలను నిరూపించడమైంది. దీనితోపాటు విజయనగర సామ్రాజ్యం సాహిత్యం, కళలకు చేసిన సేవలను వివరించడమైంది.

**సామర్థ్యాలు**

1. విజయనగర సామ్రాజ్య రాజులు చేసిన సాధనలు అర్థం చేసుకోగలరు.
2. విజయనగర కాలపు సాహిత్య గ్రంథాలు, సంగీతం, శిల్ప కళలు, విగ్రహ శిల్పాల వైభవాన్ని ప్రశంసించడంతోపాటు, వాటి సంరక్షణా దిశలో చేతులు కల్పగలరు.
3. విజయనగర సామ్రాజ్యం మతం మరియు సంస్కృతులను కాపాడి పెంచిన మహత్తర కార్యాన్ని మెచ్చుకోగలరు.
4. భూపటంలో విజయనగర సామ్రాజ్యంలోని ముఖ్య స్థళాలను గుర్తించగలరు.



❋ విజయనగర సామ్రాజ్య భూపటం చూడండి. ఎంత విశాలంగా ఉందోకదా? ఆ కాలంలోని ప్రపంచ బృహత్ సామ్రాజ్యాలపైకి అది కూడా ఒకటి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

భూపటం - 6

## శ్రీకృష్ణ దేవరాయల కాలంనాటి విజయనగర సామ్రాజ్యం

( క్రీ. శ. 16వ శతాబ్దం )




©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

డిల్లీ సుల్తానుల సైనిక ఆక్రమణల పరిణామంగా దక్షిణ భారతదేశ రాజ్యాలు నాశనమయ్యాయి. అక్కడ ధార్మిక, ఆర్థిక మరియు సామాజిక జీవనం పతనం అయింది. అలాంటి కష్ట సమయంలో విజయనగర సామ్రాజ్యం స్థాపించబడి, హిందూమతం మరియు సంస్కృతులను రక్షించి, పోషించింది. సర్వమత సమభావంతో మూడు శతాబ్దాల కాలం పరిపాలన సాగించింది. బళ్ళారి జిల్లాలోని హంపి విజయనగర సామ్రాజ్య రాజధాని.

**హరిహర రాయలు, బుక్కరాయలు**

సంగమ అనేవారి పుత్రులు తుంగభద్రానది దక్షిణ ఒడ్డుపైన సామ్రాజ్య పునాది వేశారు.

*సంగమ సహోదరులు - హరిహర రాయలు, బుక్కరాయలు, కంపణ రాయలు, మారప్పరాయలు మరియు ముద్దప్పరాయలు. విజయనగర సామ్రాజ్యాన్ని సంగమ, సాలువ, తుళువ, అరవీడు వంశ రాజులు పాలించారు. విజయనగర రాజుల విహ్వాం కుల (ఇంటి) దేవుడు శ్రీ విరూపాక్షుడు. హిందూ రాయ సురత్రాణ అనునది రాజుల బిరుదు.*

విజయనగర సామ్రాజ్య మొదటి ఇద్దరు రాజులు హరిహర రాయలు, బుక్కరాయలు. హరిహరరాయలు హంపీలో కొత్త రాజధాని కట్టడం ప్రారంభించారు.

హరిహర రాయలు పరిపాలనా కాలంలోనే బహమని రాజ్యం స్థాపించబడింది. అప్పటినుండి విజయనగర రాజులు మరియు బహమని సుల్తానుల మధ్య యుద్ధాలు అప్పుడప్పుడు జరిగాయి.

**ప్రౌఢ దేవ రాయలు (రెండవ దేవరాయలు)**

సంగమ వంశపు ప్రసిద్ధ రాజైన ప్రౌఢదేవరాయల పరిపాలన విజయనగర సామ్రాజ్య మహత్తర కాలం. ఆకాలంలో సామ్రాజ్య కీర్తి అన్నిచోట్లకు విస్తరించింది. ఆంతరిక శాంతి, సమృద్ధి నెలకొంది. వ్యాపారం కూడా వృద్ధి చెందింది.

ప్రౌఢదేవరాయలు సరిహద్దు ప్రదేశ నాయకుల తిరుగుబాట్లను త్రిప్పికొట్టారు. సుల్తానులకు వ్యతిరేకంగా పోరాడి, సామ్రాజ్యాన్ని విస్తరించాడు. గుర్రపు విద్యలో ప్రావీణ్యం గల ముస్లింలను సైన్యంలో చేర్చుకున్నాడు. పర్షియాదేశ రాయభారి అబ్దుల్ రజాక్ మొత్తం భారత దేశంలోనే ప్రౌఢదేవరాయలు లాంటి రాజు లేరని చెప్పడంతోపాటు రాజుగారి సైన్యం లక్షలాధి సంఖ్యలో ఉందన్నాడు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ప్రౌఢదేవరాయలు సమర్థవంతమైన పరిపాలనాకారుడు, ధీరుడు మరియు విద్వాంసుడు వీరు హంపీలోని మనమోహక హజార రామస్వామి దేవాలయాన్ని కట్టించారు. ప్రౌఢదేవరాయలు పరమత సహనం కల్గి ఉండేవాడు. వీరి రాజధానిలో మసీదును నిర్మించాడు. వీరి కాలంలో జైన మరియు వైష్ణవ దేవాలయాలు నిర్మించ బడ్డాయి. వీరశైవ మతం అభివృద్ధి చెందింది. కన్నడ మరియు సంస్కృత భాషలలో విస్తారమైన సాహిత్యం రచించబడింది.

### శ్రీకృష్ణదేవరాయలు

తుళువ వంశపు శ్రీకృష్ణదేవరాయలు శక్తివంతుడైన చక్రవర్తి మరియు మహాశూరుడు. అతని కాలంలో సామ్రాజ్య ఎల్లలు ఉత్తరంలో కృష్ణానది వరకు మిగతా దిక్కులలో సముద్ర తీరాల వరకు వ్యాపించింది.



చిత్రం 2.1 - తన సతీమణులతో శ్రీ కృష్ణదేవరాయల కంచు విగ్రహాలు

**సాధనలు:** శ్రీకృష్ణదేవరాయలు ఉత్తమ పరిపాలనాధ్యక్షుడయ్యాడు. ప్రభుత్వ ఆదాయంలో కాలు (పావు) భాగం దానధర్మాలు, ప్రజా సంక్షేమ కార్యాలకు ఉపయోగించేవారు. వీరి కాలంలో వ్యవసాయం, వ్యాపారం అభివృద్ధి చెందింది. వస్తువులు చౌక మయ్యాయి.

శ్రీ కృష్ణదేవరాయలు సంస్కృతం మరియు తెలుగు భాషలలో విద్వాంసుడు ఇతడు. తెలుగులో **ఆముక్తమాల్యద** మరియు సంస్కృతంలో **జాంబవతి కల్యాణం** అనుగ్రంథాలు రాశాడు. **కన్నడ రాజ్య రమారమణ** అనునది వీరి బిరుదు.

### అళియ రామరాయలు

చాలాకాలం వైభవంగా వెలిగిన విజయనగర సామ్రాజ్యం శ్రీకృష్ణదేవరాయల పరిపాలన అనంతరం బలహీనపడింది. సామ్రాజ్యాన్ని మళ్ళీ వైభవానికి తెచ్చిన కీర్తి అళియ రామ రాయలుకు చెందుతుంది. వీరు సమర్థవంతమైన సైన్యాధిపతి మరియు ఉత్తమ పరిపాలనాధ్యక్షుడు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**రక్కస తంగడి యుద్ధం**

**కారణాలు:** ఆ మధ్య కాలంలో బహమని రాజ్యం పతనవవుతూ ఐదు రాజ్యాలు అవతరించాయి. ఆ రాజ్యాల సుల్తానులు తమ అంతర్గత కుమ్ములాటలలో పాల్గొనడానికి రామ రాయలును ఆహ్వానించారు. దీనివల్ల లాభపడ్డ రామరాయలు, సామ్రాజ్యాన్ని కృష్ణా నదికి ఉత్తరవైపు కూడా విస్తరించాడు. ఇది యుద్ధానికి ప్రేరణనిచ్చింది. దానితోపాటు షాహి సుల్తానులు విజయనగర సమృద్ధి గురించి, ఈర్ష్య పడ్డారు. తమ రాజకీయ భిన్నాభిప్రాయాలను మరచి, వారందరూ ఏకమయ్యారు. సుల్తానుల కూటమి విజయనగర సామ్రాజ్యానికి వ్యతిరేకంగా యుద్ధం జరిపింది. ఈ యుద్ధాన్ని **రక్కస తంగడి యుద్ధం** అంటారు. దక్షిణ భారత దేశ చరిత్రలోనే అతి భీకరమైన యుద్ధం ఇదే. ఒకేరోజు జరిగిన యుద్ధ రణరంగం కృష్ణా తీరంలోని రక్కసగి మరియు తంగడగి అను గ్రామాల మధ్య జరిగింది.

ఎనభై సంవత్సరాల వయస్సులో కూడా రామరాయలు ఆత్మ విశ్వాసంతో శత్రువులను ఎదుర్కొన్నాడు. యుద్ధం మొదటి దశలో విజయనగర సామ్రాజ్యమే విజయం సాధించింది. అయితే శత్రువులందరి ఒకేసారి ఫిరంగుల తాకిడికి విజయనగర సామ్రాజ్య సైన్యం దిక్కులేకుండా పోయింది. ఆ సమయంలో రామరాయల మహమ్మదీయ సైన్యాధికారులిద్దరు తమ ఆధీనంలో గల సైనిక దళంతో శత్రువులతో కలసి ద్రోహం చేసి, రామరాయలును నరికి చంపారు. దీనితో విజయనగర సైనికులు రణరంగం నుండి వెను తిరిగారు.

*రామరాయల తమ్ముడు తిరుమల రాయలు రాజధానికి చేరుకుని, అపారసంపదను ఏనుగులపైన వేసుకొని, ఆంధ్రప్రదేశ్‌లోని పెనుగొండ చేరుకున్నాడు. దానితో రక్షకులు లేని కారణంగా రాజధాని శత్రువుల వశమయింది. సుల్తానుల సైన్యం విజయ నగర సామ్రాజ్య సంపదను కొల్లగొట్టింది. దీని పరిణామంగా రాజధాని పాడుబడిన హంపి అయింది. తరువాత అరవీడు వంశపు రాజుల పరిపాలన పెనుగొండ, చంద్రగిరి చివరకు వేలూరులను రాజధాని చేసుకొని క్రీ. శ. 1646వరకు పరిపాలన జరిగింది.*

**పరిణామాలు:** విజయనగర సామ్రాజ్య పతనంతో దక్షిణ భారతదేశంలో అనేక మహత్తర రాజకీయ మార్పులు జరిగాయి. సామ్రాజ్యంలోని ఉత్తర భాగం బీజాపూర్ మరియు గోల్కొండ రాజ్యాల పాలయ్యాయి. కర్నాటకలో కెళది, మైసూరు, చిత్రదుర్గం మొదలగు మాండలీకులు (రాజులు) స్వతంత్రులయ్యారు.

**పర్యాటకులు మెచ్చుకున్న రాజధాని వైభవం**

విజయనగరానికి వచ్చిన చాలామంది విదేశీ యాత్రికులు అక్కడి సౌందర్యం, ఆర్థిక సమృద్ధిని మనసారా మెచ్చుకున్నారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- రాజధాని గురించి పోర్చుగీసు యాత్రికుడు డొమింగో పాయిస్ "అన్ని రకాల వస్తువులతో సమృద్ధమైన ఇలాంటి నగరం భూమండలం పైన వేరే ఎక్కడా లేదు" అన్నాడు. అతడు అన్నిరకాల నమూనాల ముత్యాలు, రత్నాలు, పచ్చలు, ఇంద్రనీలాలు, విలువైన బట్టలు మొదలైనవి దొరుకుతాయిని తన సందేశంలో రాశాడు.
- రాజధానిని సందర్శించిన పర్షియా (ఇరాన్) దేశ రాయభారి అబ్దుల్ రజాక్ శ్రీకృష్ణ దేవరాయల గొప్పదనాన్ని మనసారా కొనియాడారు. అలాగే భూమండలం పైన విజయనగరం లాంటి మరొక నగరాన్ని తనకండ్లు చూడలేదని, చెవులు వినలేదని పేర్కొన్నాడు.

**సమాజం, ఆర్థిక స్థితి, మతాలు**

**సమాజం :** గ్రామ సభలలో అన్ని కులాల సభ్యులకు ప్రాధాన్యముండేది. పట్టణాలలో హంజమాన అను ముస్లిం సంస్థ ఉండి, వారి ప్రతినిధులకు నగర పెద్దల సభలో స్థానముండేది.

అంతఃపురం (రాణివాసం)లోపలి లెక్కపత్రాలు రాయడం, కాపలాపని, వ్యాపారం మొదలగు వాటిని స్త్రీలే చేసేవారు. సార్వజనిక ప్రదర్శనలిచ్చు కుస్తీదారులు (పైల్వాన్లు) కూడా విజయ నగర సామ్రాజ్యంలో ఉండేవారు. జనప్రియమైన నవరాత్రి ఉత్సవాలు రాజధానిలోని **మహానవమి దిబ్బలో** బ్రహ్మాండంగా ఆచరించేవారు.

**ఆర్థికస్థితి :** వ్యవసాయమే చాలామందికి ఉద్యోగంగా ఉండేది. విజయనగరం అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా ఉండేది. ప్రపంచంలోని చాలా చోట్లనుండి వ్యాపారులు ఇక్కడికి వచ్చేవారు. అంగళ్ళలో ముత్యాలు, రత్నాలు రాశులు రాశులుగా అమ్ముతారని విదేశీ పర్యాటకులు వర్ణించారు. విజయనగర సామ్రాజ్యంలోని పశ్చిమ మరియు తూర్పు తీరాలలోని చాలా ఓడరేవుల ద్వారా వస్తువులను ఎగుమతి మరియు దిగుమతి చేస్తుండేవారు.

**మతం :** ధార్మిక మార్గాలన్ని విజయనగర సామ్రాజ్యం నుండి దానధర్మాలు పొందుతుండేవి ఎవరికైనాసరే వారి మతానికి ఆటంకాలు లేకుండా ఆచరించు స్వాతంత్ర్యం రాజులు ఇచ్చారు. విజయనగర సామ్రాజ్యంలో ముస్లింలకు మసీదులు కట్టించడంతోపాటు ముస్లింలను సైన్యంలో చేర్చుకున్నారు. పోర్చుగీసుల సహకారంతో వ్యాపారం అభివృద్ధి చేసుకున్న విజయనగర సామ్రాజ్య రాజులు, క్రైస్తవ మతానికి కూడా ప్రోత్సాహమిచ్చారు.

**సాహిత్యం :** విజయనగర సామ్రాజ్య కాలంలో సంస్కృతం, కన్నడం మరియు తెలుగు సాహిత్యం సమృద్ధిగా వృద్ధి చెందింది. కన్నడ ప్రఖ్యాత కవులైన **కుమార వ్యాసుడు, చామరసుడు** మరియు **రత్నాకర వర్ణి** ఈ కాలం వారే. విజయనగర సామ్రాజ్య కాలం తెలుగు సాహిత్యానికి సువర్ణ యుగంగా ఉండేది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

*కుమార వ్యాసుడు (నారణప్ప) రసావేశంతో కూడిన కవి. **"గదుగిన భారతదేశం"** వీరి గ్రంథం. చామరసుని **"ప్రభులింగలీల"** అల్లమ ప్రభువు యొక్క చరిత్ర అయింది. ఇదొక మహత్తర గ్రంథం. రత్నాకర వర్ణిగారి **"భరతదేశ వైభవం"**. మనమోహక శైలి గ్రంథం.*

**సంగీతం:** విజయనగర రాజులు నృత్యకళలు, చిత్ర కళలు మరియు సంగీతాలను ప్రత్యేకంగా ప్రోత్సహించారు. ఆ కాలంనుండి కర్నాటక సంగీతం అనేపేరు ప్రసిద్ధి చెందింది. సాదువులు సంగీతం ఉపయోగించి, భక్తి మార్గాలను బోధించారు. ఈ మార్గాన్ని **దాసమార్గం** అంటారు. దాసులలో ప్రముఖులు **పురందర దాసు** మరియు **కనకదాసు**.

*లక్షలాది కీర్తనలు రాసిన పురందర దాసు "కర్నాటక సంగీత పితామహుడు"గా ప్రసిద్ధికెక్కారు. కనకదాసు సామాన్య ప్రజలనుండి వచ్చిన కవి. వీరి ప్రముఖ గ్రంథాలు "మోహన తరంగిణి"; "రామధాన్య చరిత్ర", "నళచరిత్ర" మరియు "హరిభక్తసారం".*

***కార్యాచరణ:** కర్నాటకలోని భక్తిమార్గపు హరిదాసుల విషయాలను సేకరించి, వారి గురించి ఒక వ్యాసం రాయండి.*

**శిల్పకళలు:** విజయనగర సామ్రాజ్య కాలంలో కట్టడ నిర్మాణాలను కణ శిలలతో (గ్రానైట్) చేశారు. దక్షిణ భారత దేశంలోని వెనుకటి దేవాలయాలన్నింటికి ఎత్తైన రాతిగోపురాలు, అందమైన కల్యాణ మంటపాలను ఒదిగించారు. ఇలా వందలాది వైపుల ఇలాంటి నిర్మాణాలు వేలాది చేతులకు పని కల్పించాయి.

**హంపి :** హజార రామస్వామి, విఠల స్వామి, కృష్ణస్వామి, అచ్యుత రాయలు మొదలైన అందమైన దేవాలయాలు హంపీలో ఉన్నాయి. విఠల దేవాలయ చిన్నస్తంభాలను తాకితే సప్తస్వరాలు వెలువడుతాయి.



**చిత్రం 2.2 - హజార రామస్వామి దేవాలయం - హంపి**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- శృంగేరిలోని విద్యాశంకర దేవాలయం, రామేశ్వరం దేవాలయంలోని వేయి స్తంభాల మంటపం మరియు మూడబిదిరెలోని వేయిస్తంభాల మఠం (త్రిభువన తిలక చూడామణి) విజయనగర కాలం నాటివి.



చిత్రం 2.3 - విద్యా శంకర దేవాలయం - శృంగేరి

- **ఏకశిలా విగ్రహాలు :** విజయనగర సామ్రాజ్య కాలంలో భారీ పరిమాణపు విగ్రహాలను చెక్కే శైలి రూఢీలోనికి వచ్చింది. హంపీలో గల అలాంటి శిల్పాలు ఏవనగా సాసివె కాళు (ఆవాలు గింజ) వినాయకుడు, వేరుశెనగ వినాయకుడు మరియు ఉగ్ర నరసింహుడు. విఠల దేవాలయం ముందు భాగంలోగల **ఏకశిలా రథం** చాలా అందంగా ఉంటుంది. ఇది గరుత్మంతుడి గుడి. కార్కళ మరియు వేణూరులో గల బాహుబలి ఏకశిలా విగ్రహాలు శిల్ప నైపుణ్యాలకే సాక్ష్యంగా నిలిచాయి.✤



చిత్రం 2.4 - సాసివె కాళు (ఆవాలుగింజ) వినాయకుడు-హంపి



చిత్రం 2.5 - ఉగ్రనరసింహుడు - హంపి



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 2.6 - రాతి రథం - హంపి

© KTBS Not to be republished

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ.)**

| | | |
|---|---|---|
| 1336 | - | విజయ నగ్రర సామ్రాజ్య స్థాపన |
| 1336-1646 | - | విజయ నగర సామ్రాజ్య పరిపాలనా అవధి |
| 1509-1529 | - | శ్రీ కృష్ణ దేవ రాయల పరిపాలనా అవధి |
| 23-1-1565 | - | రక్కస తంగడి యుద్ధం |

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 సంగమ వంశపు ప్రఖ్యాత రాజు ఎవరు?

2 విజయనగర రాజులలో అత్యంత శ్రేష్ఠ సామ్రాట్ ఎవరు?

3 హంపీలోని ప్రముఖ దేవాలయాలు ఏవి?

4 కుమార వ్యాసుడి గ్రంథం ఏది?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

5 శ్రీ కృష్ణ దేవరాయలు రాసిన గ్రంథాలు తెల్పండి.

6 విజయనగరాన్ని సందర్శించిన పర్షియా దేశ రాయభారి పేరు తెల్పండి. విజయనగరం గురించి అతడు ఏమి చెప్పాడు?

7 విజయనగర సామ్రాజ్యాన్ని సందర్శించిన విదేశీ పర్యాటకులను పేర్కొనండి.

***కార్యాచరణాలు***

*1 విజయ నగర సామ్రాజ్య కాలం నాటి వాస్తుశిల్పం మరియు మూర్తి (విగ్రహ) శిల్పాల చిత్రాలను వివరాలతోపాటు సేకరించండి.*

*2 పురందరదాసు మరియు కనకదాసుల ఒకట్రెండు కీర్తనలు మరియు గదుగిన భారతదేశం నాలుగైదు పద్యాలను సేకరించి, గుంపుగా పాడండి.*

*3 విజయనగర సామ్రాజ్య ప్రముఖ స్మారకాల ఛాయా చిత్రాలను వివరాలతో పాటు సేకరించండి.*

*4 హంపీకి విద్యా విహార యాత్ర చేపట్టండి. విహార యాత్రకు వెళ్ళి వచ్చిన తరువాత మీ అనుభవాలను వ్యాస రూపంలో రాయండి.*

*ప్రతి మానవుడిలో గాఢనిద్రలో గల దైవశక్తిని మేల్కొలిపి ప్రకాశించునట్లు చేయడమే నిజమైన ధర్మం*

*- స్వామి వివేకానందుడు*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 3 | బహమని రాజ్యం |
|---|---|

## పాఠం పరిచయం

విజయ నగర సామ్రాజ్యం స్థాపించబడిన (1336) స్వల్ప కాలంలోనే బహమని రాజ్యం ఉద్భవించింది (1347). కృష్ణానది ఈ రెండు రాజ్యాల సమాన ఎల్ల. కృష్ణానది ఉత్తరాన బహమని రాజ్యముంటే, దక్షిణాన విజయనగర సామ్రాజ్యముండేది. ఉత్తరాన కృష్ణ మరియు దక్షిణాన తుంగ భద్రానదుల మధ్య ప్రదేశమే సారవంతమైన రాయచూరు దోఅబ్. కాలక్రమేణ అధికారం కోసం బహమని రాజ్యంలో అంతఃకలహాలు జరిగి, అది విభజించబడి (1489) అదే ప్రదేశంలో ఐదు షాహి వంశాలు తలెత్తాయి. వాటిలో విజయాపురం ఆదిల్ షాహీలు ప్రముఖులు.

ఈ పాఠంలో బహమని రాజ్య సుల్తాన్ ఫిరోజ్ షా మరియు అతని ప్రసిద్ధ ముఖ్యమంత్రి మహమ్మద్ గవాన్ గారి సాధనలను వివరించడమైంది. దీనితోపాటు బహమని రాజ్యం మరియు ఆదిల్ షాహీల చిరస్మరణీయ సేవలను వర్ణించడమైంది.

## సామర్థ్యాలు

1 ఫిరోజ్ షా మరియు మహహ్మద్ గవాన్ గార్ల సేవలను తెలుసుకోగలరు.

2 బహమని మరియు విజయాపురం సుల్తానులు సాహిత్యం, కళలు మరియు శిల్పకళలకు చేసిన అమోఘ సేవలను ప్రశంసించగలరు.

3 భూపటంలో బహమని రాజ్యానికి సంబంధించిన ప్రముఖ చారిత్రాత్మక స్థళాలను గుర్తించగలరు.

©KTBS Not to be republished

### బహమని రాజ్యం



చిత్రం 3.1 - బీదర్ - కోట



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

❋ బీదర్ నగరం కర్నాటక ఉత్తరాన తుట్టతుదిలో గల ఒక చారిత్రాత్మక స్థళం. అది శతాబ్ధ కాలం బహమని సుల్తానుల రాజధానిగా వెలిగింది. వెనుకటి పుటలో ఇచ్చిన భవ్య నిర్మాణం చూడండి.

బహమని రాజ్య భూపటం చూడండి. అది ప్రస్తుత కర్నాటక, మహారాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ భాగాలతో కూడుకొని ఉండేది. బహమని రాజ్యానికి దక్షిణ సరిహద్దు కృష్ణానది. ఈ రాజ్యానికి రాజధాని ప్రారంభంలో గుల్బర్గా. తరువాత బీదర్ రాజధాని అయింది.




©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

బహమని మరియు విజయనగర సామ్రాజ్యాలు ఇరుగుపొరుగు రాజ్యాలు. వాటికి అప్పుడప్పుడు సంఘర్షణలు జరుగుతూనే ఉండేవి.

**ఫిరోజ్ షా**

ఫిరోజ్ షా బహమని వంశంలోనే శ్రేష్ఠమైన రాజు న్యాయమైన, ధారాళమైన మరియు దైవభక్తుడు. ఇతడు ఖురాన్ ప్రతులను తయారుచేసి, జీవనాంశం సంపాధించేవారు.

రచయిత, బహుభాషా విశారదుడూ అయిన ఫిరోజ్‌షాకు జ్యామితి మరియు ధర్మ శాస్త్రాలలో పరిణితి ఉండేది. ఇతడు దౌలతాబాద్ (మహారాష్ట్ర)లో ఆకాశ వీక్షణాలయాన్ని స్థాపించాడు. ఇతడు తన రాజధాని గుల్బర్గా సౌందర్యాన్ని మెచ్చుకోవడంతోపాటు భీమానది తీరంలో ఫిరోజాబాద్ అనుకొత్త నగరం స్థాపించాడు. ఇతని కాలంలో రాజ్యానికి వచ్చిన సూఫి సాదువు బందే నవాజ్‌కు చాలా గ్రామాలను మాన్యంగా ఇచ్చాడు. ఓడరేవుల వికాసానికి ప్రత్యేక శ్రద్ధ వహించాడు. అందువల్ల విదేశీ వ్యాపారులకు ప్రోత్సాహం లభించింది.

**మహమ్మద్ గవాన్**

బహమని రాజ్య చరిత్రలోనే పరిపాలించిన సుల్తానుల కంటే ఎక్కువ ప్రఖ్యాతి చెందినవాడు మహమ్మద్ గవాన్. పర్షియన్ మూలస్థుడైన ఇతడు మూడవ మహమ్మద్ సుల్తాన్ యొక్క ముఖ్యమంత్రిగా నిస్వార్థ సేవ చేశాడు.

**సాధనలు**

- గవాన్ యుద్ధ విద్యలో నిపుణుడైనందున రాజ్యాన్ని అపారంగా విస్తరించాడు.
- పరిపాలన ముస్లి చట్టాల ఆధారంగా జరిగేది.
- శిస్తు మరియు తపాలా వ్యవస్థను పటిష్ట పరచాడు.
- భూసారవంతం, నీటిపారుదల సౌకర్యాలను గమనించి, భూశిస్తును నిర్దిష్ట పరచాడు.
- ప్రజలకు ఇబ్బంది పెట్టే పన్నులు రద్దు చేశాడు.
- స్వతహాగా విద్యాంసుడైన మహమ్మద్ గవాన్ బీదర్‌లో మదరసా (మహావిద్యాలయం) స్థాపించాడు. అది ముస్లిం మరియు చట్ట విద్యను ప్రోత్సహించింది. అక్కడ ఖగోళ శాస్త్రం, గణిత శాస్త్రం, చరిత్ర మొదలగు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వాటి అధ్యయనం కూడా జరుగుచుండేది. విద్యార్థులకు ఉచిత విద్య మరియు విద్యార్థి నిలయం సౌకర్యాలుండేవి. మదరసా గ్రంథాలయంలోసుమారు 3,000 హస్త ప్రతులుండేవి.

మొత్తానికి బహమని రాజ్యం ముందుచూపుకు మహమ్మద్ గవాన్ విశిష్ట సేవలు చేశాడు. ఇలాగున్ననూ రాజ్య సరదారులు గవాన్ సాధనలను చూసి ఈర్ష్యపడి, లోలోపల ఒకట్టై గవాన్‌ను చంపేశారు. గవాన్ సమాధిపైన 'ముద్దు గవాన్‌ను నరకడమైనది' అను విషయం (ఉల్లేఖ) ఉంది.

గవాన్ తరువాత అధికారం కోసం అంతఃకలహాలు జరిగి, రాజ్యం విభజించబడి ఐదు రాజ్యాలుగా అవతరించాయి.

*ఈ ఐదు రాజ్యాలేవనగా • విజయాపురం ఆదిల్ షాషి. • బీదర్ బరీద్‌షాషి. • గోల్కొండ కుతుబ్ షాహి. • అహ్మద్ నగర్ నిజాం షాషి మరియు • బిరార్ ఇమద్‌షాషి. వీటిలో మొదటి రెండు కర్నాటకలో రాజధానులు కల్గి ఉండేవి.*

**సమాజం**

బహమని రాజ్య పరిపాలన ముస్లిం చట్టాల ప్రకారం జరుగుచుండేది. సుల్తాన్ పరిపాలనా ప్రముఖుడే కాదు. విశిష్ట న్యాయాధీశుడు, ఉన్నత సైన్యాధికారి మరియు ధార్మిక ప్రముఖుడై ఉండేవాడు. అతనిని భూమిపైన దేవుడి ప్రతినిధిగా నమ్మేవారు.

పరిపాలనలోని ఉన్నత పదవులకు ముస్లింలను నియమించేవారు. అధికారులకు జహంగీరుదారుల సంఖ్య తక్కువగా ఉండేది.

వంశపారంపర్య హిందూ పద్ధతిలాగా భూమిలోని ఉత్పత్తిలో ఆరింట ఒక భాగం శిస్తుగా సుల్తానులు సంగ్రహించేవారు. వరి, గోధుమలు, జొన్నలు మరియు పప్పుధాన్యాలు దిననిత్య ఆహార వస్తువులుగా ఉండేవి.

రాజ వంశీయులు మరియు సర్దారులు విలాస జీవనం గడిపేవారు. సామాన్య ప్రజల స్థితిగతులు క్షీణస్థితిలో ఉండేవి. రాజ్యంలో హిందూ మతస్థులు బహు సంఖ్యాకులు. జైన మరియు క్రైస్తవ మతస్థులు రాజ్యంలో ఉండేవారు. సూఫి మార్గం బలంగా ఉండేది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### బహమని రాజుల సాంస్కృతిక సేవలు

**సాహిత్యం :** బహమని సుల్తానులు విదేశీ విద్యాంసులకు ఆశ్రయమిచ్చారు. అరబ్బీ మరియు పారసి సాహిత్యం వీరినుండి ప్రోత్సాహం పొందింది. బందేనవాజ్ అను ప్రసిద్ధ సూఫి సాదువు మరియు గ్రంథ కారుడు ఈ కాలం వారే. వీరు మరియు మిగతా విదేశీ విద్యాంసులు ఉపయోగించిన భాష దఖ్ఖన్‌గా ప్రసిద్ధ చెందింది. తరువాత ఇదే ఉర్దూ భాష అభివృద్ధికి కారణమైంది.

**శిల్ప కళలు :** బహమనీల చరిత్ర వాస్తు శిల్పానికి పేరుగాంచినది. వీరు కలబురగి, బీదర్ మరియు ఇతర స్థళాలలో వదిలివేయబడిన కట్టడాలు హిందూ - ముస్లింల శైలిలో ఉన్నాయి. ఇది దఖ్ఖన్ శైలిగా పరిచయమైంది. బహమనీల మొదటి నిర్మాణమేదనగా కలబురగిలోని **జామియా మసీదు**. ఇది మహమ్మద్ షా నిర్మాణం. చిన్న చిన్న గుమ్మటా (గోళాకార గోపురాలు) లతో కూడిన ఇక్కడి సభాంగణం ఆకర్షణీయంగా ఉంది గుల్బర్గా దగ్గర సుల్తానుల సమాధులున్నాయి. అవి బృహత్ పరిమాణంలో గుమ్మటాలు గల నిర్మాణాలు. **బందే నవాజ్ సమాధి** కలబురగిలోని మరొక ప్రముఖ నిర్మాణం. బీదర్ లోని **సోలాఖాంబ్ మసీదు** మరియు కోటలోని అందమైన రాజమహలులు ప్రసిద్ధమైనవి. ఈ నిర్మాణాలు అలంకారం, చెక్కడం, కొయ్యలతో చేసిన నాజూకైన పనులు కల్గి ఉన్నాయి. బీదర్ సమీపంలోని అష్టూరులో పన్నెండు అందమైన సమాధులున్నాయి. బహమని కాల నిర్మాణాలలో అత్యంత ప్రముఖ నిర్మాణమేదనగా గవాన్ కట్టించిన **మదరసా**. ఇది 76మీ, (250 అడుగులు) పొడవు మరియు మూడు అంతస్థుల నిర్మాణం. మదరసా లోపలగల మసీదు ఇప్పటికీ భద్రంగా ఉంది. ఇది శతాబ్దం వెనుకటి మదరసా నిర్మాణం. అది తన వెనుకటి వైభవాన్ని చాటి చెప్పుతున్నట్లుంది.



చిత్రం 3.2 - జామియా మసీదు - కలబురగి



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 3.3 -బందేనవాజ్ సమాధి - కలబురగి



చిత్రం 3.4 - గవాన్ మదరసా - బీదర్

## విజయాపురం ఆదిల్ షాహీలు

షాహీలలో విజయాపురం ఆదిల్ షాహి ప్రముఖుడు. షాహీలు కర్నాటకలో రెండు శతాబ్ధాల కాలం పరిపాలించారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**రెండవ ఇబ్రహీం:** రెండవ ఇబ్రహీం విజయాపురం రాజులలో శ్రేష్ఠుడు. వీరి కాలంలో రాజ్యం విస్తరించడమే కాకుండా, అది సమృద్ధి చెందింది. వ్యాపారం, వాణిజ్యం పెరిగింది. ఇబ్రహీం పరమత సహనం కల్గిన రాజుగా అనేకమంది హిందూ విద్వాంసులు, కవులు మరియు సంగీత కళాకారులకు ఆశ్రయమిచ్చాడు. తన రాజమహలు కోటలోగల దత్త దేవాలయాన్ని మరమ్మతు చేయించి, పూజకు అవకాశం కల్పించాడు. హిందూ - ముస్లిం ఐక్యత కొరకు ఇబ్రహీం శ్రమించాడు ఉర్దూభాషలో కితాబ్ -ఇ- నవరస్ పుస్తకాన్ని రాసి, హిందూ సంగీతాన్ని ముస్లింలలో జనప్రియం చేయడానికి వీరు ప్రయత్నించారు. ఈ గ్రంథం హిందూ దేవతలైన సరస్వతి, వినాయకుడు, భైరవుడు మొదలగు వారి స్తుతితో ఆరంభమవుతుంది. స్వతహాగా, అతడు మంచి సంగీత కళాకారుడయ్యాడు. అక్కడి భవ్య కట్టడం **ఇబ్రహీం రోజా** ఇతనే నిర్మించాడు.



చిత్రం 3.5 - ఇబ్రహీం రోజా - విజయాపురం

ఇబ్రహీం యొక్క ఉత్తరాధికారి మహమ్మద్ బీజాపూర్‌లో **గోల్‌గుంబజ్** (గోల్ గుమ్మటం )ను అద్భుతంగా కట్టించాడు వీరి మరొక అందమైన నిర్మాణం **అసార్‌మహల్**.



చిత్రం 3.6 - గోల్‌గుంబజ్ - విజయాపురం

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 3.7 - అసార్ మహల్ - విజయాపురం

మహమ్మద్ తరువాత విజయాపురం రాజ్యం బలహీన పడింది. దీనికి కారణం దక్షిణ భారతదేశంలో మొగలుల ఆక్రమణలు మరియు విజయాపురం రాజ్యానికి మరాఠులు పెడుతున్న ఇబ్బందులు. ఔరంగజేబు విజయాపురంను ఓడించడంతోపాటు ఆదిల్ షాషి పరిపాలన అంతమొందింది.

**శిల్పకళలు**

కర్నాటక శిల్ప కళల చరిత్రలోనే ఆదిల్‌షాహీల నిర్మాణాలకు ముఖ్యస్థానం ఉంది. వారు నిర్మించిన నిర్మాణాలేవనగా రాజమహలు, కోటలు, మసీదులు మరియు సమాధులు.

**విజయాపురం కోట** భారీనిర్మాణమై 96 కొత్తలాలు మరియు ఆరు మహా ద్వారాలు కల్గిఉంది. రాజమహలులో **గగనమహల్** భవ్యంగా ఉంటుంది. **అసార్ మహల్‌లో** వర్ణరంజిత చిత్రాలు గల గదులున్నాయి. **విజయాపురంలోని జుమ్మా మసీదు** చాలా సౌందర్యంగా ఉంటుంది.



చిత్రం 3.8 - గగన్ మహల్ - విజయాపురం



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 3.9 - జుమ్మా మసీదు - విజయాపురం



చిత్రం 3.10 మాలిక్-ఇ-మైదాన్ ఫిరంగి, విజయాపురం

ఆదిల్ షాహి నిర్మాణాలలో సమాధుల కట్టడాలే చాలా భవ్యమైనవి. అవళి నిర్మాణమైన **ఇబ్రహీం రోజాలో** ఒక కట్టడం మసీదు మరియు సమాధికూడా రోజాను దఖ్ఖన్ తాజ్‌మహల్‌గా వర్ణించడమైంది. రోజాకు మించిన కట్టడం నిర్మించాలని మహమ్మద్ **గోల్ గుంబజ్** అను సమాధిని కట్టించాడు. దీని కేంద్రంలో విశాలమైన గుంబజం ఉంది. గుంబజం లోపలి భాగంలో **పిసుగుట్టు** (చెవిలో వినబడు) గ్యాలరీ ఉంది. అక్కడి పిసుగుట్టు ప్రత్యేకత శిల్ప నిపుణులను విస్మయం చెందించింది. గోల్ గుంబజ్ ప్రపంచంలోని పెద్ద పరిమాణంలో నాల్గవది. భారత దేశంలో చాలా పెద్దది. ఇది ప్రపంచ అద్భుత వాస్తు శిల్పాలలో ఒకటి. ✤

| |
|---|
| *- ఈ భీమపరిమాణపు కంచు ఫిరంగి బరువు 55 టన్నులు, పొడవు 14 అడుగులు. ఇది సుమారు 450 సంవత్సరాల పాతది.* |

**ముఖ్య సంవత్సరాలు (క్రీ. శ.)**

| | | |
|---|---|---|
| 1347 - 1489 | - | బహమని రాజ్య పరిపాలనా అవధి |
| 1461 | - | బీదర్‌లో మదరసా స్థాపన |
| 1489 - 1686 | - | ఆదిల్ షాహీల పరిపాలనా అవధి |
| 1626 | - | ఇబ్రహీం రోజా నిర్మాణం |
| సుమారు 1650 | - | గోల్ గుంబజ్ నిర్మాణం |

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కొత్తపదాలు**

ఫకీర్ - మహమ్మదీయ సాధువు, కొత్తల - కోట ప్రాకారాలపైన కట్టే గుమ్మటం, పారసి - పర్షియాదేశ భాష, దఖ్ఖన్ - దక్షిణ భారత దేశ ప్రదేశం.

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 బీదర్‌లో ప్రసిద్ధ చారిత్రాత్మక కట్టడం ఏది?

2 మహమ్మద్ గవాన్ ఎవరు?

3 సోలాఖాంబ్ మసీదు ఎక్కడ ఉంది?

4 అదిల్ షాహీలలో ప్రముఖ రాజు ఎవరు?

5 దఖ్ఖన్ తాజ్ మహల్‌గా ఆదిల్ షాహీల ఏ నిర్మాణాన్ని పిలుస్తారు?

6 గోల్ గుంబజ్ ఎందుకు ప్రసిద్ధమైంది?

***కార్యాచరణాలు***

1 బహమని షాహి మరియు ఆదిల్ షాహీల శిల్పకళల ఛాయా చిత్రాలను వివరాలతోపాటు సేకరించి, ఆల్బం తయారు చేయండి.

2 భారతదేశంలో గల హిందూ క్రిస్టియన్ మరియు ముస్లిం సంస్కృతులకు చిహ్నాలైన దేవాలయాలు, చర్చిలు, మసీదులు మరియు ఇతర స్మారకాల చిత్రాలు సేకరించి, ఒక ఆల్బం తయారు చేయండి.

*ప్రపంచ పరమోన్నత ధర్మం అనగా మన మూల స్వరూపంలో అంతఃస్సత్వంలో నమ్మకముంచడం*

*- స్వామి వివేకానందుడు*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 4 | మొగల్ సామ్రాజ్య స్థాపన - పతనం |
|---|---|

## పాఠం పరిచయం

1526లో భారతదేశంపై బాబర్ దండెత్తి వచ్చి, సుల్తానుల పరిపాలనను అంతమొందించి మొగల్ సామ్రాజ్యం స్థాపించాడు. ఈ పాఠంలో అక్బర్ మరియు ఔరంగ జేబు పరిపాలనను పరిచయం చేయడమైంది. దీనితోపాటు మొగలుల పరిపాలన మరియు సాంస్కృతిక సేవలను నిరూపించడమైంది. చివరలో సామ్రాజ్య పతనానికి కారణమైన అంశాలను చెప్పడమైంది మొత్తానికి రెండు శతాబ్ధాల కాలం ప్రముఖ రాజకీయ శక్తిగా ఎదిగి సాహిత్యం, కళలకు ప్రత్యేక సేవలు చేసిన మొగల్ సామ్రాజ్య అభివృద్ధి, స్థాపన - పతన చరిత్ర వివరించడమైంది.

## సామర్థ్యాలు

1 అక్బర్ ఉదారనీతి మరియు సాధనలు మెచ్చుకోగలరు.

2 ఔరంగజేబు యొక్క సంకుచిత ధోరణులు దేశంలో తిరుగుబాట్లు మరియు సామ్రాజ్య పతనానికి ఎలా కారణమైనవో అర్థం చేసుకోగలరు.

3 సాహిత్యం మరియు కళలను మొగల్ చక్రవర్తులు అభివృద్ధి చేసిన వాటిని ప్రశంసించగలరు.

4 మొగల్ కాలపు చారిత్రాత్మక స్థళాలను భూపటంలో గుర్తించగలరు.

©KTBS Not to be republished



చిత్రం 4.1 - తాజ్ మహల్ - ఆగ్రా



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

❋ మొగలుల శ్రేష్ఠమైన సేవయైన బృహత్ శిల్పాలు అమృత శిలలతో నిర్మాణమైన జగత్ప్రసిద్ధ తాజ్ మహల్.

**బాబర్ :** అతడు మొగల్ వంశస్థుల స్థాపకుడు. ప్రారంభంలో ఆఫ్ఘనిస్తాన్‌లోని కాబూల్ అను చిన్న ప్రదేశాన్ని పరిపాలించేవాడు. సంపద్భరిత భారతదేశాన్ని ఆక్రమించడానికి సమయం కోసం కాస్తుండేవాడు.

*బాబర్ మంగోల్ సంతతివాడు. మొగల్ పదపు మూలం 'మంగోల్' భారతదేశానికి గులాబిని బాబర్ పరిచయం చేశాడు.*

ఢిల్లీ సుల్తానులు పతనం చెందేకొద్దీ, బాబర్ ఢిల్లీపైన దండెత్తి వచ్చి, వారి పరిపాలనను అంతమొందించాడు. అయితే అతను అంతటితో సంతృప్తి చెందలేదు. ఎందుకనగా అక్కడి రాజపుత్రులు మరియు ఆఫ్ఘనులు అతనిని బలంగా వ్యతిరేకించారు. వీరయోధుడైన బాబర్ తన ఉత్తమ శస్త్రాస్త్ర బలంతో శత్రువులను ధైర్యంతో ఎదురించి విజేయుడైనాడు.

ఢిల్లీ, ఆగ్రా మరియు చుట్టుప్రక్కల ప్రదేశాలను బాబర్ వశపరచుకొని, సామ్రాజ్యం స్థాపించాడు. అయితే స్వల్ప కాలంలోనే బాబర్ మరణించాడు. తరువాత అతని కుమారుడు హుమయూన్ సింహాసనమెక్కాడు.

**హుమయూన్:** ప్రారంభంలో హుమయూన్ శత్రువులను యుద్ధంలో ఓడించిననూ ఆఫ్ఘన్ సర్దారుడైన శేర్‌షా సూరినుండి పరాజయం పొందాడు. రాజ్యాన్ని పోగొట్టుకుని పర్షియాకు పారిపోయిన హుమయూన్ అక్కడ పదహైదు సంవత్సరాలు గడిపాడు. ఆఫ్ఘన్ల పరిపాలన బలహీనపడేకొద్దీ హుమయూన్ భారతదేశంపైన దండెత్తి వచ్చి, ఢిల్లీని వశపరచుకున్నాడు అయితే కొద్దికాలంలోనే హుమయూన్ మరణించాడు.

## అక్బర్

హుమయూన్ కుమారుడైన అక్బర్ భారతదేశంలో సామ్రాజ్యాన్ని నిర్మించే ఆకాంక్ష గలవాడైయుండెను. ఈ దిశలో వీరత్వానికి పేరుగాంచిన రాజపుత్ర రాజులను తన ఆధీనంలో ఉంచుకోవడానికి ప్రయత్నించాడు. కొందరు అక్బర్ పక్షాన నిలిచారు. అయితే మేవాడ **రాణా ప్రతాప సింహుడు** అక్బర్‌కు ఎప్పుడూ లొంగలేదు. అతడు ఆత్మాభిమాని, మహాశూరుడు అయి ఉండెను. తరువాత వీరిమధ్య హాల్దిఘాట్ (రాజస్థాన్) అనే చోట భీకర యుద్ధం జరిగింది. యుద్ధంలో రాణా ప్రతాప సింహుడు ఓడిపోయిననూ చివరివరకు అక్బర్‌కు తలవంచలేదు.



చిత్రం 4.2 అక్బర్



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

*తనకిష్టమైన గుర్రం చేతక్‌పన్నేరి రణరంగంలో పోరాడు ఇతని బృహత్ కంచు ప్రతిమను హాల్దిఘాట్‌లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత స్థాపించబడినది. స్వదేశాభిమానియైన రాణా ప్రతాప్ సంహుడు భారతీయులకు ఆణి ముత్యంగా వెలిగాడు*



చిత్రం 4.3 - రాణా ప్రతాప సింహుడు

అనంతరం, అక్బర్ అనేక సంవత్సరాల కాలం సైనిక కార్యాచరణాలలో సక్రమంగా పొందుకున్నాడు. దీని పరిణామంగా గుజరాత్, బెంగాల్, కాశ్మీర్, కాబూల్ మొదలైన ప్రదేశాలను గెలచి, బృహత్ సామ్రాజ్యం స్థాపించాడు.

**అక్బర్ సాధనలు**

**పరిపాలన:** ఉత్తమ పరిపాలనాకారుడైన అక్బర్ విశాల మనోభావాలను కల్గిఉండేవాడు. ఉత్తమ రాజులలో ఉండాల్సిన చాలా గుణాలు అతనిలో ఉండేవి. అతడు నిరంకుశ ప్రభువుగా కాలేదు. బహు సంఖ్యాకులైన తన హిందూ ప్రజల విశ్వాసం పొందడం అవసరమని తెలుసుకున్నాడు. హిందువులకు తన ఆస్థానంలో ఉన్నత పదవులను ఇచ్చాడు. వెనుకటి ముస్లిం దొరలు హిందువులపై విధించిన 'జెసియా' (జిజియా) అను తలపన్ను మరియు యాత్రా స్థళాలలో యాత్రికులపైన వసూలు చేస్తున్న పన్నులను రద్దు చేశాడు. అక్బర్ గోహత్యలు మరియు సతీ సహగమన పద్ధతులను అరికట్టాడు. బాల్య వివాహాలను వ్యతిరేకించాడు. అక్బర్ భూశిస్తు పద్ధతి ప్రజా ప్రశంసలు పొందింది. భూశిస్తు పద్ధతిని అక్బర్ ఆస్థానంలో మంత్రియైన రాజా తోడర్ మాల్ రూపించాడు.

**ధార్మిక పద్ధతి:** అక్బర్ ధార్మిక సహనం కల్గినవాడు తన క్రొత్త రాజధానియైన ఫతేపూర్ సిక్రిలో ఇబాదత్ ఖానా అను ప్రార్థనా మందిరం కట్టించాడు అక్కడ ఇస్లామి మార్గాల ప్రముఖులతో ధార్మిక విషయాలు చర్చించాడు. హిందూ, జైన, బౌద్ధ, పార్శి, క్రిస్టియన్ మొదలగు ధార్మిక ప్రముఖులను ఇక్కడికి పిలిపించి, వారి సమస్యలను తెలుసుకొనేవాడు. ఈ ఆలోచనల ఫలితంగా అక్బర్ **దీన్ ఇలాహి** అను తనదే అయిన క్రొత్త మార్గాలను స్థాపించాడు. అది అన్ని మత ధర్మాల ఉత్తమ అంశాలను కూడుకొని ఉండేది. అయితే కేవలం వ్రేళ్ళతో లెక్కించగల మంది మాత్రమే వాటి అనుచరులు ఉండేవారు.

***కార్యాచరణం:*** దీన్ - ఇలాహి మార్గం పుట్టి పెరిగి జనప్రియం కాలేదు. ఒక చర్చాకూటమి ఏర్పరిచి విషయం సేకరించండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కళాపోషణ:** అక్బర్ సాహిత్య కళలకు ప్రత్యేక ప్రోత్సాహమిచ్చాడు. ఫైజి, అబుల్ ఫజల్ మరియు బీర్బల్ అక్బర్ ఆస్థానంలోని కవులు. అమర సంగీతకారుడైన తాన్ సేన్ అక్బర్ ఆస్థాన శోభను పెంచాడు. శిల్పకళలు మరియు చిత్రకళలకు అక్బర్ ఇచ్చిన ప్రతిపాదన మెచ్చుకొనదగినది.




భూపట - 8
**అక్బర్ సామ్రాజ్యం** (క్రీ. శ. 1605)
సామ్రాజ్యంలోని 15 సుబాలు లేదా ప్రాంతాలను గమనించండి. (ఉదా: బీహార్), పరిపాలనలో అహ్మద్ నగర్ పూర్తిగా విలీనం కాలేదు.

©KTBS Not to be republished

అక్బర్ తరువాత అధికారంలోనికి వచ్చిన జహంగీర్ మరియు షాజహాన్‌లు ఇద్దరూ అక్బర్ నీతిని చాలావరకు అనుసరించారు. షాజహాన్ ఆగ్రాలో ప్రఖ్యాత తాజ్‌మహల్, ఢిల్లీలో బృహత్ ఎర్రకోట, సుందరమైన రాజమహలులను నిర్మించి, ప్రసిద్ధికెక్కాడు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఔరంగ జేబు



చిత్రం 4.4 - ఔరంగజేబు

షాజహాన్ కుమారుడైన ఔరంగజేబు మొగల్ ప్రసిద్ధ చక్రవర్తులలో చివరివాడు. ఇతడు యాభై సంవత్సరాలు సుదీర్ఘ పాలన చేశాడు సామ్రాజ్యం మరింత విస్తరించబడింది. అయితే చివరలో చాలా త్వరగా పతనమయింది.

**ధార్మికనీతి:** ఔరంగ జేబు సంప్రదాయమైన ముస్లిం. మద్యపానం, ఆటలు, వినోదం మరియు సంగీతాలకు దూరంగా ఉండేవాడు. అతడు సరళజీవి.

ఔరంగజేబు అక్బర్ ఉదార నీతిని వదిలేశాడు. జెసియా పన్నును మళ్ళీ ప్రవేశ పెట్టాడు. హిందూ జాతరలు, బోధనలు మరియు ఆచరణలను నిషేదించాడు. అతని రాజాజ్ఞ వల్ల అనేక దేవాలయాలు నాశనమయ్యాయి. వాటిలో ప్రఖ్యాత సోమనాథ దేవాలయం (గుజరాత్), కాశీ (ఉత్తర ప్రదేశ్) లోని శివాలయం మరియు మధుర (ఉత్తర ప్రదేశ్) లోని శ్రీ కృష్ణ దేవాలయం కూడా ఉండేవి. ఈ విధానాలు రాజకీయ ఘర్షణలకు దారి కల్పించాయి.

*__సిక్కుల తిరుగుబాటు:__ ఔరంగజేబు ధార్మిక నీతి సిక్కులకు మరాఠులకు మరియు జాటరులకు కోపం కల్గించింది. సిక్కుల గురువు తేజ్ బహదూర్‌ను ఢిల్లీలో బహిరంగంగా నరికేశారు. అతని కుమారుడు గురు గోవింద సింహుడు సిక్కు సామాజిక వర్గం మొత్తాన్ని వీర దీక్ష చేయించాడు. దీక్ష చేసిన వారికి సింగ్ (సింహుడు) అను నామకరణం చేశాడు. వారు పంచ 'క' కారాలను అనగా కేశం (పొడవైన వెంట్రుకలు), కంగా (దువ్వెన), కృపాణి (ఖడ్గం), కచ్చె (పంచ) మరియు కంకణం (ఇనుపగాజు) ధరించాలి. ఆ ఆచరణ సిక్కులలో ఇప్పటికీ సజీవంగా ఉంది.*

**తిరుగుబాట్లు:** ఉత్తర భారతదేశంలో సిక్కులు మరియు రాజపుత్రులు ఔరంగజేబును బలంగా ప్రతిఘటించారు. దఖ్ఖన్‌లో శివాజి పోరాటం ప్రారంభించాడు. తిరుగుబాట్లు ధీర్ఘకాలం జరిగి ఔరంగజేబు భారీసంపద, సైనికులు, అన్నింటికంటే ఎక్కువగా తన ప్రతిష్ఠను పోగొట్టుకున్నాడు. సామ్రాజ్యంలోని చాలా ప్రదేశాలు స్వాతంత్ర్యం పొందాయి. దఖ్ఖన్ యుద్ధాలతో ఆర్థికంగా, శారీరకంగా చాలామటుకు నష్టపోయిన ఔరంగజేబు దఖ్ఖన్‌లో మరణించాడు. దీనికితోడు మొగలుల ప్రాబల్యం తీవ్రంగా క్రుంగిపోయింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 4.5 – గురు గోవింద సింహుడు



చిత్రం 4.6 – స్వర్ణమందిరం, అమృత్ సర్

©KTBS Not to be republished

## మొగలుల పరిపాలన

పౌరసంబంధాలు మరియు సైనిక అధికారాలన్నీ మొగర్ చక్రవర్తి కలిగి ఉండేవాడు. న్యాయం చేయడంలో అతనిదే అంతిమ నిర్ణయం.

సామ్రాజ్యాన్ని ప్రాంతం (సుబా), జిల్లా (ప్రభుత్వం) మరియు తాలూకాలు (పరగణాలు)గా విభజించారు. నగరాలలో కొత్వాల్ అను అధికారి చట్టం మరియు సువ్యవస్థను కాపాడేవారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**శిస్తు (పన్ను) వ్యవస్థ:** అక్బర్ ఆస్థానంలోని మంత్రి రాజా తోడర్‌మాల్ భూశిస్తు పద్ధతిని రూపించాడు. భూసారవంతం ఆధారంగా శిస్తు నిర్దిష్ట పరచాడు.

### సాంస్కృతిక సేవలు

**సాహిత్యం:** మొగలులు పర్షియన్ సాహిత్యానికి విశేష ప్రోత్సాహమిచ్చారు. అక్బర్ ఆస్థాన సభ్యులైన అబుల్ ఫజల్, నిజాముద్దీన్ మరియు బదౌని అనువారు ప్రసిద్ధ చరిత్రకారులు. **అక్బర్‌నామా** అనువది అబుల్ ఫజల్ ప్రముఖ గ్రంథం. మొగల్ రాజకుమారుడు దారా షుకో శ్రేష్ఠ విద్యాంసుడై, **భగవద్గీతను** అనువాదం చేశాడు. హిందీ సాహిత్యం రాజాశ్రయం పొందకున్ననూ సన్యాసుల ప్రయత్నాలతో అభివృద్ధి చెందింది. **'రామచరిత మానస'** అను తులసీదాస్ ప్రసిద్ధ గ్రంథం ఆ కాలం నాటిదే.

**శిల్పకళలు:** ఢిల్లీలోగల **హుమయూన్ సమాధి** అక్బర్ ప్రారంభకాలంలో నిర్మించబడింది. అతడు ఫతేపూర్ సిక్రిలో (ఆగ్రా సమీపం) నూతన రాజధానిని కట్టించాడు. రాజధానిలో గల అందమైన రాజమహలు, మసీదు మరియు మంటపాలు దేశ విదేశాలనుండి పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. అక్కడి జామియా మసీదు ప్రవేశ ద్వారం (**బులుంద్ దర్వాజా**) భారత దేశంలోనే అత్యున్నత మైనది. దీని ఎత్తు 40 మీ.

©KTBS Not to be republished



చిత్రం 4.7 – హుమయూన్ సమాధి – ఢిల్లీ



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 4.8 - ఫతేపూర్ సిక్రి

©KTBS Not to be republished



చిత్రం 4.9 - బులుంద్ దర్వాజా - ఫతేపూర్ సిక్రి



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

షాజహాన్ కాలంలో మొగలుల శిల్పకళలు తన అత్యున్నతిని కనబరిచాయి. అతడు ఆగ్రా **కోటలోపల** కట్టించిన **రాజమహలు, మోతి మహల్** అమోఘంగా ఉంటాయి. అతడు ఆగ్రాలో కట్టించిన **తాజ్‌మహల్** మొగల్ శిల్పకళలకు కలశప్రాయంగా ఉంటుంది. అతని రాణి (భార్య) ముమ్తాజ్ మహల్ జ్ఞాపకార్థం ఈ జగత్ప్రసిద్ధ కళాకృతి నిర్మించబడినది. (17వ శతాబ్దంలో) ఈ సమాధిమందిరంలో షాజహాన్ మరియు ముమ్తాజ్‌ల సమాధులుంటాయి. ఢిల్లీలోని ప్రసిద్ధ **ఎర్రకోటను** కూడా షాజహాన్ కట్టించాడు.



చిత్రం 4.10 - కోట - ఆగ్రా



చిత్రం 4.11- ఎర్రకోట - ఢిల్లీ

**చిత్రకళలు :** మొగలుల కాలంలో నూతన చిత్రకళా సంప్రదాయమొక్కటి ఉద్భవించింది. ఇది **చికిణీ** అని పిలువబడినది. అక్బర్ ఆస్థానంలో వంద మందికి పైగా చిత్రకారులుండేవారు. చిత్రకళలు జహంగీర్ ఆశ్రయంలో పరిపక్వం చెందాయి. సంప్రదాయవాదియైన ఔరంగజేబు చిత్రకళలకు ప్రోత్సాహమివ్వ లేదు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


చిత్రం 4.12 - మొగల్ చికిణి చిత్రం


చిత్రం 4.13 -తాన్‌సేన్

**సంగీతం:** అక్బర్ కాలంలో సంగీత కళలకు విశేష ప్రోత్సాహం లభించేది. ఆస్థాన సంగీతకారులను ఏడు గుంపులుగా విభజించి, రోజుకొక గుంపు సంగీత కచేరి జరిపించేది. అక్బర్ ఆస్థానంలో **తాన్ సేన్** అమర సంగీత కారుడు. జహంగీర్ మరియు షాజహాన్ కాలాలలో కూడా సంగీతానికి ప్రోత్సాహం లభించింది. అయితే ఔరంగజేబు సంగీతాన్ని నిషేధించాడు అయిననూ సంగీతం ప్రజల హృదయాలనుండి కనుమరుగు కాలేదు.

**మొగల్ సామ్రాజ్య పతనం**

ఔరంగ జేబు కాలంలో సామ్రాజ్యం బలహీన పడించి దీనికి గల కారణాలు.

- సర్దారులు భ్రష్టులైనారు.
- సింహాసన ఉత్తరాధి కారం కోసం భీకర అంతఃకలహాలు జరిగాయి.
- ప్రాంతీయాధికారులు దీనివల్ల లాభం పొంది, స్వతంత్రంగా పరిపాలన చేశారు.
- అన్నింటికంటే ముఖ్యంగా భారతదేశాన్ని ఒక ముస్లిం మతం రాజ్యంగా పరివర్తించు ఔరంగజేబు నీతికి అన్నిచోట్ల వ్యతిరేకత మొదలైంది.
- సిక్కులు, రాజపుత్రులు మరియు మరాఠులతో దీర్ఘకాలం సంఘర్షణలు సామ్రాజ్య శక్తిని పూర్తిగా క్రుంగదీసింది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- ఆ మధ్యకాలంలో నాదిర్‌షా అను పర్షియా దారి దోపిడీకారుడు డిల్లీని ఆక్రమించుకున్నాడు. మొగలులు రెండు వందల సంవత్సరాలు సంగ్రహించిన ధనకనకాదులను దోచుకున్నాడు. జగత్ప్రసిద్ధ కోహినూర్ వజ్రం మరియు షాజహాన్ యొక్క మయూర సింహాసనాన్ని నాదిర్‌షా తీసుకెళ్ళిపోయాడు. దీనితో మొగలుల ఖజానా ఖాళీ అయింది. ✤

**ముఖ్య సంవత్సరాలు (క్రీ. శ)**

1526 - 1530 - బాబర్ పరిపాలిన

1556 - 1605 - అక్బర్ పరిపాలన

1659 - 1707 - ఔరంగజేబు పరిపాలన

**కొత్తపదాలు**

వీరత్వం - శౌర్యం, పుత్తళి - విగ్రహం, తలపన్ను - ముస్లిం దొరలు ప్రతి హిందువు ఇవ్వాలని విధిస్తున్న పన్ను, జెసియా పన్ను; సర్దార్ - ముఖ్య అధికారి.

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 అక్బర్‌ను వ్యతిరేకించిన మేవాడ ప్రసిద్ధ రాణా ఎవరు?

2 ఫతేపుర్ సిక్రిని ఏ చక్రవర్తి నిర్మించాడు?

3 తాన్‌సేన్ ఎవరు?

4 రామచరిత మానస గ్రంథం ఎవరు రాశారు?

5 మొగల్ సామ్రాజ్య పతనానికి ఒక కారణం తెల్పండి.

***కార్యాచరణాలు***

*1 మొగలుల శిల్పకళల చిత్రాలను వివరాలతోపాటు సేకరించండి.*

*2 మొగల్ కాలపు చారిత్రాత్మక స్థళాలను భూపటంలో గుర్తించండి.*

*3 అక్బర్ మరియు ఔరంగజేబు ధోరణులలోగల విరోధాభాసాలను చర్చించి, ఒక నివేదిక తయారు చేయండి.*

✤ ✤ ✤

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 5 | ఛత్రపతి శివాజి |
|---|---|

**పాఠం పరిచయం**

ఈ పాఠంలో శివాజి బాల్యం, ఆదర్శాలు, మొగల్ సామ్రాజ్యం మరియు విజయాపురం రాజ్యాలను వెనుకకు తట్టిన (పతనం) సాహస కథనం, మరాఠా రాజ్య స్థాపన, పరిపాలనా విధానం మరియు అద్భుత వ్యక్తిత్వాల నిరూపణ ఉంది.

**సామర్థ్యాలు**

1 శివాజి జీవనం, సాహసం, గుణాలు మరియు సాధనలు అర్థం చేసుకొని మెచ్చుకోగలరు.

2 భూపటంలో శివాజీకి సంబంధించిన చారిత్రాత్మక స్థళాలను గుర్తించగలరు.

❋ శివాజి పేరు వినని వారు అపురూపంగా ఉంటారు. శివాజి 17వ శతాబ్దానికి చెందినవారు. హిందూమతం-సంస్కృతులు అఘాతానికిలోనైన కాలమిది. ఉత్తర భారత దేశంలో మొగల్ చక్రవర్తి ఔరంగజేబు తన పరిపాలనలో మతాశ్రయం జరిపేవారు. ఆ సమయంలో మహారాష్ట్ర మరియు కర్నాటకలోని ఎక్కువ ప్రదేశాలు విజయాపురం ఆదిల్ షాహీల వశంలో ఉండేవి. అలాంటి సందిగ్ధ సమయంలో శివాజి స్వతంత్ర రాజ్యం నిర్మించు అభిలాష కల్గి ఉండేవాడు.

**శివాజి బాల్యం**

శివాజి పూనా సమీపంలో గల శివనేరి అను దుర్గంలో జన్మించాడు. వీరితండ్రి షహజి భోంస్లే బీజాపూర్ సుల్తానుల ఆస్థానంలో ఉన్నత పదవిలో ఉండటంవల్ల తల్లి **జీజాబాయి** శివాజీ భవిష్యత్ తీర్చిదిద్దింది. ఆమె రామాయణం, మహాభారతం మొదలగు కావ్య పురాణాల వీరాధివీరుల కథలను తన పుత్రునికి చెప్పుతూ ధర్మరక్షణ, దేశాభిమానాల మనోభావాలను ప్రేరేపించింది. శివాజి గురువైన **దాదాజి కొండదేవ్** మరియు **తానాజి మాలసురె** అతనికి శస్త్రాస్త్ర విద్య నేర్పించి, ఆ యువ వీరుని మనస్సును జాగృత పరచారు.



చిత్రం 5.1- ఛత్రపతి శివాజి



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

శివాజి ప్రారంభంలో మరాఠా ప్రముఖులు మరియు పశ్చిమ కనుములోని మావళులు అను బలమైన గిరిజనులను కలుపుకొని యువదళం ఏర్పరచుకొన్నాడు.

**శివాజి యొక్క ప్రారంభ సాహసాలు :** శివాజి తన 19 ఏట విజయాపురం ఆదిల్ షాహి ఆధీనంలోగల తోరణ దుర్గాన్ని వశపరచుకొన్నాడు. తరువాత రాయగడ్, సింహగడ్, ప్రతాపగడ్ మొదలగు కోటలను ఒక్కొక్కటిగా గెలుచుకున్నాడు. దీనివల్ల కోపగించుకొన్న బీజాపూర్ సుల్తాన్, తన ఆధీనంలో ఉంచుకోవడానికి తన సైన్యాధికారి **అఫ్జల్ ఖాన్‌ను** పంపించాడు. అఫ్జల్ ఖాన్ ఒప్పందం మాట్లాడటానికి శివాజీని రమ్మని, మోసంతో అతనిని హతమార్చడానికి ప్రయత్నించాడు. అయితే శివాజిదే పైచేయియై అతడు అఫ్జల్ ఖాన్‌ను హతమార్చాడు.

*శివాజి మరియు అఫ్జల్ ఖాన్ సందర్శన జరిగినప్పుడు పరస్పర ఆలింగన సమయంలో తన కఠారి (కత్తి)తో శివాజి వీపు పొడిచేలోపల శివాజి రహస్యంగా ధరించిన పులిగోర్లతో (వ్యాఘ్రనఖం) శత్రువు శరీరాన్ని చీల్చి, చంపాడు.*


చిత్రం 5.2- పులిగోర్లు

**మొగల్ సేనాని పరాజయం:** శివాజి రోజురోజుకూ బలిపడుతున్న వార్త ఔరంగజేబు చెవిలో పడింది. దానితో ఔరంగజేబు దఖ్ఖన్ ప్రదేశంలోని తన అధికారియైన **షయిస్తాఖాన్‌ను** శివాజిని వశపరచుకోవడానికి పంపాడు. అయితే శివాజి ఉపాయంతో షయిస్తాఖాన్‌ను ఓడించాడు.

*షయిస్తాఖాన్ పూనాలోని రాజమహలులో తలదాచుకున్నాడు. రెండు సంవత్సరాలు గడచిననూ శివాజీని బంధించడం అతనికి అసాధ్యమయింది. శివాజి మారువేషంలో సైనికులతో వెళ్ళి షయిస్తాఖాన్ నివాస స్థావరాన్ని కాళరాత్రిలో ప్రవేశించి అతనిపై హఠాత్తుగా దాడిచేశాడు. షయిస్తాఖాన్ శివాజి దాడినుండి పారిపోయిననూ తన బొటనవ్రేలు పోగొట్టుకున్నాడు. దానితో షయిస్తాఖాన్ భయంతో పూనానుండి పారిపోయాడు.*

**దఖ్ఖన్‌కు వచ్చిన రాజా జయసింహుడు :** షయిస్తాఖాన్‌ను శివాజి ఓడించిన తరువాతి సంవత్సరమే శివాజి మొగలుల వశంలో ఉన్న సూరత్ నగరాన్ని ముట్టడించి, అపారమైన ధనం వశపరచుకున్నాడు. దీనివల్ల ఆగ్రహించుకున్న ఔరంగజేబు ఎలాగైనా చేసి, శివాజి అహంకారానికి అడ్డు కట్టవేయాలని కంకణం కట్టుకొని తన ఆస్థానంలోని సైన్యాధికారి రాజా జయసింహుడిని పంపాడు. వారిమధ్య యుద్ధం జరిగి శివాజి ఓడిపోవడంతోపాటు తన చాలా కోటలను మొగలులకు ఒప్పించాల్సివచ్చింది. దీనికొరకు ఒప్పందం చేసుకోవడానికి శివాజీని ఢిల్లీకి పిలిపించుకొని ఔరంగజేబు శివాజీని బంధించి ఆగ్రాలోని చెరసాలలో ఉంచాడు. అయితే శివాజి ఉపాయంతో చెరసాల నుండి తప్పించుకొని, తన రాజధానికి చేరుకున్నాడు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

*శివాజి ఎలా తప్పించుకొన్నాడు? శివాజి తాను హఠాత్తుగా అస్వస్థతకు గురైనట్లు వార్త వ్యాపింపజేశాడు. త్వరగా నయం కావాలని భారీ ప్రమాణంలో బుట్లలో పండ్లు ఫలహారాలు, మిఠాయిలను పేదలకు ఇచ్చే వ్యవస్థ చేయించాడు. జైలునుండి బుట్లు (గంపలు) లోపలికి - బయటికీ రావడం ప్రారంభం కాగానే కాపలాగార్ల గమనం క్రమేణా తక్కువ కాసాగింది. ఒక రోజు శివాజి తన కుమారుడితో పాటు బుట్లలో అణిగి కూర్చొని కాపలాగార్ల కండ్లుగప్పి జైలునుండి పరారయ్యాడు. సుధీర్ఘ ప్రయాణం చేసి, తన రాజధానికి చేరుకున్నాడు. దానితో అదొక అద్భుత సాహసమయింది.*

తదనంతరం రెండు సంవత్సరాలలో శివాజి తన అధికారం మరింత బలపరచుకొన్నాడు. తాను పోగొట్టుకున్న కోటలన్నీ మొగలులనుండి గెలుచుకుని, సూరత్ నగరాన్ని ముట్టడించి, అపారమైన సంపదను సంగ్రహించుకున్నాడు.

**శివాజి పట్టాభిషేకం:** స్వల్పకాలంలోనే పట్టాభిషేకం శివాజి రాజధానియైన **రాయగడ్‌లో** అత్యంత వైభవంగా జరిగింది. అతడు **'ఛత్రపతి'** అను బిరుదు ధరించి, తన రాజ్యాన్ని 'హైందవీ స్వరాజ్యంగా' నామకరణం చేశాడు. తరువాత శివాజి జింజి, వేలూరు, మైసూరు ప్రాంతపు విశాలమైన భూభాగాలను గెలుచుకొని, అపారమైన సంపద కూడగట్టుకున్నాడు. అయితే మరాఠుల వైభవం చూడటానికి శివాజి చాలాకాలం బ్రతకలేదు.



*చిత్రం 5.3- శివాజి కోట, రాయగఢ్*



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



©KTBS
Not to be republished

## శివాజి పరిపాలన

శివాజీకి పరిపాలనలో సహకరించడానికి **అష్టప్రధానులు** అను ఎనిమిది మంది మంత్రులుండేవారు. వారిలో ప్రధాన మంత్రిని **పేష్వా** అని పిలిచేవారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

• **శిస్తు పరిపాలన:** రైతులు విత్తడానికి విత్తనాలు మరియు రాశులను కొనడానికి అనుకూలమగునట్లు ప్రభుత్వం రైతులకు అప్పులిచ్చేది. వ్యవసాయ భూములకు నీటిపారుదల సౌకర్యాలు కల్పించారు. రైతులు పండించిన పంటలో మూడింట ఒక భాగం శిస్తురూపంలో సంగ్రహించేవారు.

• **సైన్య పరిపాలన:** శివాజి సైన్య పరిపాలనకు ప్రత్యేక శ్రద్ధ చూపాడు సైన్యంలో కాల్దళం, అశ్వదళం, నౌకాదళం మరియు ఫిరంగి దళాలుండేవి. శివాజి సైన్యం క్రమశిక్షణకు పేరుగాంచినది. బ్రాహ్మణులను, పశువులను లూటీ చేయకుండా కట్టడి చేసేవారు.

• **కోటలు :** శివాజి గెరిల్లా యుద్ధ తంత్రాలను ఉపయోగించేవాడు. గెరిల్లా యుద్ధ యోధులు రక్షణ పొందడానికి కోటలు అత్యుత్తమ స్థళాలుగా ఉండేవి. అతని ఆధీనంలో గల 240 కోటలలో 111 కోటలు శివాజీనే కట్టించాడు.

*చిన్న చిన్న గుంపులలో శత్రువులపైన హఠాత్తుగా దాడిచేయు, శత్రువులకు ఇబ్బందులు కలుగజేయు యుద్ధ తంత్రాన్ని గెరిల్లా యుద్ధ తంత్రం అంటారు.*

*బందీలైన స్త్రీలను వారి పోషకులకు ఒప్పించేవారు. సైనికులు యుద్ధ సమయంలో మసీదులను నాశనం చేయకూడదు. పవిత్ర ఖురాన్ ప్రతి చేతికొస్తే దానిని గౌరవ పూర్వకంగా సంబంధించిన వారికి వెనుకకు పంపేవారు.*

**శివాజి వ్యక్తిత్వం, సాధనలు**

- తన జీవితంలో అత్యున్నత గుణ స్వభావాలను పొందిన రాజు శివాజి. అతని పరమత సహనం అనుసరణీయంగా ఉండేది.
- శివాజి బాల్యం నుండి కూడా ఉత్తమ నాయకుడై ఉండేవాడు. శక్తిని శక్తితోనూ, మోసాన్ని మోసంతోనూ ఎదిరించు చాకచక్యం అతనిలో ఉండేది.
- శివాజి సైన్య వ్యవస్థ అద్భుతంగా ఉండేది. గెరిల్లా యుద్ధ తంత్రం అతని ప్రతిభకు సాక్షి, మొత్తానికి శివాజి ఒక ఆదర్శ పురుషుడు. ✤

*శివాజి గురువైన సమర్థ రామదాసు ఒకసారి శివాజి దగ్గరకు వచ్చి భిక్షం పాత్రను చాంచినప్పుడు శివాజి తన రాజ్యాన్నే తన గురువుకు ఇచ్చేశాడు. రామదాసు దానిని స్వీకరించి మళ్ళీ శివాజీకి తిరిగి ఇచ్చేసి, 'నాపరంగా నీవు రాజ్యాన్ని పాలించు' అని దీవించాడు. సన్యాసి రామదాసు ప్రేరణతో శివాజి మహారాష్ట్రలో సుమారు 1200 వ్యాయామ శాలలను స్థాపించాడు.*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ముఖ్య సంవత్సరాలు (క్రీ. శ.)**

1627–1680 - శివాజి పరిపాలన

**కొత్త పదాలు**

హైందవీ స్వరాజ్యం - హిందూ స్వరాజ్యం, ఛత్రపతి - మహారాజు.

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 శివాజి ఎక్కడ జన్మించారు?

2 శివాజీ భవిష్యత్తును అతని అమ్మ జీజాబాయి ఎలా తీర్చిదిద్దింది?

3 శివాజీని విజయాపురం సుల్తాన్ ఎందుకు వ్యతిరేకించాడు?

4 షయిస్తాఖాన్ ఎవరు? శివాజీతో అతడు జరిపిన సంఘర్షణ పరిణామం ఏమయింది?

5 శివాజి పట్టాభిషేకం ఎక్కడ జరిగింది? ఆ సందర్భంలో అతడు ఏ బిరుదు ధరించాడు?

6 శివాజి కోటలను గురించి టిప్పణి (సంక్షిప్తంగా) రాయండి.

7 మీరు శివాజిలోని ఏ గుణాలను మెచ్చుకుంటారు? ఎందుకు?

***కార్యాచరణం***

*భూపటంలో శివాజీకి సంబంధించిన చారిత్రాత్మక స్థళాలను గుర్తించండి.*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 6 | మైసూరు రాజ్యం |
|---|---|

**పాఠం పరిచయం**

ఈ పాఠంలో మైసూరు ఒడెయార్ రాజ వంశీయులను పరిచయం చేసి, ప్రారంభపు ప్రసిద్ధ రాజు చిక్క దేవరాజు జనప్రియ సంస్కరణలు తెల్పడమైంది. తరువాత హైదర్ అలి మరియు టిప్పు సుల్తాన్‌ల మధ్యంతర పరిపాలన, మైసూరు యుద్ధాలు మరియు వారి సాధనలు నిరూపించబడినది.

**సామర్థ్యాలు**

1 చిక్క దేవరాజు జనప్రియ ప్రణాళికలు మెచ్చుకోవడం.

2 ఆంగ్లేయులకు వ్యతిరేకంగా హైదర్ అలి మరియు టిప్పు సుల్తాన్ జరిపిన పోరాటాలకు కారణాలు, పరిణామాలను అర్థం చేసుకోవడం.

3 హైదర్ అలి మరియు టిప్పు సుల్తాన్‌ల సాధనలు తెలుసుకోవడం.

4 భూపటంలో మైసూరు రాజ్య చారిత్రాత్మక స్థళాలను గుర్తించడం.

©KTBS Not to be republished

## మైసూరు ఒడెయార్లు

❀ మైసూరు నగరం చాముండి కొండ అంచులో విస్తరించింది. కొండపైన గల చాముండేశ్వరీ దేవి మైసూరు ఒడెయార్ వంశస్థుల ఇలవేల్పు. ఒడెయార్ వంశ రాజులు విజయనగర పరంపరను కొనసాగించుకొని, సమాజ-సంస్కృతులకు అపారమైన సేవ చేశారు. వీరు సుదీర్ఘ కాలం పరిపాలన చేసి, ప్రజల ప్రేమ, గౌరవాలకు పాత్రులైనారు.

ఒడెయార్ల రాజధాని మైసూరు రాజ్య చిహ్నం గంఢభేరుండ. మైసూరు నవరాత్రి ఉత్సవం (దసరా) ఒక సంభ్రమ వేడుక. అక్కడి రాజమహలు భారతదేశ భవ్య రాజమహళ్ళలో ఒకటిగా నిలిచింది. రాజమహలు, సింహాసన చిత్రాలు చూడండి.

*మైసూరు రాజమహలును కొత్తగా 1912లో కట్టించబడినది. దీనికి ముందున్న కొయ్య (చెట్ల)ల రాజమహలు అగ్నికి ఆహుతై, కాలి బూడిదయింది. కొత్త రాజమహలు నిర్మాణ కార్యానికి దేశవిదేశాల నుండి నిపుణులైన కార్మికులను పిలిపించారు. రాజమహలు దర్బార్ హాలును ప్రసిద్ధ చిత్ర కళాకారుడు రాజా రవివర్మ సౌందర్యంగా అలంకరించాడు.*



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 6.1 - 1894కు పూర్వపు మైసూరు రాజమహలు



చిత్రం 6.2 - 1912లో కట్టించిన కొత్త రాజమహలు



చిత్రం 6.3 - ఇప్పటి మైసూరు రాజమహలు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 6.4 - సింహాసనం

## చిక్క (చిన్న) దేవరాయ ఒడెయార్

చిక్కదేవరాజు ఒడెయార్ వంశ ప్రారంభపు ప్రసిద్ధ రాజు. పరాక్రమవంతుడైన వీరు రాజ్యాన్ని విస్తరించాడు.

### జనప్రియ సాధనలు

చిక్క దేవరాజు జనప్రియ సాధనలు అనేకం ఉన్నాయి. అతడు రాజధానిలో పద్దెనిమిది శాఖలు గల ప్రధాన పరిపాలనా కార్యాలయం స్థాపించాడు. దీనిని 'అఠారా కచేరి' అంటారు. ప్రజలు మోసపోకుండా కొలతలు మరియు బరువుల గురించి నియమాలు రూపించాడు. పరిపాలనలో లంచగొండి తనం అరికట్టడానికి చర్యలు చేపట్టాడు..



చిత్రం 6.5 అఠారా కచేరి, మైసూరు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

*చిక్క దేవరాజు మొగలులకు మూడు లక్షల వరహాలను చెల్లించి, బెంగుళూరును గుత్తికి పొందాడు.*

చిక్క దేవరాజు శ్రీరంగపట్టణం దగ్గర పశ్చిమాన కావేరినదికి అడ్డంగా ఆనకట్ట నిర్మించి, వ్యవసాయానికి నీరు ఒదిగించాడు. పరిపాలనలో మితవ్యయం (పొదుపు) సాధించి, భారీ నిధిని కూడ బెట్టి 'నవకోటి నారాయణ' అను బిరుదు పొందాడు. ప్రభుత్వ కాగిత పత్రాల వితరణకు 'తపాలా వ్యవస్థ' స్థాపించారు.

చిక్కదేవరాజు కాలంలో మైసూరు సంపద్భరిత రాజ్యం కావడమేకాక అతను దక్షిణ భారతదేశ ప్రసిద్ధ రాజుగా కీర్తికెక్కాడు.

*చిక్కదేవరాజు ఆస్థానంలోని సింగరార్యుడు మొట్టమొదటి కన్నడ నాటకం "మిత్ర విందా గోవిందా" అను గ్రంథం రాశాడు. 'హదిబది మతం' (మతం పునాదికి ప్రక్కలాంటిది) అనుగ్రంథం సంచి హొన్నమ్మగారి కావ్యం. ఆమె తాంబూలపు సంచిని రాజు దగ్గరకు తీసుకొనిపోతూ, గట్టిగా అరచేవారు. అందువల్ల ఆమె 'సంచి హొన్నమ్మ'గా పేరుగాంచింది.*

చిక్క దేవరాజు మరణానంతరం బలహీన రాజులు పాలించారు. దీనివల్ల దళవాయిలు అను అధికారులు పరిపాలనను రాజు పేరుతో నడిపించారు. ✤

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ.)**

1673-1704 - చిక్క దేవరాజు ఒడెయార్ పాలన

1689 - బెంగళూరును గుత్తికి పొందిన సంవత్సరం

1704-1761 - దళవాయిల పరిపాలన

**కొత్తపదాలు**

మాండలీకులు - ఒక ప్రాంతాన్ని పరిపాలించువారు, గండ భేరుండ - రెండు తలలు గల ఒక కాల్పనిక పక్షి, వరాహం - వరాహ చిహ్నంతో కూడిన ఒక బంగారు నాణెం.

**మీకిది తెలిసుండనీ:** నళదమయంతిగారి మధ్య పత్ర వ్యవహారాలకు సహాయపడిన హంస ఉదాహరణంతో తపాలా (= హంస) శబ్దం చిక్క దేవరాజు రూఢీచేశాడు.

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 మైసూరు ఒడెయార్ల తరువాతి రాజధాని ఏది?

2 మైసూరు రాజ్యంలో 'తపాలా' వ్యవస్థను అమల్లోకి తెచ్చిన రాజు ఎవరు?

3 చిక్కదేవరాజు ఒడెయార్‌గారి జనప్రియ సాధనలు ఏవి?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## హైదర్ అలి


చిత్రం 6.6 - హైదర్ అలి

❋ హైదర్ అలి దళవాయి నంజరాజు సైన్యంలో సమర్థుడైన సేనాని. శూరుడు, సాహసవంతుడైన అతడు యుద్ధాలలో విజయం సాధించి, దశలు దశలుగా తన సేనాబలం, ధనబలం వృద్ధి చేసుకున్నాడు. అనంతరం అతి త్వరగా బెంగళూరులో మరాఠులను ఓడించి, రాజునుండి అపూర్వమైన గౌరవానికి పాత్రుడయ్యాడు. సైనికులకు జీతాలివ్వకుండా, రాజధానిలో సైనికుల తిరుగుబాటు ఏర్పడినప్పుడు హైదర్ అలి దళవాయి నంజరాజును ప్రక్కకు నెట్టి, రాజ్యాధికారం చేపట్టాడు. ఈ విధంగా మైసూరు ఆస్థానంలో అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా ఎదిగాడు. రాజ్యపు 'కార్యకర్త'గా పిలువబడి రెండవ కృష్ణరాజ ఒడెయార్ రాజ్యాధికారాన్ని బ్రతికించుకొన్నాడు.

అధికారం స్వీకరించిన తరువాత ప్రారంభం నుండే హైదర్అలి రాజ్యాన్ని విస్తరించడంలో నిమగ్నుడయ్యాడు. మొదట కెళది రాజ్యాన్ని జయించాడు. అక్కడి అపారమైన ధన కనకాదులను వశపరచుకొని, తన ధనబలాన్ని మరింత పెంచుకున్నాడు. (పాఠం -7 కెళది పాఠం చూడండి).

**ఆంగ్లేయులతో పోరాటం** : వ్యాపారులుగా భారత దేశానికి వచ్చిన ఆంగ్లేయులు క్రమేణ రాజకీయ శక్తిగా ఎదిగారు. హైదర్ అలి దక్షిణ భారత దేశంలో రాజ్యాన్ని విస్తరించడం ఆంగ్లేయులు సహించలేక పోయారు. దీనివల్ల హైదర్ అలి మరియు ఆంగ్లేయుల మధ్య సంఘర్షణ అనివార్యమైంది.

*హైదర్ అలి మరియు అతని కుమారుడైన టిప్పు సుల్తాన్ ఆంగ్లేయులతో చేసిన నాలుగు యుద్ధాలను "మైసూరు యుద్ధాలు" లేదా 'ఆంగ్లో - మైసూరు యుద్ధాలు' అంటారు.*

**మొదటి మైసూరు యుద్ధం**లో ఆంగ్లేయులు అపారమైన హానికిలోనైనారు. విజయం సాధించిన హైదర్ అలి ఘనత పెరిగింది.

అదే సమయంలో మరాఠులు కూడా దక్షిణ భారత దేశంలో బలమైన రాజకీయ శక్తిగా ఉండేవారు. మరాఠులు మైసూరును ఆక్రమించినప్పుడు ఆంగ్లేయులు హైదర్ అలి సహాయం కొరకు రమ్మని ఒప్పందం చేసుకున్నారు. అయితే మరాఠులు మైసూరును ఆక్రమించుకొన్నప్పుడు ఒప్పందాన్ని గాలికొదిలి తటస్థులయ్యారు. దీనివల్ల హైదర్

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఆలి కోపగించుకుని ఆంగ్లేయులను యుద్ధానికి పురిగొల్పాడు. ఆ యుద్ధమే **రెండవ మైసూరు యుద్ధం**. యుద్ధం జరుగుతున్నప్పుడు హైదర్ ఆలి ప్రాణాలర్పించాడు. అయితే ఆ యుద్ధాన్ని అతని కుమారుడైన టిప్పు సుల్తాన్ కొనసాగించాడు.

**హైదర్ ఆలి సాధనలు :** హైదర్ ఆలీకి చదవడం, రాయడం రాకున్ననూ కన్నడంతో పాటు పలుభాషలు మాట్లాడటంలో ప్రావీణ్యుడు. అతడు మైసూరు సామ్రాజ్య విస్తరణను వృద్ధి చేశాడు. వీరుడు, యోధుడు, దక్షత కల్గిన పరిపాలకుడైన హైదర్ ఆలీకి కర్నాటక చరిత్రలో ప్రముఖ స్థానం ఉంది. బెంగుళూరులో గల సుందరమైన లాల్‌బాగ్ ఉద్యానవనం అతనినుండే ప్రారంభమైంది.

## టిప్పుసుల్తాన్

❋ టిప్పు సుల్తాన్ తన తండ్రి కాలపు యుద్ధాలలో పాల్గొని విజయం సాధించిన బాల వీరుడుగా ప్రఖ్యాతి చెందాడు. తనను సుల్తాన్ అని, తన రాజ్యం దైవ దత్తం అని ప్రకటించుకున్నాడు.

తన తండ్రి మరణానంతరం ఆ సమయంలో జరుగుతున్న యుద్ధాన్ని కొనసాగించాడు. టిప్పు సుల్తాన్‌కు సహాయపడటానికి ఎవరూ ముందుకు రాలేదు. టిప్పు సుల్తాన్ ఒంటరిగా ఆంగ్లేయులను ఎదుర్కొనడంతో పాటు మంగుళూరులో ఒప్పందం చేసుకున్నాడు. **మంగుళూరు ఒప్పందం** ఉభయ పక్షాలకూ హితకరంగా ఉండేది, ఇరువురు జయించిన ప్రదేశాలను వదిలిపెట్టి యుద్ధ ఖైదీలను వెనక్కు పంపారు.



చిత్రం 6.7 - టిప్పుసుల్తాన్

కొద్ది కాలంలోనే టిప్పుసుల్తాన్ మరియు ఆంగ్లేయులకు మధ్య ఇంకా రెండు యుద్ధాలు జరిగాయి. టిప్పుసుల్తాన్ మరియు ఆంగ్లేయులకు మధ్య పరస్పర ద్వేషాలు మరియు అప నమ్మకాలే ఈ యుద్ధాలకు మూల కారణాలయ్యాయి.

**మూడవ మైసూరు యుద్ధం** ఈ యుద్ధంలో ఆంగ్లేయులు ఆక్రమణలు చేస్తూ టిప్పు సుల్తాన్ రాజధానియైన శ్రీరంగ పట్టణాన్ని ముట్టడించారు. టిప్పుసుల్తాన్‌కు వేరేమార్గం తోచక ఆంగ్లేయులతో శాంతి ఒప్పందం చేసుకున్నాడు. ఈ శాంతి ఒప్పందం ప్రకారం అతడు తన అర్ధ రాజ్యాన్ని ఆంగ్లేయులకు ఒప్పించాడు. వారికి అపారమైన పరిహార ధనం ఇవ్వాల్సివచ్చింది. అందుకు తన ఇద్దరు పిల్లలను ఆంగ్లేయుల వద్ద తాకట్టు పెట్టాడు.

యుద్ధ పరిణామంగా టిప్పు సుల్తాన్ అవమానపడ్డాడు. ఆంగ్లేయులను భారతదేశం నుండి తరిమి కొట్టాలని దృఢసంకల్పం చేసుకున్నాడు. ఇది **నాల్గవ మైసూరు యుద్ధానికి** నాంది అయింది. యుద్ధంలో శ్రీరంగ పట్టణం ముట్టడికిలోనైంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

టిప్పుసుల్తాన్ వీరావేశంతో పోరాడి అసువులు బాసాడు. టిప్పు సుల్తాన్ మైసూరు పులిగా ప్రసిద్ధుడైనాడు.

టిప్పు సుల్తాన్ మరణానంతరం మైసూరు రాజ్యం ఆంగ్లేయుల వశమయింది. ఆంగ్లేయులు ఒడెయార్ రాంజవంశపు ముమ్మడి కృష్ణరాజ ఒడెయార్‌కు రాజ్యాన్ని హస్తాంతరం చేశారు. అయితే మైసూరు ఆంగ్లేయుల ఆశ్రిత రాజ్యమయింది.






Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**టిప్పు సుల్తాన్ వ్యక్తిత్వం మరియు సాధనలు**

- టిప్పు సుల్తాన్ విద్యావంతుడు మరియు సమకాలీన రాజకీయం బాగా తెలుసుకొన్నవాడు. విజ్ఞాన క్షేత్ర సాధనల గురించి అతనికి ఉత్తమ నేర్పు ఉండేది. అతడు మంచి గ్రంథాలయం కల్గి ఉండేవాడు. అతడు బెంగళూరులోని రాజమహాలు, శ్రీరంగ పట్టణంలోని వేసవి రాజమహాలు (దరియా దౌలత్) కట్టించాడు. రాజ మహాలు గోడలు, చావణి మరియు స్తంభాలపైన ముదురు రంగు ఆకర్షణీయ చిత్రాలుంటాయి.



చిత్రం 6.8 – దరియా దౌలత్, శ్రీరంగ పట్టణం



చిత్రం 6.9 జుమ్మా మసీదు, శ్రీరంగ పట్టణం

Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 6.10 టిప్పుసుల్తాన్ రాజమహలు, బెంగళూరు

- టిప్పుసుల్తాన్ రాజ్య సమృద్ధి కొరకు చాలా కష్టపడ్డాడు. తన రాజ్యంలో రేష్మ (పట్టు) వ్యవసాయం విస్తారంగా జనప్రియం చేశారు - ఇది అతని ముఖ్యసాధనలలో ఒకటి. కాగితం తయారీ పరిశ్రమను స్థాపించాడు. ఫ్రెంచ్ అధికారుల సహాయంతో తన సైన్యాన్ని అత్యాధునికంగా తీర్చిదిద్దాడు. శ్రీరంగ పట్టణంలో ఫిరంగులను రెక్కి చేస్తుండేవాడు. టిప్పు సుల్తాన్ రాకెట్ ఉపయోగించే సాంకేతిక పరిజ్ఞానం సంపాదించడం కూడా ఒక విశేషం.
- టిప్పు సుల్తాన్ కొన్ని దేవాలయాలకు మాన్యం (దత్తి), దానాలను, శృంగేరి మఠానికి బహుమానాలు ఇచ్చాడు. రైతులకు అనుకూలమగు పన్నులు, భూసాగుబడి మరియు అప్పులు మొదలైన సౌకర్యాలు ఒదిగించాడు.
- శ్రీరంగ పట్టణంలో గల హైదర్ ఆలి సమాధి మరియు జుమ్మా మసీదు టిప్పు సుల్తాన్ భవ్య నిర్మాణాలు. మసీదుయొక్క ఉన్నతమైన మినారులు ఆకర్షణీయంగా ఉంటాయి. బెంగళూరులో టిప్పు సుల్తాన్ యొక్క అందమైన రాజమహలు ఉంది.✤

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ.)**

| | | |
|---|---|---|
| 1761-1782 | - | హైదర్ ఆలిపరిపాలన |
| 1782-1799 | - | టిప్పు సుల్తాన్ పరిపాలన |
| 1767- 1769 | - | మొదటి మైసూరు యుద్ధం |
| 1780- 1784 | - | రెండవ మైసూరు యుద్ధం |
| 1790- 1792 | - | మూడవ మైసూరు యుద్ధం |
| 1799 | - | నాల్గవ మైసూరు యుద్ధం |

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 హైదర్ ఆలి సాధనలు ఏవి?

2 దరియా దౌలత్ ఎక్కడ ఉంది?

3 మూడవ మైసూరు యుద్ధ పరిణామా లేవి?

4 టిప్పు సుల్తాన్ మరణానంతరం మైసూరు సింహాసనం ఎవరిని వరించింది?

5 టిప్పు సుల్తాన్ సాధనలు ఏవి?

***కార్యాచరణాలు***

*1 భూపటంలో మైసూరు రాజ్య చారిత్రాత్మక స్థళాలను గుర్తించండి.*

*2 విదేశీయుల పాలనను టిప్పు సుల్తాన్ అంతమొందించడానికి ప్రయత్నించాడు. అయితే ఫలితం కనబడలేదు. ఎందుకు? చర్చించి జవాబు రాయండి.*

**మీలో మీకు శ్రద్ధ ఉండనీయండి. మహత్తర శ్రద్ధే మహా కార్యాల ఉద్భవ స్థానం.**

**- స్వామి వివేకానందుడు**

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 7 | కెళది, చిత్రదుర్గం మరియు యలహంక |
|---|---|

**పాఠం పరిచయం**

విజయనగర సామ్రాజ్య పతనానంతరం కొన్ని దశాబ్దాలలోనే కర్నాటక ముఖ్యంగా మూడు పరిపాలనలకులోనైంది. అవి ఏవనగా విజయాపురం, కెళది మరియు మైసూరు. విజయాపురం రాజ్యం అంతమొందిన తరువాత కర్నాటకలోని చాలా భాగాలలో మొగల్ మరియు మరాఠుల పరిపాలన జరిగింది. వీరి పైపోటీ మధ్యలో కూడా తమ రాజ్యాలను స్వతంత్రంగా కాపాడుకొన్న కెళది మరియు మైసూరు రాజ్యాలు విజయ నగర పరంపరను తమ ప్రదేశాలలో కొనసాగించుకొని వచ్చాయి. అంతేకాకుండా చిత్రదుర్గం, యలహంక (బెంగళూరు) మొదలగునవి పాలెగార్ల పట్టులో వృద్ధి చెందాయి.

ఈ పాఠంలో కెళది మరియు చిత్రదుర్గం నాయకులు అలాగే యలహంక నాడ ప్రభువుల సాధనలు నిరూపించడమయింది.

**సామర్థ్యాలు**

1 పెద్ద వెంకటప్పనాయకుడు మరియు శివప్పనాయకుని సాధనలు అర్థం చేసుకోవడం.
2 రాణి చెన్నమ్మాజి వీరగాథను ప్రశంసించడం.
3 కెళది నాయకుల పరమత సహనాన్ని మెచ్చుకోవడం.
4 చిత్రదుర్గం ఐదవ మదకరి నాయకుని శౌర్యం మరియు సాధనలు మెచ్చుకోవడం.
5 యలహంక నాడ ప్రభువులైన ఒకటవ కెంపేగౌడ మరియు రెండవ కెంపేగౌడ గార్ల సాధనలు తెలుసుకోవడం.

©KTBS Not to be republished



**కెళది నాయకులు**

❀ **నాయకులు:** విజయనగర సామ్రాజ్య ఆధీనంలో అనేక మంది చిన్న చిన్న రాజులుండేవారు. వీరిని నాయకులు లేదా పాలెగార్లు అంటారు. పాలెగార్ల వశంలో గల సీమను పాలెగార్ల పట్టు అనేవారు. నాయకులలో కెళది మరియు చిత్రదుర్గం నాయకులు ప్రసిద్ధులు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

విజయనగర సామ్రాజ్య కాలంలో శివమొగ్గ జిల్లాలోని కెళది రాజ్యం స్థాపించబడి అనంతరం అది స్వతంత్ర రాజ్యమయింది. కెళది నాయకులు కర్నాటకలోని తీరప్రాంతం (కోస్తా) మరియు అడవులు-కొండలు (మలెనాడు) ప్రదేశాలను పాలించేవారు. (భూపటం 11 చూడండి).

కెళది సంస్థానం విశాలంగా, సంపద్భరితంగా ఉండేది. కెళది రాజ్యం శివమొగ్గ, దక్షిణ కన్నడ, ఉడుపి, కేరళలోని కాసరగోడు, కొడగు, హాసన్, తుమకూరు, చిత్రదుర్గం, ధారవాడ మరియు ఉత్తర కన్నడ భాగాలను కల్గి ఉండేది.

**పెద్ద వెంకటప్ప నాయకుడు :** కెళది రాజులలో వెంకటప్ప నాయకుడు అత్యంత ప్రఖ్యాతి చెందినవారు. ఇతని కాలంలో కెళది రాజ్యం పూర్తి స్వతంత్రమయింది. ఇతడు తీరప్రదేశంలో చంద్రగిరి నదివరకు విజయయాత్ర చేశాడు. మంగళూరులో ఉళ్ళాల రాణి అబ్బక్క సహాయంతో పోర్చుగీసువారిని ఓడించాడు. విజయాపురం ఆదిల్‌షాహి సైన్యాన్ని ఓడించి, హానగల్‌లో విజయ స్తూపం స్థాపించాడు. ఇతడు అన్ని మతాలకు ప్రోత్సాహమిచ్చాడు.

**శివప్ప నాయకుడు**

శివప్ప నాయకుడు కెళది రాజులలో ప్రసిద్ధుడు. ఇతడు తీర (కోస్తా) ప్రాంతంలోని పోర్చుగీసుల కోటలను వశపరచుకొని "పడుగడ లొడెగాడు" (పశ్చిమాన విస్తారమైన కోటలు నిర్మించినవాడు) అనిపించుకున్నాడు. రాజ్య సంరక్షణ కొరకు బేకల, చంద్రగిరి (కేరళ) మరియు మంగుళూరు మొదలగు చోట్ల గట్టి కోటలు కట్టించాడు. మతం మీద శ్రద్ధ కల్గిన శివప్పనాయకుడు వాజ్‌పేయి మొదలైన వైదిక యజ్ఞాలను జరిపించాడు.



చిత్రం 7.1 - శివప్పనాయకుడు

వ్యాపారాభివృద్ధి కొరకు గోవాలోని వ్యాపారస్తులకు తన రాజ్యానికి వచ్చి స్థిరపడటానికి ప్రోత్సాహమిచ్చాడు. గోవా క్రైస్తవులు వ్యవసాయంలో నిపుణులైనందున వారికి కూడా తన రాజ్యానికి వలస రావడానికి ప్రోత్సహించి, భూదానాలు ఇచ్చాడు. అతడు తన రాజ్యంలో క్రైస్తవ గురువులు మాత్రం స్థానికులు ఉండాలనే నిర్భందం చేశాడు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 7.2 శివప్పనాయకుని రాజమహలు, శివమొగ్గ

**శివప్పనాయకుని శిస్తు:** శివప్పనాయకుడు అలవరచిన పన్ను వ్యవస్థను 'శిస్తు' అని పిలువబడింది. ఈ పన్ను పద్ధతి ప్రకారం భూపన్నును నిర్దిష్టపరచడానికి భూమిని విభజించేవారు. మట్టిగుణం, నీటి పారుదల సౌకర్యం మొదలగు అంశాలు వర్గీకరణకు మూలంగా ఉండేవి. పొలంలో పండిన పంటలో మూడింట ఒక భాగం పన్ను రూపంలో సంగ్రహించేవారు. ఇలాంటి క్రమబద్ధ పన్ను పద్ధతిని 'శివప్ప నాయకుని శిస్తు' అంటారు. శిస్తు మలెనాడు (అడవి ప్రాంతం )లోని సమృద్ధికి కారణమైంది.



చిత్రం 7.3 అఘోరేశ్వర దేవాలయం, కెళది



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**రాణి చెన్నమ్మాజి:** శివప్ప నాయకుని అనంతరం అతని కోడలు రాణి చెన్నమ్మాజి రాజ్యాన్ని పరిపాలించింది. మొగలులను ఎదిరించిన ఆమె శివాజి కుమారుడు ఛత్రపతి రాజారామ్‌కు రక్షణ నిచ్చింది. కన్నడ దేశ శౌర్యం, త్యాగానికి సంకేతమైన చెన్నమ్మ మైసూరు సైన్యంతో కూడా పోరాడింది.

కెళది రాజులు దేవస్థానాలు, అగ్రహారాలు, వీరశైవ మఠాలను స్థాపించారు. కెళదిలోని అఘోరేశ్వర దేవాలయం శిల్పకళలకు ప్రసిద్ధి చెందింది. మఠాలు సేవా కేంద్రాలు మరియు విద్యా కేంద్రాలయ్యాయి. అన్ని మతాలకు అపారమైన దత్తి (మాన్యం) దానాలుచేశారు. చెన్నమ్మాజి మంగళూరులో క్రైస్తవ దేవాలయానికి నివేశనం (స్థలం) ఇచ్చారు.

చెన్నమ్మాజి మైసూరు రాజ్యంతో వరుసగా పోటీలు, ఆంతరిక యుద్ధాలవల్ల కెళది రాజ్యం బలహీనపడింది. దానితో హైదర్ ఆలి కెళది రాజ్యాన్ని వశపరచుకొన్నాడు.✤

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ)**

1499-1763 - కెళది రాజ్య పరిపాలనా అవధి

1586-1629 - పెద్ద వెంకటప్ప నాయకుని పరిపాలన

1645-1660 - శివప్ప నాయకుని పరిపాలన

1672-1697 - రాణి చెన్నమ్మాజి పరిపాలన

1763 - కెళది రాజ్యాన్ని హైదర్ ఆలి పరాభవం చేసిన సంవత్సరం

**కొత్త పదం**

సీమ - రాజ్యం

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1. పెద్ద వెంకటప్ప నాయకుని సాధనలు ఏవి?
2. కెళది చరిత్రలోనే పడుగొడలొడగాడుగా ఎవరిని పిలుస్తారు?
3. గోవా క్రైస్తవులను శివప్ప నాయకుడు ఎందుకు ప్రోత్సహించాడు?
4. 'శిస్తు' అనగానేమి?
5. రాణి చెన్నమ్మాజి ఎవరు?
6. కెళది నాయకులు చేసిన ముఖ్య సాధనలు గురించి రాయండి.

✤ ✤ ✤



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## చిత్రదుర్గం నాయకులు

మైసూరు మరియు కెళది రాజ్యాల తరువాత చిత్రదుర్గం నాయకులకు కర్నాటక చరిత్రలో పెద్ద స్థానం ఉంది. వీరు 16 నుండి 18వ శతాబ్దాల వరకు పాలెగార్లుగా పరిపాలించారు.

**మదకరి నాయకుడు:** ఇతడు చిత్రదుర్గం నాయకులలో అత్యంత బలమైన మరియు ప్రసిద్ధుడు. అతడు తన పన్నెండవ ఏటనే సింహాసనమెక్కాడు. మదకరి చాలా యుద్ధాలలో హైదర్ ఆలీకి సహాయపడ్డాడు. అయితే మదకరి సాహసాన్ని గుర్తించిన హైదర్ ఆలి లోలోపల అసూయపడ్డాడు. మదకరిని దించడానికి హైదర్ ఆలి చిత్రదుర్గం కోటను ముట్టడించాడు. ఏడు చుట్లు గల భారీ ప్రమాణపు ఎత్తైన కోటను వశపరచుకోవడానికి హైదర్ ఆలీకి అసాధ్యమయింది. అందువల్ల అతని సైనికులు కోటలోని రహస్యదారిని గుర్తించి, కాపలాదారులు లేని సమయంలో, దొంగతనంగా కోటలోనికి ప్రవేశించడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో కాపలాదారుని భార్య **ఓబవ్వ** చాలా మంది శత్రువులను తన రోకలితో కొట్టి చంపింది. ఇప్పుడు కూడా చిత్రదుర్గం కోట పశ్చిమంలో వీరవనితయైన 'ఓబవ్వ రంధ్రం' (కిండి) ఉంది.

© KTBS Not to be republished



చిత్రం 7.4 - రోకలి (ఒనకె) ఓబవ్వ



చిత్రం 7.5 - కోట, చిత్రదుర్గం

పరాజయం తట్టుకోలేని హైదర్ ఆలి చిత్రదుర్గాన్ని మరొక్కసారి ముట్టడించాడు. భయంకర యుద్ధం జరిగి, మదకరికి పరాజయం కల్గింది. దానితో మదకరిని బందించి, చంపడమైంది. దీనివల్ల మదకరి మరణించడంతో చిత్రదుర్గం నాయకుల వంశం అంతమొందింది.

*చిత్రదుర్గం ఒక ఆకర్షణీయమైన గిరిదుర్గమై ఏడు చుట్ల ప్రాకారం కల్గి ఉంది. దీని లోపలి నివేశనంలో చాలా దేవాలయాలు మరియు చెరువులు ఉంటాయి. చిత్రదుర్గం నాయకులు చాలా దేవాలయాలు కట్టించారు. భరమ సాగరం మరియు భీమ సముద్రం జలాశయాలు వీరు కట్టించినవే, తమ శౌర్య సాహసాలకు చిత్రదుర్గం నాయకులు ప్రసిద్ధులయ్యారు. ఈ వంశస్థుల గురించి సమృద్ధమైన జానపద సాహిత్యం ఉంది.*



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ముఖ్య సంవత్సరం (క్రీ.శ)**

1754-1779 - మదకరి నాయకుని పరిపాలన

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 మదకరి నాయకుని గురించి టిప్పణి రాయండి.

2 రోకలి (ఒనకె) ఓబవ్వను మనం ఇప్పటికీ గుర్తుంచుకుంటాం. ఎందుకు?

## యలహంక నాడప్రభువులు

❀ కెంపేగౌడ వంశస్థులుగా ప్రసిద్ధి చెందిన యలహంక నాడ ప్రభువులు ఆధునిక బెంగళూరు నిర్మాతలు. వీరు విజయనగర సామ్రాజ్య పాలెగార్లు. అనంతరం 16-18వ శతాబ్దాల కాలావధిలో బెంగళూరు జిల్లాలోని చాలా భాగాలు వీరు పరిపాలించారు. వీరి రాజధాని ప్రారంభంలో బెంగళూరు, తరువాత మాగడి.



చిత్రం 7.6 - ఒకటవ కెంపేగౌడ

**ఒకటవ కెంపేగౌడ:** ఒకటవ కెంపేగౌడ బెంగళూరు నగర స్థాపకుడిగా ప్రసిద్ధి చెందారు. ఇతను బెంగళూరులో కోట కట్టించి, అక్కడినుండి పరిపాలన నడిపారు. బెంగళూరులోని బసవనగుడి బసవణ్ణ దేవాలయం, హలసూరులోని సోమేశ్వర దేవాలయాల నిర్మాణం మరియు గవి గంగాధరేశ్వర దేవాలయ విస్తరణ వీరి సేవలవల్లే అయ్యాయి. బెంగళూరులోని ప్రముఖ నాలుగు చెరువులతోపాటు అనేక చెరువులను నిర్మించిన కీర్తి ఒకటవ కెంపేగౌడకు దక్కుతుంది.

> *ఒకటవ కెంపేగౌడ నిర్మించిన నాలుగు చెరువులేవనగా కెంపాంబుధి, ధర్మాంబుధి, హలసూరు మరియు సంపంగి.*

ఒకటవ కెంపేగౌడ అనేక ఛత్రాలు, అగ్రహారాలు కట్టించాడు. ధర్మప్రభువుగా పాలించిన ఇతనికి **''ప్రజావత్సల''** అను బిరుదు ఉంది.



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**రెండవ కెంపేగౌడ:** రెండవ కెంపేగౌడ ఒకటవ కెంపేగౌడ కుమారుడు. కెంపేగౌడ వంశస్థులు మాగడిని రాజధానిగా చేసుకొని పరిపాలన నిర్వహించారు. అందువల్ల ఈ సంతతి రాజులను మాగడి కెంపేగౌడలుగా పిలిచేవాడుక ఉంది. రెండవ కెంపేగౌడ బెంగళూరు నగర సరిహద్దులను గుర్తించి, నాలుగు కావలా గోపురాలను కట్టించాడు. ఇతని కాలంలో బెంగళూరు చేనేత పరిశ్రమ పెద్దకేంద్రంగా ఎదిగింది. వీరు దేవాలయాలు, చెరువులు నిర్మించి, పేరు గడించారు. అనంతరం యలహంక నాడ ప్రభువుల సంస్థానం మైసూరు సంస్థానంలో కలుపబడింది. ✤



చిత్రం 7.7 - కావలాగోపురం, బెంగళూరు

©KTBS Not to be republished

**ముఖ్యసంవత్సరాలు (క్రీ.శ)**

సుమారు 1510-1570 - ఒకటవ కెంపేగౌడ పాలన

సుమారు 1585-1633 - రెండవ కెంపేగౌడప పాలన

***మీకు తెలిసుండనీ***

*రెండవ కెంపేగౌడ ఉత్తరంలో - మేఖ్రి వృత్తం, దక్షిణంలో-లాల్‌బాగ్, తూర్పులో-అలసూరు మరియు పశ్చిమంలో- గవిగంగాధరేశ్వర దేవాలయం కావలా గోపురాలు కట్టించారు.గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి*

1. ఒకటవ కెంపేగౌడ గారి రెండు సాధనలు ఏవి?
2. రెండవ కెంపేగౌడ గురించి టిప్పణి రాయండి.

***కార్యాచరణం***

*బెంగళూరులో నాడ ప్రభువులు బెంగళూరు మరియు చుట్టుప్రక్కల చాలా చెరువులు నిర్మించారు, ప్రస్తుతం అనేక చెరువులు మాయమయ్యాయి వీటి పరిణామాలను చర్చించి ప్రభుత్వానికి పంపడానికి ఒక నివేదిక తయారు చేయండి.*

✤ ✤ ✤



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# పాఠం 8 కొడగు, కిత్తూరు, తుళునాడు, హైదరాబాద్-కర్నాటక

## పాఠం పరిచయం

కర్నాటకను పరిపాలించిన రాజ్య సామ్రాజ్యాల గొప్ప చరిత్ర యొక్క జ్ఞానం ఎంత ముఖ్యమో, అంతే ముఖ్యమైనది కర్నాటకలోని చిన్న చిన్న ప్రదేశాల చరిత్రల జ్ఞానం. ఎందుకనగా ప్రాంతీయ చరిత్ర సత్యపూర్ణం కావడంతోపాటు అది మొత్తం కర్నాటక చరిత్ర అర్థం చేసుకోవడానికి పూరకమైనది. ఈ దృష్టితో కొడగు, కిత్తూరు, తుళునాడు, హైదరాబాద్ - కర్నాటక చరిత్ర ముఖాలను ఈ పాఠంలో నిరూపించడమైనది.

## సామర్థ్యాలు

1 కొడగు చరిత్ర, స్మారకాలను పరిచయం చేసుకోవడం.

2 ఆంగ్లేయులకు వ్యతిరేకంగా కిత్తూరు రాణి చెన్నమ్మ మరియు ఆమె అనుచరుడు సంగొళ్ళి రాయణ్ణ చేసిన గట్టి పోరాటాలను అర్థం చేసుకోవడం.

3 తుళునాడు చరిత్ర, సంస్కృతి మరియు సేవలు అర్థం చేసుకోవడం.

4 హైదరాబాద్-కర్నాటక ప్రదేశంలో బ్రిటిషుల పాలకులు, నిజామ్ మరియు స్థానిక జమిన్దారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలను అర్థం చేసుకోవడం.

## కొడగు

❀ పశ్చిమ కనుమల కొండ తీరంలో కొడగు జిల్లా ఉంది. అక్కడి ఎక్కువమంది ప్రజలు మాట్లాడు భాషలు కొడవ మరియు అరె భాష.



చిత్రం 8.1 - తలకావేరి

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

కర్నాటక ప్రజల జీవనది కావేరి. తలకావేరి కావేరినది యొక్క ఉద్భవ స్థానం. తలకావేరిని లక్షలాది మంది ఆరాధిస్తారు. కొడగు అరణ్య సంపదతో కూడి, నాగరహొళె అను జాతీయ ఉద్యానవనం కల్గి ఉంది. కొడగును ముఖ్యంగా గంగులు, చోళులు, హొయ్సళులు పరిపాలించారు.

**హాలేరు రాశవంశం:** కొడగును పరిపాలించిన ముఖ్య రాజవంశమేదనగా హాలేరు రాజవంశం. 17వ శతాబ్దం ప్రారంభంలో దీనిని **వీరరాజు** స్థాపించాడు. అనంతరం **ముద్దురాజు** ముద్దు రాజకేరిని నిర్మించి, దానిని తన రాజధానిగా చేసుకున్నాడు. ముద్దురాజు కేరి (సాలు )యే మడికేరి అయింది.



చిత్రం 8.2 మడికేరిలోని కోట

కొడగును 18వ శతాబ్ద ఉత్తరార్థంలో హైదర్ ఆలి మరియు టిప్పు సుల్తాన్‌లు పరిపాలించారు. ఆ కొడగు రాజైన **వీరరాజు** టిప్పుసుల్తాన్‌కు బంధీ అయ్యాడు. టిప్పుసుల్తాన్ చేతినుండి తప్పించుకొన్న వీరరాజు, ఆంగ్లేయుల సహాయంతో కొడగును వశపరచుకున్నాడు. టిప్పుసుల్తాన్ మరణానంతరం ఆంగ్లేయులు మరియు కొడగు రాజులు స్నేహంతో మెలిగారు.

**కొడగు మరియు ఆంగ్లేయులు:** బలమైన ఆంగ్లేయులు కొడగును వశపరచుకున్నారు. (1834) కొడగు చివరి రాజైన **చిక్క వీర రాజేంద్రుడిని** దేశ బహిష్కారం చేసి కొడగును ఆంగ్లేయులే నేరుగా పరిపాలించారు. కొడగును విభజించి, కొడగులో భాగమైన అమరసుళ్యను కెనరా జిల్లాలో కలిపారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**అమర సుళ్య పోరాటం:** కెనరా జిల్లాలో రైతులపై వేస్తున్న పన్ను ఎక్కువగా ఉండటంవల్ల, అక్కడి రైతులు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా సశస్త్ర పోరాటం చేశారు. రైతులు ఆంగ్లేయులను కొడగు నుండి ఓడించడానికి సంకల్పం చేశారు. ఈ పోరాటాన్ని 1837 నాటి అమరసుళ్య పోరాటం అంటారు. ఉద్యమకారులు సుళ్య, పుత్తూరు, కాసరగోడు మరియు మంగళూరులను పదమూడు రోజులపాటు తమ వశంలో ఉంచుకున్నారు. అయితే ఆంగ్లేయులు ఈ ఉద్యమాన్ని అణచివేశారు. వారు ఉద్యమ కారులను జైలు శిక్షకు గురిచేశారు. పుట్ట బసప్ప కల్యాణస్వామి మరియు గుడ్డెమనె అప్పయ్య ఉద్యమ కారులలో ముఖ్య నాయకులు.

©KTBS Not to be republished



చిత్రం 8.3- గుడ్డెమనె అప్పయ్య గౌడగారి కంచు విగ్రహం, మడికేరి

**కొడగులో స్వాతంత్ర్య పోరాటం:** స్వాతంత్ర్య పోరాటంలో కొడగుకు సంబంధించిన స్వాతంత్ర్య ప్రియులు క్రియాశీలకంగా పాల్గొన్నారు. స్వాతంత్ర్యానంతరం కొడగు కొంతకాలం ప్రత్యేక రాజ్యంగా మిగిలింది. 1956లో కొడగు కర్నాటకలో విలీనమయింది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కొడగు యొక్క ఇద్దరు ప్రముఖులు:** కొడగు పేరును ప్రపంచానికి పరిచయం చేసిన వారిలో జనరల్ **కొడందెర మాదప్ప కార్యప్ప** గారు ప్రముఖుడు. ఆంగ్లేయుల కాలంలో వీరు భారతదేశ ప్రథమ భారతీయ జనరల్ అయ్యారు. స్వతంత్ర భారతదేశ భూసేన, నౌకాదళం మరియు వాయుదళాలకు మొదటి అధిపతి. తమ పరిపాలన, సాహసం, శౌర్యాలకు పేరుగాంచిన కార్యప్పగారికి **ఫీల్డ్‌మార్షల్** అను అత్యున్నత పదవినిచ్చారు.



చిత్రం 8.4 ఫీల్డ్‌మార్షల్ కె. ఎం. కార్యప్ప



చిత్రం 8.5 జనరల్ కె. ఎస్. తిమ్మయ్య

మరొక గొప్ప దేశభక్తుడు కొడగుకు సంబంధించిన జనరల్ **కొడందెర సుబ్బయ్య తిమ్మయ్య**. వీరు భారతదేశం మరియు పాకిస్తాన్ యుద్ధంలో భారతదేశ విజయానికి కారకులైనారు. ఈ ఇద్దరు వీరులు కొడగు ప్రముఖులు (మాణిక్యాలు)గా పేరు గడించారు. సైన్య శక్తితో గుర్తింపు పొందిన కొడగు క్రీడలు, సాహసాలు, జానపదం మరియు ప్రకృతి సౌందర్యాలకు ప్రసిద్ధి చెందింది. ✤

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 కావేరి నది ఉద్భవ స్థానాన్ని ఏమని పిలుస్తారు?

2 కొడగును పరిపాలించిన ముఖ్య రాజవంశం ఏది?

3 అమర సుళ్య పోరాటం ఎందుకు జరిగింది?

**కార్యాచరణం**

*ఫీల్డ్ మార్షల్ కార్యప్ప మరియు జనరల్ తిమ్మయ్య గార్ల జీవితం గురించిన వివరాలు సేకరించండి*

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## కిత్తూరు

❀ బెల్గాం జిల్లాలోని కిత్తూరు సుమారు రెండు శతాబ్దాల వెనుక ప్రభావశాలి రాజ్యంగా ఉండేది. వ్యాపార, వ్యవసాయాలకు ప్రసిద్ధమైనది.

**రాణి చెన్నమ్మ:** వీరవనిత కిత్తూరు రాణి చెన్నమ్మ రాజు మల్లసర్జ దేసాయిగారి చిన్న భార్య. మల్ల సర్జనుడూ అతని ఉత్తరాధికారియైన కుమారుడు మరణించారు. చెన్నమ్మ శివలింగ సర్జనున్ని దత్తు తీసుకొని రాజ్యం పాలించడం ప్రారంభించింది. ధారవాడ కలెక్టర్ థ్యాకరె దత్తు స్వీకారం చట్టబద్ధం కాదని కుంటిసాకులు చెప్పాడు. కిత్తూరు పరిపాలనను బ్రిటిష్ ప్రభుత్వమే వహించుకోవాలని థ్యాకరె శిఫారసు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న చెన్నమ్మ కోపంతో రగిలిపోయింది. ఆంగ్లేయుల దమననీతికి వ్యతిరేకంగా ప్రతిఘటించి, దేశ స్వాతంత్ర్యం కొరకు ఉద్యమించాలని నిర్ణయించింది. థ్యాకరె కూడా 500 మంది సైనికులతో కిత్తూరుపై దాడి చేశాడు. ఘోరమైన యుద్ధం జరిగింది.



చిత్రం 8.6 – వీరవనిత కిత్తూరు చెన్నమ్మ కంచు విగ్రహం

చెన్నమ్మ తన సైన్యంతో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పరాక్రమంతో పోరాడింది. బ్రిటిష్ సైన్యం దిక్కు లేకుండా పోయింది. థ్యాకరె తుపాకి గుండుకు అసువులు బాసాడు.

మరొక సారి బ్రిటిష్ సైన్యం కిత్తూరును ముట్టడించింది. కిత్తూరు సైన్యదళం చిన్నది ఉండి కేవలం ఆరువేలమంది సైనికులు ఉండిరి అయితే ఆంగ్లేయుల సైన్యదళం చాలా పెద్దది. మూడు రోజులు యుద్ధం జరిగింది. చెన్నమ్మ వైపు వారే కొందరు ఆమెకు మోసం చేశారు. కిత్తూరు సైన్యం పరాజయం చెంది, చెన్నమ్మ చెరసాల పాలైంది. ఆమెను ఆంగ్లేయులు బైలహొంగలలో చెరసాలలో పెట్టారు, ఐదు సంవత్సరాలు చెరసాలలో గడిపిన రాణి, స్వాతంత్ర్యం కొరకు పోరాడు ధీరులకు సందేశాలను పంపుతూ, ఆత్మవిశ్వాసం నింపుచుండేది.

బ్రిటిష్ బలాన్ని వ్యతిరేకించిన ప్రథమ భారతీయ నారి అను కీర్తి చెన్నమ్మకు దక్కుతుంది. ఆమె స్వాతంత్ర్య పోరాటపు వెండి చుక్కగా చెప్పుకుంటారు. ఆమె జ్ఞాపకార్థంగా జానపదాలు ఇప్పుడు కూడా పాడుకుంటున్నారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 8.7 సంగొళ్ళిరాయణ్ణ

**సంగొళ్ళి రాయణ్ణ:** సంగొళ్ళి రాయణ్ణ చెన్నమ్మకు నమ్మిన బంటు, సామాన్య ప్రజల మధ్య నుండి పుట్టుకొచ్చిన స్వాతంత్ర్య వీరుడు. చెన్నమ్మను ఆంగ్లేయులు బంధించిన తరువాతి కిత్తూరుకు నాయకత్వం వహించి సైన్యాన్ని కూడగట్టాడు. ఆంగ్లేయుల కార్యాలయాలను ధ్వంసం చేసి, ఖజానాలను లూటీ చేశాడు. గెరిల్లా యుద్ధంలో నిపుణుడైన రాయణ్ణ ఆంగ్లేయులకు సింహస్వప్నంగా మారాడు. ఆంగ్లేయులకు నేరుగా యుద్ధంలో రాయణ్ణను ఓడించడం సాధ్యంకాక కుటిలోపాయాలు చేశారు.

దన దాసోహానికి బలైన దేశద్రోహులు రాయణ్ణను మోసంతో బంధించారు. రాయణ్ణను, అతని ఆరుమంది సహచరులను ఉరితీశారు. చివరి దర్శనం చేసుకోవడానికి వచ్చిన రాయణ్ణ తల్లి కెంచవ్వకు అతడు అడ్డుపడి ఆశీర్వాదం తీసుకొని, నవ్వుతూనే ఉరిస్తంభం ఎక్కాడు. అతనితోపాటు సహచరులందరినీ నందగడలో సమాధి చేశారు. ఆ తరువాత రాయణ్ణ అనుచరులు తిరుగుబాటును కొనసాగించారు. ✤

*రాయణ్ణ సమాధిపైన అతని అనుచరుడు బిచ్చుగత్తి చెన్నబసప్ప మర్రిమొక్క నాటాడు. చాలా సంవత్సరాలు చెన్నబసప్ప భైరాగిగా అక్కడే ఉండేవాడు. ఆ మర్రిచెట్టు ఇప్పుడు కూడా ఉంది. రాయణ్ణ తరువాత అనేక మంది సాహస యువకులు కిత్తూరు తిరుగుబాటును కొనసాగించి, కిత్తూరు ప్రజల స్వాతంత్ర్య ప్రేమను చూపించారు.*

**ముఖ్యసంవత్సరాలు (క్రీ.శ.)**

1824 - కిత్తూరు చెన్నమ్మ

1829 - సంగొళ్ళి రాయణ్ణ

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 కిత్తూరు రాణి చెన్నమ్మ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఎందుకు ఉద్యమించింది?

2 సంగొళ్ళిరాయణ్ణ ఎవరు? అతని అంత్యం ఎలా అయింది?

***కార్యాచరణం***

*కిత్తూరు రాణి చెన్నమ్మకు సంబంధించిన జానపదాలను సేకరించండి.*



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## తుళునాడు

❋ ప్రాచీన కాలంలో కర్నాటక తీర (కోస్తా) ప్రాంతంలోని ఒక భాగాన్ని (ఎక్కువ తక్కువగా ఇప్పటి దక్షిణ కన్నడ మరియు ఉడుపి జిల్లాలు) తుళునాడు అని పిలిచేవారు. పురాణ సాహిత్యంలో ఈ ప్రదేశం పరశురాముని క్షేత్రం అనిపించుకొంది. ఇక్కడి బహుతేక ప్రజల భాష తుళు. కొంకణి మరియు బ్యారి భాషలు మాట్లాడేవారు కూడా చాలామంది తుళునాడులో ఉన్నారు.

చరిత్ర కాలంలో తుళునాడును కదంబులు, ఆళుపలు, హొయ్సళులు, విజయనగర మొదలగు రాజవంశస్థులు పాలిస్తూ వచ్చారు. తుళునాడులో ఆళుప వంశరాజులు సుధీర్ఘ కాలం పాలించారు. ఉద్యావర (ఉదయపురం), మంగళూరు (మంగళపురం), బారకూరు మొదలగునవి తుళురాజ్య రాజధానులు.

చౌట రాజవంశపు **అబ్బక్కరాణి** (16వ శతాబ్దం) పోర్చుగీసులకు వ్యతిరేకంగా పోరాటం చేసి, వారిని ఓడించింది.

**మతధర్మాలు:** తుళునాడు రాజులలో చాలామంది జైనులు ఇక్కడి బౌద్ధ, జైన, వీరశైవ, నాథ, ముస్లిం, క్రైస్తవ ఇలా అనేక మతస్థులు స్థిరపడ్డారు. నాగారాధన, భూతారాధన, తుళునాడుయొక్క రెండు ఆరాధనా మార్గాలు.

ద్వైతమత స్థాపకుడు మధ్వాచారులు తుళునాడుకు చెందినవారు. మంగళూరులోని కద్రిలోగల మంజునాథ దేవాలయం తుళునాడు ప్రాచీన దేవస్థానం.

- తుళునాడులో క్రైస్తవులు విద్యా సంస్థలు స్థాపించి, విద్యాక్షేత్రానికి తమ సేవలు చేశారు. వీరు మంగళూరులో ముద్రణాలయాన్ని స్థాపించారు. వీరే ఫర్డినాండ్ కిటెల్‌గారు రాసిన కన్నడ నిఘంటువును బాసెల్ మిషన్ ముద్రణాలయంలో ముద్రించబడినది. జర్మనీ నుంచి వచ్చిన మెన్నర్ తుళు నిఘంటువును రాశారు. ప్రారంభంలో తుళునాడులో క్రైస్తవ మత ప్రచారాన్ని విదేశీ పాద్రులు చేశారు. తరువాత ఈ కార్యాన్ని స్వదేశీయులు కొనసాగించారు. అనేక సుందర చర్చిలు తుళునాడులో ఉన్నాయి.
- ప్రాచీన కాలంనుండి కూడా అరబ్ దేశాలతో తుళునాడు వ్యాపార సంబంధాలు పెట్టుకుంది. దీని ఫలితంగా ఇక్కడ ముస్లిం మత ప్రచారానికి వచ్చింది. ముస్లిం ప్రార్థనలు చేయడానికి అక్కడ కూడ మసీదులు నిర్మించుకొన్నారు.

**శిల్పకళలు:** కద్రి మంజునాథ దేవస్థానంలో సుందరమైన **అవలోకితేశ్వరుని** బృహదాకార కంచు శిల్పం ఉంది. ఇది ఒక వేయి సంవత్సరాలంత పాతది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

మూడబిదిరెలోని వేయి స్తంభాల మండపం, కార్కళ, వేణూరు, ధర్మస్థళలో గల గొమ్మట మూర్తి జైన సంస్కృతికి సంకేతాలు.



చిత్రం 8.8 - అవలోకితేశ్వరుడు - మంగళూరు

ఇక్కడ ప్రసిద్ధ దేవుళ్ళైన కోటి చెన్నయగారి గరోడీలు కనబడుతాయి.



చిత్రం 8.9 - వేయిస్తంభాల మంటపం, మూడబిదిరె

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**జానపద కళలు :** కంబుళ (కంబళ), కోళిఅంక, చెన్నె మొదలగునవి తుళునాడు యొక్క కొన్ని జానపద ఆటలు. యక్షగానం, తాళమద్దళ ఇక్కడి ప్రసిద్ధ ప్రాచీన కళలు.

**బ్రిటిష్ పరిపాలన:** 19వశతాబ్దం ప్రారంభంనుండి కర్నాటకలోని తీర (క్రోస్తా) ప్రదేశాలలో ఆంగ్లేయులు పరిపాలించారు. అప్పట్లో తీర(కోస్తా) ప్రదేశాన్ని 'కెనరా' జిల్లా అనేవారు. తరువాత కెనరా జిల్లాను రెండు జిల్లాలుగా విభజించారు. అవి ఉత్తర భాగం "ఉత్తర కన్నడ" (నార్త్ కెనరా), దక్షిణ భాగం 'దక్షిణ కన్నడ' (సౌత్ కెనరా) జిల్లాలు.



చిత్రం 8.10 యక్షగాన వేషధారి

**స్వాతంత్ర్య సంగ్రామం:** తుళునాడు స్వాతంత్ర్య పోరాటకారులలో కార్నాడు సదాశివరావ్ మరియు అత్తావర యల్లప్ప అగ్రగణ్యులు.

- "దేశభక్తులు"గా పిలువబడిన కార్నాడు సదాశివరావ్ చేసిన హరిజన సేవ మరచిపోలేనిది. వీరు దళిత వర్గపు చాలామంది పిల్లలకు తమ ఇంట్లో భోజనం పెట్టేవారు. దేశం కొరకు తన సర్వస్వాన్ని త్యాగం చేసిన ఉజ్వల తార వీరు.
- అత్తావర యల్లప్ప నేతాజి సుభాష్ చంద్రబోస్ స్థాపించిన "ఆజాద్ హింద్ ప్రభుత్వం" మంత్రిమండళిలో మంత్రిగా పనిచేశారు. నేతాజిగారి ఆజాద్ హింద్ ఫౌజ్‌లో పదిహేను సంవత్సరాలపాటు వీరు సైన్యాధికారిగా పనిచేశారు.
- అంటరాని తనానికి వ్యతిరేకంగా ఉద్యమం, దళిత ఆడపిల్లల కొరకు విద్య మొదలగు దలితోద్ధార కార్యాలు చేసిన వారిలో కుద్మల్ రంగరావ్ ముందువరుసలో ఉండిరి. మహాత్మాగాంధీ మంగళూరుకు వచ్చినప్పుడు వారి కార్యాలను చూసి మెచ్చుకొన్నారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com





చిత్రం 8.11 కార్నాడు సదాశివరావ్, చిత్రం 8.12 అత్తావర యల్లప్ప, చిత్రం 8.13 కుద్మల్ రంగరావ్

**బ్యాంకింగ్ క్షేత్రం :** ఈ క్షేత్రంలో తుళునాడు దాఖలా స్థాపించింది. కెనరా, కార్పొరేషన్, సిండికేట్, కర్నాటక మరియు విజయా బ్యాంకులు స్వాతంత్ర్యానికి పూర్వం ఇక్కడ స్థాపించబడ్డాయి. దేశం పొడవునా విస్తరించిన ఈ ప్రసిద్ధ బ్యాంకుల వేలాది శాఖలు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు విశేష సేవలు చేశాయి. అవి లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాయి.

ఉత్తర మరియు దక్షిణ కన్నడ జిల్లాలు 1956లో కర్నాటకలో కలిసిపోయాయి. (దీనికి ముందు దక్షిణ కన్నడ జిల్లా మద్రాసు ఆధిపత్యంలో ఉండేది). దక్షిణ కన్నడ జిల్లాను విభజించబడి (1997), ఉడుపి జిల్లా అవతరించింది.

**కొత్తపదం**

గరోడి - ఆరాధనా కేంద్రం

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ).**

| | | |
|---|---|---|
| 7-14వ శతాబ్దం | - | ఆళుపల పరిపాలనా అవధి |
| 1801-1947 | - | ఆంగ్లేయుల పరిపాలన |

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 తుళునాడులో సుదీర్ఘకాలం పరిపాలించిన రాజవంశం ఏది?

2 ఉళ్ళాల అబ్బక్క రాణి ఎవరు?

3 ఫర్డినాండ్ కిటెల్ ఎవరు?

4 వేయి స్తంభాల మండపం ఎక్కడ ఉంది?

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

5 తుళునాడు ప్రసిద్ధ ప్రాచీన కళలు ఏవి?

6 కార్నాడు సదాశివరావ్ గారిని మనమెందుకు గుర్తుంచుకుంటాం?

7 కుద్మల్ రంగరావ్ గారు దళితోద్ధరణ కొరకు ఏ కార్యాలు చేపట్టారు?

8 తుళునాడులో స్థాపించబడిన భారతీయ ప్రముఖ బ్యాంకులు ఏవి?

***కార్యాచరణాలు***

*1 కుద్మల్ రంగరావ్ మరియు కార్నాడు సదాశివరావ్ గార్ల జీవిత చరిత్రలు చదవండి.*

2 భారతదేశ ఆర్థిక ప్రగతిలో కర్నాటక కోస్తాజిల్లాల పాత్ర గురించి చర్చాగోష్ఠి ఏర్పాటు చేసి, నివేదిక తయారు చేయండి.

## హైదరాబాద్ - కర్నాటక

**బేడ నాయకుల తిరుగుబాట్లు**

❋ విజయనగర సామ్రాజ్య పతనానంతరం హైదరాబాద్ - కర్నాటకలో బేడనాయక పాలెగార్ల ప్రాబల్యం ఉండేది. పోరాట కారులైన వీరు క్రీ.శ.1800 తరువాత ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరిపిన తిరుగుబాట్లు లెక్కింపులో ఉన్నాయి.

**కారణాలు:** స్థానిక జమీన్దారుల శోషణ. ఆంగ్లేయులు అమల్లోకి తెచ్చిన శస్త్రాస్త్ర చట్టం, అరణ్య చట్టం మరియు వారి కుటిలనీతి. ఇలాంటి కుటిల నీతివల్ల చీదరించుకున్న స్థానిక రాజులు, పాలెగార్లు మరియు సామాన్య ప్రజలు ప్రతిఘటనకు దిగారు. క్రీ.శ. 1800 తరువాత జరిగిన ఇరవై ఐదు కంటే ఎక్కువ తిరుగుబాట్లలో బేడలే ఎక్కువగా పాల్గొనడం మనం చూడవచ్చు. ఆంగ్లేయులను బయటికి (వారి స్వస్థళాలకు) పంపడం తిరుగుబాట్ల ఉద్దేశంగా ఉండేది.

**హలగలి బేడ నాయకుల తిరుగుబాటు**

*హలగలి అనునది బాగలకోట జిల్లా ముధోళ తాలూకాలోని ఒక గ్రామం. ఈ గ్రామం ఇప్పటికీ పైల్మానులకు ప్రసిద్ధ చెందింది. భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ఈ గ్రామం పేరుకెక్కింది. అక్కడి ఎక్కువ మంది ప్రజలు బేడనాయకులు. వారిలో వేటకొరకు మరియు ఆత్మరక్షణ కొరకు ఆయుధాల సేకరణ ఉండేది.*

1857 లో ఆంగ్లేయులు అమల్లోకి తెచ్చిన శాస్త్రాస్త్ర చట్టం ఆధారంగా భారతీయులు ప్రభుత్వ అనుమతి తీసుకొనే ఆయుధాలను ఉంచుకోవాలి. స్వతహాగా శూరులూ, ఆత్మాభిమానులూ అయిన బేడ నాయకులకు ఇది మ్రింగుడు పడలేదు. ఈ కారణం చేత ఘర్షణలు జరిగి, ఆంగ్లేయులు బేడ నాయకుల పైన దాడి చేశారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**జడగ, బాల, రామి** మొదలగు తిరుగుబాటు నాయకులు ధైర్యంగా పోరాటాలు చేశారు. ఆంగ్లేయుల దాడిలో అనేక మంది వీరులు మరణించారు. 290 మందిని చెరసాల పాలుచేసి, వారిలో 19 మందిని ఉరితీశారు. హలగలి బేడనాయకుల వీరగాథలు కర్నాటక స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయాయి.

**రామి :** హలగలి తిరుగుబాటులో ముగ్గురు బ్రిటిష్ సైనికులను తుపాకి గుండుకు బలిచేసిన రామి బేడర వీరమహిళ. ఈ తిరుగుబాటులో రామి వీరమరణం పొందింది.

*హలగలి బేడనాయకుల గురించి రాసిన జానపద కథల ప్రారంభం కింది విధంగాఉంది.*

*హలగలి బేడలు పులికంటే శూరులు*
*వెను తిరగకుండా నిలబడి పోరాడిన వీరులు*
*కులపెద్దరికం వెలిగించిన వీరులు //.*

**సింధూర లక్ష్మణుడు**

సింధూర లక్ష్మణుడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన ఒక మహావీరుడు.

*సాంగ్లి జిల్లా జత్ తాలూకా, సింధూర గ్రామంలోని బేడల సాబు మరియు నరసవ్వ అను దంపతులకు లక్ష్మణుడు జన్మించాడు. ఇతని సమాధి బీళగిలో ఉంది.*

సింధూర గ్రామం ఇనాందారుల (గౌడల) పాలనలో నలిగిపోయింది. అయితే లక్ష్మణుడు వారికి వ్యతిరేకంగా తిరగబడ్డాడు. లక్ష్మణుడు క్రమేణ ఆంగ్లేయులకు కూడా శత్రువయ్యాడు.

లక్ష్మణుడు ఆంగ్లేయుల ఖజానాలను, శ్రీమంతులను దోచుకొని ఆ డబ్బు పేదలకు పంచేవాడు. సమాజ ముఖంగా శోషితులకు సేవ చేసేవాడు. ఊరి చావడి ముందు లక్ష్మణున్ని పిలిపించి, దొంగతనం గురించి విచారణ జరిపినప్పుడు అతనికి అవమానమయింది. అక్కడినుండి అతడు పరారయ్యాడు. అతడు పోలీస్ అధికారిని చంపినందువల్ల, అతన్ని పట్టుకోవడానికి ఆంగ్లేయులు శతవిధాల ప్రయత్నించారు. అనంతరం అతనిని తుపాకితో కాల్చి చంపడమైంది. స్వాతంత్ర్యం కొరకు పోరాడిన విప్లవకారుడు సింధూర లక్ష్మణుడు చరిత్ర పుటలలో చిరస్మరణీయుడయ్యాడు.

**సురపురం నాయకులు**

యాదగిరి జిల్లాలోని సురపురం వీర బేడనాయకుల ప్రాంతం. సురపురం రాజు కృష్ణప్ప నాయకుడు చనిపోయాక, ఎనిమిది సంవత్సరాల వయస్సు గల వెంకటప్ప నాయకుడు ఉత్తరాధికారి అయ్యాడు. సురపురం సంస్థానాన్ని నిజామ్‌లు మరియు ఆంగ్లేయులు పంచుకోవడానికి ప్రయత్నించారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

రాజా వెంకటప్పనాయకుడు ఆంగ్ల విద్య చదివాడు. స్వాతంత్ర్య ప్రేమ అతనిలో పుట్టింది. ఆ సమయంలో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం (1857) కేక సురపురం తట్టింది. వెంకటప్ప నాయకుడు సంగ్రామంలో వెంటనే దుమికాడు.



చిత్రం 8.13 - సురపురం రాజా వెంకటప్పనాయకుడు

బ్రిటిష్ సైన్యం సురపురం కోటను ముట్టడించింది. భారీ పోరాటం జరిగింది. బ్రిటిష్ సైన్యంలోని రెండవ రోజు రణరంగంలో ఒక సీనియర్ అధికారి ప్రాణం పోయింది. ఆంగ్లేయుల ధైర్యం క్రుంగిపోయింది. వారు మోసంతోనైనా కోటను గెలవాలని నిర్ణయించుకున్నారు. నాయకుని ప్రముఖ అధికారి కోట యొక్క రహస్యమార్గాన్ని ఆంగ్లేయులకు తెలిపి, వారి విజయానికి సహాయ పడ్డాడు.

దీనితో తప్పించుకొన్న వెంకటప్పనాయకుడు ఎక్కువ సైన్యం సంగ్రహించు కోవడానికి హైదరాబాద్ నిజామ్ దగ్గరకు వెళ్ళాడు. అయితే నిజామ్ ప్రధానమంత్రి సాలార్ జంగ్ ఆంగ్లేయుల నుండి తనకేమైనా లాభం దొరుకుతుందని నిరీక్షించి, అతనిని ఆంగ్లేయులకు అప్పగించాడు. ఆంగ్లేయులు విచారణ జరిపి, వెంకటప్పనాయకునికి జీవిత ఖైది శిక్ష విధించారు. తరువాత నాటకీయంగా శిక్షను నాలుగు సంవత్సరాలకు తగ్గించారు. అయితే వెంకటప్ప నాయకున్ని ఆంగ్లేయులు మోసంతో కాల్చి చంపారు. ఆత్మహత్యగా కట్టుకథ అల్లి, దుష్ప్రచారం చేశారు. ఆ సమయంలో అతడు 24 సంవత్సరాల యువకుడు.

ఆంగ్లేయులు సురపురాన్ని హైదరాబాద్ నిజామ్‌కు కానుకగా ఇచ్చారు. ఇలా కలబురగి, బీదర్ మరియు రాయచూరు ప్రదేశాలు హైదరాబాద్ సంస్థానంలో కల్పబడ్డాయి.

## హైదరాబాద్ - కర్నాటక విమోచనా పోరాటం

హైదరాబాద్ - కర్నాటక విమోచనా పోరాటం దమన నీతి పరిపాలకులకు వ్యతిరేకంగా ప్రజలంతా ఒక్కటై తిరగబడ్డ ఉజ్వల చరిత్రకు నిదర్శనమయింది. అదే విధంగా మహా త్యాగాలు, బలిదానాలకు మరపురాని సాక్ష్యమయింది.

*మన దేశంలో మొదటి 562 చిన్న చిన్న రాజ్యాలు ఆంగ్లేయుల ఆధీనంలో ఉండేవి. ఈ రాజ్యాలలో హైదరాబాద్ ప్రముఖమైంది.*

**పోరాట నేపథ్యం:** హైదరాబాద్ సంస్థానంలో హిందువుల స్థితి అత్యంత దారుణంగా ఉండేది. సార్వజనికంగా వారు ధార్మిక ఆచరణలు చేయకూడదు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సంస్థానంలో విద్యా ప్రాబల్యం తగ్గించారు. ఇక్కడ అన్నీ ఉర్దూమయమై కన్నడ భాష మరియు సాహిత్యానికి పెద్ద లోటు ఏర్పడింది.

నిజామ్ **"కాలాగస్తి"** అను 53 కఠిణ నియమాలను అమల్లోకి తెచ్చి, ప్రజల మూలభూత స్వాతంత్ర్యానికి ఆటంకం ఏర్పడింది.

**పోరాట గతి:** పోరాట జనప్రియ నాయకుడు **స్వామి రమానంద తీర్థులు.** వీరు హైదరాబాద్ సంస్థానంలోని అన్నిచోట్ల సంచరించి, అహింసాత్మక సత్యాగ్రహ ఉద్యమం చేపట్టారు. పోరాటంలోని మరొక ప్రసిద్ధ నాయకుడు **హర్డేకర్ మంజప్ప** వీరు "కర్నాటక గాంధీ"గా ప్రసిద్ధులు. వీరు మద్యపానానికకి వ్యతిరేకంగా, అంటరాని తనం నివారణ మొదలగు సమాజముఖ కార్యక్రమాలు జనప్రియం చేశారు.



చిత్రం 8.15 - స్వామి రమానంద తీర్థులు



చిత్రం 8.16 - హర్డేకర్ మంజప్ప

**వందేమాతరం ఉద్యమం:** ఆ మధ్య కాలంలో వందేమాతరం పాడటాన్ని ప్రభుత్వం నిషేదించింది. దీనికి వ్యతిరేకంగా జరిగిన పోరాట ధీరనాయకులు **"రామచంద్రరావ్"**. వీరు వందేమాతరం రామచంద్రరావ్‌గా ప్రసిద్ధులు. వందేమాతరం పాడిన వందలాది మందిని బంధించారు.

*పోరాటంలో ఆర్య సమాజం పాత్ర ప్రముఖంగా ఉండేది. ముస్లిం మూలభూత వాదులు ఇత్తేహాద్ - ఉల్ - ముసల్మీన్ అను సంఘం ఏర్పరచారు. ఖాసిం రజని ఆ సంఘం ప్రముఖుడు సంఘం హింసాత్మక మార్గం పట్టింది.*

కాంగ్రెస్ సంస్థకు సంస్థానంలో నిషేధం ఉండేది. అది హైదరాబాద్ స్వతంత్ర భారతదేశ కూటమిలో చేరాలని నిజామ్‌ను ఒత్తిడి చేసింది. 1947 ఆగష్టు 15 న స్వతంత్ర భారతదేశ



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

జెండాను హైదరాబాదులో ఎగుర వేయాలని ప్రజలు దృఢ సంకల్పం చేపట్టారు. నిజాం ప్రభుత్వం ప్రజలపైన మరింత విరోధకం కల్గించింది.

ఈ సమయంలో **రజాకారులు** సంస్థానంలో విస్తారంగా చంపడం ప్రారంభించారు. వారికి నిజామ్ మద్ధతు ఉండేది. ఆ సమయంలో ఎక్కడెక్కడో ఒకేసారి వందేమాతరం వినబడేది.



చిత్రం 8.17 – శరణగౌడ ఇనాందార్

**శరణగౌడ ఇనాందార్:** హైదరాబాద్ విమోచనా సంగ్రామంలో భూగత కార్యాచరణాలను నిర్వహించినవారు బాలనాయకుడు శరణగౌడ ఇనాందార్. యువజట్లు రజాకారులపైన పిడుగులా వచ్చి పడ్డాయి. దీని పరిణామంగా అనేక గ్రామాలు రజాకారుల దౌర్జన్యం నుండి విముక్తిపొందాయి. విముక్తి చెందిన ప్రజలు అభిమానంతో శరణగౌడ ఇనాందార్‌ను 'సర్దార్'గా పిలిచారు.

రజాకారుల అతియైన ఇబ్బందులవల్ల లక్షలాది మంది ప్రజలు హైదరాబాద్ సంస్థానం వదిలి, ఇరుగుపొరుగు స్వతంత్ర భారతదేశానికి వలసవెళ్ళారు. వేలాది మంది యువకులు హైదరాబాద్ సరిహద్దు యుద్ధానికి శిబిరాలు స్థాపించి, రజాకార పుండలులకు వ్యతిరేకంగా నిశస్త్ర పోరాటం చేశారు.



చిత్రం 8.18 – సర్దార్ వల్లభాయ్ పటేల్

1947లో మనదేశం స్వాతంత్ర్యం పొందిననూ హైదరాబాద్ సంస్థానం ఇంకా భారతదేశంలో విలీనం కాలేదు. ఆ మధ్యలో రజాకారుల హింసాచారం నిరంతరంగా జరుగుతుండేది. చివరకు హైదరాబాద్ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ప్రభుత్వం అధికారమిచ్చింది. వీరి ఆదేశం మేరకు **1948 సెప్టెంబరు 17** న భారతీయ సైన్యం హైదరాబాద్‌కు ప్రవేశించింది. అనివార్యం లేక నిజామ్ శరణాగతుడయ్యాడు. తరువాత హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనమయింది.

*1951 లో హైదరాబాద్ ప్రాంతంలో ఎన్నికలు జరిగి, ప్రజలు తమ ప్రతినిధులను మొదటి సారి ఎన్నుకొన్నారు. అగ్రగణ్య ప్రజానాయకుడైన స్వామి రమానంద తీర్థులు గుల్బర్గా నియోజక వర్గం నుండి లోకసభకు ఎన్నికయ్యారు.*



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ముఖ్యసంవత్సరాలు (క్రీ.శ.)**

1857 - హలగలి గ్రామ బేడనాయకుల పైన ఆంగ్లేయుల దాడి, రామి అంత్యం.

1854-1858 - సురపురం రాజా వెంకటప్ప నాయకుని పోరాటం మరియు అంత్యం.

22-7-1922 - సింధూర లక్ష్మణున్ని ఆంగ్లేయులు తుపాకి గుండుతో కాల్చి చంపారు.

17-9-1948 - హైదరాబాద్ నిజామ్ శరణాగతి మరియు హైదరాబాద్ సంస్థానం భారతదేశ కుటమిలో విలీనం.

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 బేడనాయకులు తిరుగుబాటు చేయడానికి కారణాలేవి?

2 హలగలి బేడనాయకులు ఏ చట్టాన్ని వ్యతిరేకించారు?

3 రామి ఎవరు?

4 సింధూర లక్ష్మణుడు ఎవరు?

5 1857-58 నాటి ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో సురపురం వెంకటప్ప నాయకుని పాత్ర ఏమి?

6 'కాలాగప్తి' అనగానేమి?

7 స్వామి రమానంద తీర్థులు ఎవరు?

8 'కర్నాటక గాంధీ' అని ఎవరిని పిలుస్తారు?

9. 'వందేమాతరం' పోరాట ధీర నాయకుడెవరు?

10. హైదరాబాద్ విమోచనా పోరాటంలో శరణగౌడ ఇనాందార్ గారి పాత్ర ఏమి?

**కార్యాచరణాలు**

*1 బేడనాయకుల తిరుగుబాట్లకు సంబంధించిన జానపద కథలు మరియు పాటలు సేకరించిండి.*

*2 భారతదేశ ఏకీకరణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర అను విషయంలో ఒక చర్చాగోష్టిని ఏర్పరచి, నివేదిక తయారు చేయండి.*



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



| పాఠం 9 | కేంద్ర ప్రభుత్వం |
|---|---|

**పాఠం పరిచయం**

ఈ పాఠంలో కేంద్ర ప్రభుత్వ శాసనాంగం, కార్యాంగాల నిర్మాణం మరియు వ్యాప్తిని పరిచయం చేయడమైంది. అంతేకాకుండా పార్లమెంటు సభ్యుల అర్హతలు, కార్యాలు రాష్ట్రపతి అర్హతలు, కార్యాల గురించి తెలియజేయడమైంది. మంత్రి మండళి నిర్మాణం, కార్యాల గురించి వివరించడమైంది.

**సామర్థ్యాలు**

1 కేంద్ర ప్రభుత్వ నిర్మాణం, కార్యాల గురించి తెలుసుకోవడం.
2 శాసనాంగం, కార్యాంగాల నిర్మాణం మరియు వాటి అధికారాల గురించి విమర్శించడం.
3 లోకసభ, రాజ్యసభల నిర్మాణం మరియు కార్యవిధానాల గురించి తెలుసుకోవడం.
4 రాష్ట్రప్రతి, ప్రధానమంత్రుల అధికారాలు మరియు కార్యాల గురించి తెలుసుకోవడం.

©KTBS Not to be republished

❋ **భారత దేశ కూటమి:** భారతదేశం 28 రాష్ట్రాలు మరియు 7 కేంద్రపాలిత ప్రాంతాలను కూడిన ఒక కూటమి. కూటమి ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం అంటారు. ప్రభుత్వానికి మూడు భాగాలుంటాయి.

**శాసనాంగం** : శాసనం లేదా చట్టం చేయడం దీని ముఖ్య కార్యం. దీనికి తోడు ఇది కార్యాంగాలపైన పట్టు కల్గించు పనులను చేస్తుంది.

**కార్యాంగం** : ఇది శాసనాలను పరిపాలన ద్వారా కార్యరూపానికి తెస్తుంది.

**న్యాయాంగం** : న్యాయాంగం న్యాయ నిర్ణయం చేస్తుంది.

*న్యాయాంగం రాజ్యాంగం, చట్టాల గురించి స్పష్టత మరియు నిర్ణయాలివ్వడం. వ్యాజ్యాలను పరిష్కరించడం. (ఉదా : వ్యక్తి - వ్యక్తుల మధ్య, వ్యక్తి - ప్రభుత్వం మధ్య, ప్రభుత్వం - ప్రభుత్వాల మధ్య మొదలగునవి.)*

ఈ అంగాల (భాగాల) నిర్మాణం ఎలా అవుతుంది? వాటి అధికారాలు, కార్యాలు ఏవి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## కేంద్ర శాసనాంగం

కేంద్ర శాసనాంగాన్ని "పార్లమెంటు" అంటారు. భారత దేశ పార్లమెంటు రాష్ట్రపతి మరియు రెండు సభలతో కూడి ఉంటుంది. రెండు సభలనగా 'లోకసభ' మరియు 'రాజ్యసభ'. పార్లమెంటు తన సభలను న్యూఢిల్లీలో గల 'పార్లమెంట్ భవనం'లో జరుపుతుంది. అక్కడ పార్లమెంటు సభ్యులు చర్చలు జరిపి, మొత్తం భారతదేశానికి అన్వయమగు శాసనాలను రూపిస్తారు.

**లోకసభ:** లోకసభను పార్లమెంటు 'దిగువ సభ' అంటారు. లోకసభ సభ్యులను 18 సంవత్సరాలు నిండిన ప్రజలు నేరుగా ఎన్నుకుంటారు. లోకసభ సభ్యుల గరిష్ట సంఖ్య 552 మంది.

**లోకసభ సభ్యులు:** లోకసభ సభ్యుల అధికారావధి ఐదు సంవత్సరాలు. లోకసభ సభ్యులు కోరుకున్నన్ని సార్లు ఎన్నికలలో పోటీ చేయవచ్చు. ఐదు సంవత్సరాల అవధి ముగిసిన తరువాత లోకసభ రద్దు అవుతుంది.

**లోకసభ సభ్యుల అర్హతలు :** (1) లోకసభ సభ్యులయ్యేవారు భారతీయ పౌరులై ఉండాలి. (2)వారికి కనిష్టం 25సంవత్సరాల వయస్సు ఉండాలి. (3)న్యాయాలయం నుండి జైలు శిక్షకులోనై ఉండకూడదు. (4) వారు దివాళాకారులై ఉండరాదు, అనగా ఆర్థికంగా అన్నింటిని పోగొట్టుకున్నవారు కాకూడదు.

**లోక సభాధ్యక్షుడు:** లోకసభ సభ్యులు తమలో ఒకరిని లోకసభ అధ్యక్షులు (స్పీకర్)గా ఎన్నుకొంటారు. లోకసభాధ్యక్షుడికి అధికారాలు మరియు కర్తవ్యాలు కింది విధంగా ఉంటాయి. సభలో చర్చించాల్సిన విషయాలను తీర్మానించడం; సభలో క్రమ శిక్షణ, శాంతి మరియు సంయమనం కాపాడటం సరైన విధంగా చర్చలు జరపడం మరియు నిర్ణయాలు చేపట్టడం.

**రాజ్యసభ:** రాజ్యసభ పార్లమెంటు యొక్క 'ఎగువసభ'. రాజ్యసభ సభ్యుల గరిష్ట సంఖ్య 250 మంది. వీరు ప్రజలనుండి నేరుగా ఎన్నుకోబడరు. వారిలో 238 మంది సభ్యులను అన్ని రాష్ట్రాల శాసన సభ సభ్యులు ఎన్నుకొంటారు. మిగిలిన 12 మంది సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**రాజ్యసభ సభ్యులు:** రాజ్యసభకు సభ్యులు కావడానికి కనీసం 30 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి. రాజ్యసభ సభ్యుల అధికారావధి ఆరు సంవత్సరాలు. రాజ్యసభ సభాధ్యక్షుడుగా భారత దేశ ఉపరాష్ట్రపతి ఉంటారు.

**పార్లమెంటు సభ్యుల హక్కులు:** లోకసభ మరరియు రాజ్యసభ సభ్యులను యం.పి. (మెంబర్ ఆఫ్ పార్లమెంట్) అని పిలుస్తారు. వీరికి పార్లమెంటు లోపల వాక్ స్వాతంత్ర్యం ఉంటుంది. వీరు పార్లమెంటులో ఇచ్చే అభిప్రాయాలను ఏ న్యాయస్థానంలో కూడా ప్రశ్నించకూడదు.

**ప్రతిపక్ష నాయకుని పాత్ర మరియు కార్యాలు:** పాలనా ప్రభుత్వం తప్పులు చేస్తే వాటిని ఎత్తి చూపడం, ప్రభుత్వ నీతి నియమాలను పరామర్శించడం, ప్రభుత్వం, మంత్రిమండళి మరియు అధికారులను సతర్క (హెచ్చరింపు) చేయడం. ప్రతి పక్ష నాయకునికి గౌరవాన్విత స్థానముంది.

©KTBS Not to be republished

## పార్లమెంటు అధికారాలు మరియు కార్యాలు

పార్లమెంటు కొన్ని ముఖ్య అధికారాలు, కార్యాలు కింది విధంగా ఉంటాయి.

**1. శాసనీయ అధికారాలు:** పార్లమెంటు ముఖ్య కార్యం ఏదనగా శాసనాలు చేయడం. అవసరమైతే పార్లమెంట్ శాసనాలను తిద్దుపడిచేయవచ్చు. అంతేకాకుండా రద్దు చేయవచ్చు. ముఖ్యంగా కేంద్ర మంత్రి మండళి (ప్రధాన మంత్రితో కలుపుకొని) పైన నియంత్రణ పెట్టుకోవడం. ఒక వేళ వర్తనలు లేదా నియమాలు అసమాధానంగా ఉన్నచో మెజార్టి సభ్యుల (బహుఓట్లు)తో మంత్రిమండళిని రద్దు చేయడం కూడా పార్లమెంటు ప్రముఖ అధికారం.

**2. ఆర్థిక అధికారాలు:** ఆర్థిక బిల్లును మొదట లోకసభలో ప్రవేశపెట్టాలి. పార్లమెంటు సమ్మతి లేకుండా ప్రభుత్వం ఎటువంటి పన్నులు సంగ్రహించరాదు. మరియు డబ్బు ఖర్చు చేయరాదు. అనగా దేశ ఆర్థిక వ్యవస్థ పైన పార్లమెంటుకు పూర్తి నియంత్రణ ఉంటుంది.

**3. పరిపాలనా అధికారాలు:** పార్లమెంటులో సభ్యులు అడిగే ప్రశ్నలకు మంత్రులు బాధ్యతాయుతంగా జవాబివ్వాలి. సభ్యులు మంత్రుల కార్యనిర్వహణను గమనిస్తూ, వారు చేయు తప్పులు మరియు అధికార దురుపయోగాలను ఎత్తి చూపవచ్చు.

**4. రాజ్యాంగ సవరణ (తిద్దుపడి) అధికారాలు:** సామాన్యంగా పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేయు అధికారం కల్గి ఉంటుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




©KTBS Not to be republished

**కేంద్ర కార్యాంగం:** కేంద్ర కార్యాంగం రాష్ట్రపతి, ప్రధానమంత్రి మరియు వారి మంత్రిమండళితో కూడి ఉంటుంది.

**రాష్ట్రపతి** : భారత దేశ అత్యున్నత అధికారిని 'రాష్ట్రపతి' అంటారు. వీరు కేంద్ర ప్రభుత్వ ముఖ్యులు. వీరిని దేశ ప్రథమ పౌరుడు అంటారు. రాష్ట్రపతి అధికార నివాసాన్ని 'రాష్ట్రపతి భవనం' అంటారు. పార్లమెంటు రెండు సదనాల (సభల)కు ఎన్నుకోబడిన సభ్యులు మరియు అన్ని రాష్ట్రాల శాసన సభలకు ఎన్నుకోబడిన సభ్యులు రాష్ట్రపతిని ఎన్నుకొంటారు.

భారత దేశ రాష్ట్రపతి కావాలంటే వారికి కనీసం 35 సంవత్సరాల వయస్సు ఉండాలి. లోకసభ సభ్యులకు గల అర్హతలన్నీ కల్గి ఉండాలి. రాష్ట్రపతి అధికారావధి ఐదు సంవత్సరాలు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 9.1 - పార్లమెంటు భవనం, న్యూడిల్లీ

**అధికారాలు:** 1) రాష్ట్రపతి లోకసభలో మెజారిటి సభ్యుల మద్ధతు పొందిన పక్షం నాయకున్ని ప్రధాన మంత్రిగా నియమిస్తాడు. ప్రధానమంత్రి సలహామేరకు ఇతర మంత్రులను నియమిస్తారు. 2) ఏదైనా శుద్ధ (కరడు) శాసనం చట్టబద్దం కావడానికి రాష్ట్రపతి అనుమతి అవసరముంటుంది. 3) వీరు రక్షణా దళాల సైన్యాధిపతి కూడా యుద్ధం ప్రకటించు అధికారం కూడా వీరికుంది. 4) వీరికి ఉన్నత మరియు సర్వోన్నత న్యాయాలయాల న్యాయాధీశుల (న్యాయ మూర్తులు)ను నియమించు అధికారం కూడా ఉంటుంది. 5) నేరస్థులకు క్షమాభిక్ష మరియు శిక్షను ఖరారు చేయు అధికారం ఉంటుంది.



చిత్రం 9.2 - రాష్ట్రపతి భవనం, న్యూడిల్లీ

**ఉపరాష్ట్రపతి:** కేంద్ర పార్లమెంటులోని రెండు సభల సభ్యులు ఉపరాష్ట్రపతిని ఎన్నుకొంటారు. భారతదేశ ఉపరాష్ట్రపతి కావాలంటే వారికి కనీసం 35 సంవత్సరాల వయస్సు ఉండాలి మరియు రాష్ట్రపతి కావడానికి ఉండాల్సిన అర్హతలన్నీ కల్గి ఉండాలి. వీరి అధికారావధి ఐదు సంవత్సరాలు. వీరు రాజ్యసభ అధ్యక్షులుగా ఉంటారు. రాష్ట్రపతి గైరు హాజరయినప్పుడు వారి పనులు చూసుకుంటాడు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ప్రధానమంత్రి

**ప్రధానమంత్రిగారి మహత్వం:** పార్లమెంటు పద్ధతిలో ప్రధానమంత్రిగారి పాత్ర మహత్వమైనది. దేశ భద్రతను కాపాడటంలో వీరి బాధ్యత అపారమైనది ప్రధానమంత్రి-

1 లోకసభ నాయకుడై ఉంటాడు.

2 వీరికి శాఖల పంపకాల అధికారం ఉంటుంది.

3 ప్రభుత్వ ముఖ్యులై ఉంటాడు.

4 వీరికి మంత్రి మండళి పునర్నిర్మాణ అధికారం ఉంటుంది.

5 వీరికి వివిధ శాఖల మంత్రులను నియమించునట్లు రాష్ట్రపతికి శిఫారసు చేయు అధికారం ఉంటుంది.

6 వీరికి మంత్రులను పదవీచ్యుతులను చేయునట్లు రాష్ట్రపతికి శిఫారసు చేయు అధికారం ఉంటుంది.

**కేంద్ర మంత్రి మండళి నిర్మాణం:** రాష్ట్రపతి ఎన్నికలలో మెజారిటీ పొందిన పక్షం నాయకున్ని ప్రభుత్వం ఏర్పాటు చేయునట్లు ఆహ్వానించి, వారిని ప్రధానమంత్రిగా నియమిస్తాడు. తరువాత ప్రధానమంత్రి సలహామేరకు మిగిలిన మంత్రులను నియమిస్తాడు. ప్రధానమంత్రి మరియు మంత్రులు కలసి కేంద్ర మంత్రిమండళి (క్యాబినెట్) నిర్మాణమవుతుంది. ఈ విధంగా మంత్రిమండళి నిర్మాణమగు పద్ధతిని "రాజ్యాంగ పద్ధతి" (క్యాబినెట్ పద్ధతి) అంటారు.

మంత్రిగారు ఒక మంత్రి శాఖకు రాజకీయ ముఖ్యస్థుడుగా ఉంటాడు. మంత్రుల జవాబ్దారి కూడా క్యాబినెట్ పద్ధతి ప్రకారం అనగా తన శాఖ కార్యనిర్వహణకు మంత్రి వ్యక్తిగతంగా బాధ్యుడవుతాడు.

మంత్రుల శాఖలను ప్రధాన మంత్రి పంపకం చేస్తారు. ప్రధానమంత్రి కొన్ని సందర్భాలలో ఏదైనా మంత్రిని రాజీనామా అడగవచ్చు. ప్రధానమంత్రి రాజీనామా చేసినప్పుడు, వారి సహచర మంత్రి మండళి కూడా రద్దు అవుతుంది. మంత్రి మండళి లోకసభకు బద్ధకంగా ఉంటుంది. లోకసభ అవిశ్వాసం పెట్టి మెజారిటీ సాధిస్తే, మంత్రిమండళి రద్దు చేయబడుతుంది.✤

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**మీకు తెలిసుండనీ**

*1. న్యూడిల్లీలోని పార్లమెంట్ భవనం, రాష్ట్రపతి భవనం మొదలగు భవ్య కట్టడాలను ఆంగ్లేయుల పరిపాలనా కాలంలో నిర్మించారు. రాష్ట్రపతి భవనంలో 340 గదులుంటాయి. ఇది 1929లో పూర్తయింది.*

*2. పార్లమెంట్ సభ్యులు నెల వేతనం మరియు నియోజక వర్గ భత్యం పొందుతారు. వీటితోపాటు మొబైల్, స్థిరదూరవాణి, కార్యాలయ ఖర్చులు, రహదారి మైలేజ్ భత్యాలు, ఉచిత విద్యుత్, నీరు, స్థానిక (లోకల్ కాల్స్) దూరవాణి పిలుపులు మొదలగు సౌకర్యాలన్నీ ఒదిగించబడుతాయి.*

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 కేంద్ర ప్రభుత్వ మూడు అంగాలు ఏవి? వాటి కార్యాలేవి?

2 లోకసభ సభ్యుల అర్హతలు ఏవి?

3 రాజ్యాంగ సవరణ (తిద్దుపడి) చేయు అధికారం ఎవరికుంది?

4 భారతదేశ అత్యున్నత అధికారి ఎవరు?

5 ప్రధాన మంత్రిగారి మహత్వం ఏమి?

6 కేంద్ర మంత్రిమండళి ఎలా నిర్మాణమవుతుంది?

**చర్చించండి**

*1 లోకసభ సభ్యులు పరిణామ క్రమంగా కార్యం నిర్వంచునట్లు చేయడానికి మనమేమి చేయవచ్చు?*

**కార్యాచరణాలు**

*1 మీ నియోజక వర్గ లోకసభ సభ్యున్ని సందర్శించి, వారి కార్యాలు మరియు కర్తవ్యాల గురించి తెలుసుకోండి.*

*2 మీ పాఠశాలలో లోకసభ కార్యకలాపాల రెక్కి రూపాన్ని ప్రదర్శించండి.*

*3 భారతదేశ ప్రధాన మంత్రుల పట్టీ తయారు చేసి, పాఠశాలలో ప్రదర్శించండి.*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# భారత దేశ కూటమి

28 రాష్ట్రాలు మరియు 7 కేంద్ర పాలిత ప్రాంతాలు
రాజధానులు ఆవరణంలోపల ఇవ్వబడినవి

**రాష్ట్రాలు**

1. ఆంధ్రప్రదేశ్ (హైదరాబాద్)
2. అరుణాచల ప్రదేశ్ (ఇటానగర్)
3. అస్సాం (డిస్పూర్)
4. బీహార్ (పాట్నా)
5. గోవా (పణజి)
6. గుజరాత్ (గాంధీనగర్)
7. హర్యానా (చండీగడ్)
8. హిమాచల ప్రదేశ్ (శిమ్లా)
9. జమ్మూ మరియు కాశ్మీర్ (వేసవి కాలం - శ్రీనగర్ చలికాలం-జమ్ము)
10. కర్నాటక (బెంగళూరు)
11. కేరళ (తిరువనంతపురం)
12. మధ్యప్రదేశ్ (భోపాల్)
13. మహారాష్ట్ర (ముంబై)
14. మణిపూర్ (ఇంఫాలా)
15. మేఘాలయ (షిల్లాంగ్)
16. మిజోరాం (ఐజవల్)
17. నాగాల్యాండ్ (కోహిమ)
18. ఒడిశా (భువనేశ్వర్)
19. పంజాబ్ (చండీగడ్)
20. రాజస్థాన్ (జైపూర్)
21. సిక్కిం (గ్యాంగ్టక్)
22. తమిళనాడు (చెన్నై)
23. త్రిపుర (అగర్తల)
24. ఉత్తర ప్రదేశ్ (లక్నో)
25. పశ్చిమ బెంగాల్ (కోల్కత్తా)
26. ఛత్తీస్ గడ్ (రాయపూర్)
27. జార్ఖండ్ (రాంచి)
28. ఉత్తరాంచల్ (డెహరాడూన్)

**కేంద్రపాలిత ప్రాంతాలు**

1. అండమాన్ మరియు నికోబార్ ద్వీపాలు (పోర్ట్ బ్లేర్)
2. చండీగడ్ (చండీగడ్)
3. దాద్రా మరియు నగర హైవేలి (సిల్వాసా)
4. డామన్ మరియు డయ్యూ (డామన్)
5. డిల్లీ జాతీయ రాజధాని ప్రదేశం (డిల్లీ)
6. లక్షద్వీపాలు (కవరత్తి)
7. పుదుచేరి (పుదుచేరి)

**గమనించండి** : 1-2-1992నుండి 'ఢిల్లీ'ని ఢిల్లీ జాతీయ రాజధాని ప్రదేశం అని పిలువబడింది. దానికి ప్రత్యేక స్థానమానం కల్పించినమా, దానిని కేంద్రపాలిత ప్రాంతంగా కొనసాగించబడినది.

**భారత దేశ రాజధాని :** న్యూడిల్లీ. **దేశభూభాగం:** 32,87,263చ. కి.మీా. **జాతీయగీతం:** 'జనగణమన **జాతీయ పాట:** వందేమాతరం. **జాతీయ భాష:** హింది, **జాతీయ ప్రాణి:** పులి, **జాతీయ పక్షి:** నెమలి. **జాతీయ పుష్పం:** తామర రాజ్యాంగంలోని 8వ అనుసూచిలో చేర్చబడిన భాషలు 22.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 10 | రాష్ట్ర ప్రభుత్వం |
|---|---|

**పాఠం పరిచయం**

ఈ పాఠంలో రాష్ట్ర ప్రభుత్వ అంగాలైన శాసనాంగం, కార్యాంగం, న్యాయాంగాల పరిచయం ఉంది. వీటితో పాటు ద్విసభా పద్ధతి ఎగువసభ మరియు దిగువసభల మహత్వం నిరూపణ చేయడమైంది. శాసనసభ్యుల అర్హతలు, కార్యాలు మరియు ముఖ్యమంత్రి, గవర్నర్ అర్హతలు, కార్యాలు మరియు అధికారాల గురించి కూడా వివరించబడినవి.

**సామర్థ్యాలు**

1 రాష్ట్ర ప్రభుత్వ నిర్మాణం, కార్యాలు తెలుసుకోవడం.

2 రాష్ట్రప్రభుత్వ కార్యవ్యాప్తిని తెలుసుకోవడం.

3 రాజ్యసభ - విధాన పరిషత్ (శాసన మండళి), లోకసభ - శాసనసభ వీటిని పరస్పరం పోల్చి అర్థం చేసుకోవడం.

4 గవర్నర్ అర్హతలు, అధికారాలు మరియు ముఖ్యమంత్రి అధికారాలు, కర్తవ్యాలు తెలుసుకోవడం.

©KTBS
republished

**కింది చిత్రం చూడండి.**



చిత్రం 10.1 - శాసన సభ జంట సమావేశం



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

శాసన సభ మరియు విధాన (శాసనమండళి) పరిషత్‌లో శాసనాలను (చట్టాలను) చేస్తారు. **(శాసనాంగం)**



చిత్రం 10.2 - శాసనసౌధం, బెంగళూరు



చిత్రం 10.3 - కర్నాటక ఉన్నత న్యాయాలయం, బెంగళూరు

❋ రాష్ట్రాలలో రాష్ట్రప్రభుత్వాలుంటాయి. వీటి అధికార వ్యాప్తి తక్కువ అయిననూ వీటికి తమదే అయిన స్వయమాధికారం లేదా స్వయం ప్రతిపత్తి ఉంటుంది. రాష్ట్రాలు ముఖ్యంగా భాషల ఆధారంగా నిర్మాణమయ్యాయి. కర్నాటకలో కన్నడం రాష్ట్ర (అధికార) భాష.

మన రాజ్యాంగం రాష్ట్రాలన్నింటిలో ఏకరూప రాష్ట్ర పరిపాలనను రూపించింది. సామాన్యంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ మాదరిలాగానే కల్గి ఉంటుంది. (పుటసంఖ్య 79 చూడండి).



చిత్రం 10.4 - సువర్ణ సౌధం, బెలగావి



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## రాష్ట్ర శాసనాంగం

ప్రభుత్వం మూడు అంగా లేవనగా శాసనాంగం, కార్యాంగం, న్యాయాంగం. గవర్నర్ మరియు శాసన మండళి (రెండు సభలు) కలసి రాష్ట్ర శాసనాంగం అవుతుంది. శాసనాంగం రాష్ట్ర శాసనాలను చేస్తుంది.

భారత దేశ ఆరు రాష్ట్రాలలో మాత్రమే శాసనాంగం 'శాసనసభ' మరియు 'శాసనమండళి' (పరిషత్తు) అను రెండు సభలు ఉన్నాయి. ఇలా ఉంటే దానిని 'ద్విసభా పద్ధతి' అంటారు. మిగిలిన రాష్ట్రాలన్నింటిలో శాసనసభ మాత్రమే ఉంది. దీనిని 'ఏకసభా పద్ధతి' అంటారు. కర్నాటకలో ద్విసభాపద్ధతి ఉంది.

### శాసన సభ (దిగువ సభ)

**నిర్మాణం:** సార్వత్రిక ఎన్నికలలో గెలిచి వచ్చిన అభ్యర్థుల సభ. కర్నాటక శాసన సభలో మొత్తం 224 స్థానాలున్నాయి.

| |
|---|
| శాసన సభకు గవర్నర్ ఆంగ్లో - ఇండియన్ సామాజిక వర్గానికి చెందిన ఒకరిని సభ్యుడుగా నామినేట్ చేస్తారు. |

©KTBS Not to be republished

శాసన సభ సభ్యులు (ఎం.ఎల్.ఎ) తమలో ఒకరిని సభాధ్యక్షుడుగా (స్పీకర్) ఎన్ను కొంటారు. శాసనసభ అధికారావధి ఐదు సంవత్సరాలు. ఇది శాశ్వత సభ కాదు. శాసన సభ సభ్యుల అర్హతలు.

- భారతీయ పౌరుడై ఉండాలి.
- కనీసం 25 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి.
- ప్రభుత్వంలో ఏ లాభదాయక పదవి కల్గి ఉండరాదు.
- దివాళా చెంది ఉండకూడదు.

**శాసన సభ్యుల బాధ్యతలు:** తన నియోజక వర్గంలో పర్యటించి, ప్రజల సుఖ-దుఃఖాలలో పాల్గొని, సమస్యలకు పరిష్కారం కనుగొనడం వారి ముఖ్య బాధ్యత. ప్రజా సంక్షేమ ప్రణాళికలలో వారు విశేష శ్రద్ధ వహించాలి. తమ బాధ్యతలను నిర్వహించడానికి అనుకూలమగునట్లు, వారికి ప్రభుత్వం నెల వేతనం మరియు కొన్ని సౌకర్యాలు ఇచ్చింది. వారు కొన్ని హక్కులు మరియు రక్షణలు కల్గి ఉంటారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**శాసన సభ అధికారాలు మరియు కార్యాలు**

- వాస్తవానికి శాసన సభ రాష్ట్ర శాసనాంగం.
- ఆర్థిక విషయాలలో శాసనసభ నిర్ణయమే అంతిమ నిర్ణయం.
- ముఖ్యంగా మంత్రిమండళి (ముఖ్యమంత్రిని కలుపుకొని)పైన ప్రభుత్వం పైన నియంత్రణ పెట్టుకోవడం దాని కార్యం. మంత్రిమండళి కార్యాలు/నియమాలు అసమాధానకరంగా ఉంటే, అవిశ్వాసం పెట్టి మెజారిటీ సాధిస్తే మంత్రిమండళి రద్దు పరచబడుతుంది.
- శాసనసభ సభ్యులు రాష్ట్రపతి ఎన్నికలలో పాల్గొంటారు.

## శాసన మండళి (విధాన పరిషత్తు) (ఎగువసభ)

**నిర్మాణం:** శాసన మండళి సభ్యుల (ఎం.ఎల్.సి) సంఖ్య శాసనసభ మొత్తం సభ్యుల సంఖ్యకు $\frac{1}{3}$ కంటే ఎక్కువ కాకూడదు. కర్నాటక శాసనమండళి సభ్యుల బలం 75 మంది. కొంతమంది సభ్యులను గవర్నర్ నామినేట్ (నియమిస్తారు) చేస్తారు. మిగిలినవారిని శాసనసభ సభ్యులు, స్థానికసంస్థలు, నమోదు చేసుకొన్న గ్రాడ్యుయేట్లు(పదవీధరులు) మరియు ఉపాధ్యాయుల క్షేత్రాలనుండి ఎన్నుకొంటారు.

శాసనమండళి సభ్యుల అధికారావధి ఆరు సంవత్సరాలు. సభ్యునికి కనీసం 30 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి.

## రాష్ట్ర కార్యాంగం

రాష్ట్ర కార్యాంగం గవర్నర్, ముఖ్యమంత్రి మరియు వారి మంత్రి మండళితో కూడి ఉంటుంది. సామాన్యంగా దాని నిర్మాణం, కార్యాలు కేంద్ర కార్యాంగాన్ని పోలి ఉంటుంది. (పుట సంఖ్య 79 చూడండి).

## గవర్నర్

గవర్నర్ రాజ్యాంగ పరంగా మాత్రమే కార్యాంగ ముఖ్యస్తులు. కార్యాంగపు నిజమైన ముఖ్యస్తులు ముఖ్యమంత్రి. గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. గవర్నర్ అధికారావధి ఐదు సంవత్సరాలు.

**గవర్నర్ అర్హతలు:** • భారతీయ పౌరుడై ఉండాలి. • కనిష్టం 35 సంవత్స రాలు నిండి ఉండాలి. • పార్లమెంటు లేదా రాష్ట్రశాసనాంగ సభ్యులై ఉండరాదు.



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**గవర్నర్ అధికారాలు:** • గవర్నర్ ముఖ్యమంత్రిని నియమించి, వారి సలహామేరకు ఇతర మంత్రులను నియమిస్తాడు. • శాసన సభలు అంగీకరించిన విధేయకాలు (శాసనాలు) అమల్లోకి రావాలంటే గవర్నర్ సమ్మతి కావాలి, రాష్ట్రంలో రాజ్యాంగ పరవైఎన అస్థిత్వం ఏర్పడితే గవర్నర్ రాష్ట్రపతికి నివేదిక పంపి, రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయించవచ్చు.

• రాష్ట్రపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అమల్లో గల అవధిలో, గవర్నరే రాష్ట్ర పరిపాలనను వాస్తవంగా నడిపిస్తాడు.

## ముఖ్యమంత్రి

కేంద్రంలో ప్రధానమంత్రి ప్రభుత్వ ముఖ్యస్థుడు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రభుత్వ ముఖ్యస్థుడు. శాసనసభ ఎన్నికలలో మెజారిటీ సాధించిన పక్షం లేదా గుంపు నాయకున్ని ముఖ్యమంత్రిగా గవర్నర్ నియమిస్తాడు.

**ముఖ్యమంత్రి అధికారాలు, కర్తవ్యాలు :**

- ముఖ్యమంత్రి సలహా మేరకు గవర్నర్ మంత్రులను నియమిస్తాడు.
- ముఖ్యమంత్రి ఇతర మంత్రులకు శాఖలు కేటాయించు మరియు మార్పు చేయు అధికారం కల్గి ఉంటాడు.
- మంత్రులను పదవీచ్యుతులను చేయు అధికారం ముఖ్యమంత్రికి ఉంటుంది.
- కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య ఉత్తమ సంబంధాలు పెట్టుకొను దిశలో ముఖ్యమంత్రి ప్రముఖ పాత్రవహిస్తారు.

మొత్తానికి రాష్ట్ర ప్రగతి ముఖ్యమంత్రి నేతృత్వం కల్గిన మంత్రిమండళి ఉత్తమ పరిపాలనతో సాధ్యమవుతుంది.

***మీకు తెలిసుండనీ!***

*జమ్ము మరియు కాశ్మీర రాష్ట్రం భారతదేశ కూటమిలో ఉన్ననూ, దానికి తనదే అయిన 'ఆంతరిక రాజ్యాంగం' ఉంది.*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 ద్విసభా పద్ధతి అనగానేమి?

2 ప్రజాప్రతినిధులు గల రాష్ట్ర శాసన సభ ఏది?

3 ఉపాధ్యాయ ప్రతినిధులు ఏ సభ సభ్యులు?

4 మీ నియోజక వర్గ శాసనసభ్యుడెవరు?

5 మీ జిల్లా పర్యవేక్షణా మంత్రి ఎవరు?

6 ఏవైనా మూడు గవర్నర్ అధికారాలు రాయండి.

7 ముఖ్యమంత్రిగారి ముఖ్య అధికారాలు, కర్తవ్యాలు ఏవి?

8 శాసనసభ సభ్యుల కర్తవ్యాలు చెప్పండి.

**కార్యాచరణాలు**

*1 శాసనసభ మరియు శాసనమండళి కార్యకలాపాలను మీ పెద్దలతో వెళ్ళి చూడండి. లేదా దూరదర్శన్‌లో వీక్షించండి.*

*2 తరగతిలో పాఠశాల మంత్రిమండళిని ఉపాధ్యాయుల మార్గదర్శనంలో నిర్మించండి.*

*3 మీ నియోజక వర్గ శాసన సభ్యున్ని సందర్శించి, వారి కర్తవ్యాల గురించి తెలుసుకోండి.*

*4 కర్నాటక ముఖ్యమంత్రుల పట్టీ తయారుచేసి, పాఠశాలలో ప్రదర్శించండి.*

*మీరు శ్రద్ధ కలిగిన వారైనప్పుడు ఏమి కావాలన్నా సాధించుకోగలవారవుతారు.*

*- స్వామి వివేకానందుడు*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 11 | మన న్యాయాంగం |
|---|---|

**పాఠం పరిచయం**

ఈ పాఠం చట్టాలు, న్యాయాంగ వ్యవస్థల గురించినది. పాఠంలో సర్వోన్నత న్యాయ మూర్తులు మరియు ఉన్నత న్యాయమూర్తుల అర్హతలు, కార్యాలు మరియు అధీన న్యాయాలయాలు, లోక అదాలత్‌ల కార్యాలను వివరించడమైంది.

**సామర్థ్యాలు**

1 చట్టాలు, న్యాయాంగాలు రాష్ట్రపరిపాలనలో నిర్వహించు పాత్రను ప్రశంసించగలరు.

2 న్యాయాంగం శాసనాంగం మరియు కార్యాంగాల నియంత్రణకు లోనుకాకుండా పక్షపాతం లేకుండా కార్యం నిర్వహిస్తుందని తెలుసుకోగలరు.

3 భారత దేశ న్యాయాంగ వ్యవస్థ గురించి మెచ్చుకోగలరు.

4 లోక్ అదాలత్‌ల గురించి ఎక్కువ వివరాలు సేకరించగలరు.

©KTBS Not to be republished

❀ చట్టాలకు తగినట్లు న్యాయనిర్ణయాలు ఇచ్చే ప్రత్యేక వ్యవస్థను న్యాయాంగ వ్యవస్థ అంటారు. చట్టాలు మరియు న్యాయాంగాలు రెండూ రాష్ట్ర పరిపాలనా వ్యవస్థలో చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తాయి.

- *ఒకటిగా కలిసి నివసించునప్పు ప్రజలు కొట్లాడు కోవడం సాధారణమే. ఇద్దరి మధ్య పరిష్కారం కాకపోతే మూడవ వాడు దానిని విని, నిర్ణయించవచ్చు.*

- *న్యాయ నిర్ణయం చేయడానికి చట్టాలు రాయబడినాయి. వ్యక్తి యొక్క బాహ్య నడవడికలను నియంత్రించు నియమాలే చట్టాలు. చట్టాలు నేరాలు మరియు నేరస్థులను నియంత్రిస్తాయి. అవి సమాజంలో శాంతి, క్రమశిక్షణ మరియు వ్యవస్థలను కాపాడుకొని వస్తున్నాయి. వాటికి తోడు పౌరుల హక్కులకు రక్షణనిస్తున్నాయి.*

**న్యాయాలయాల కార్యాలు:** న్యాయాలయాలు శాసనాంగం రూపించిన చట్టాల అర్థం, వివరణలు ఇస్తాయి. అవి వ్యక్తుల మధ్య మరియు వ్యక్తి - ప్రభుత్వాల మధ్య వివాదాలలో తీర్పునిస్తాయి. పౌరుల ప్రాణం, ఆస్తులు, మర్యాద మరియు హక్కులను కాపాడు బహు ముఖ్యమైన కార్యాలను న్యాయాలయాలు చేస్తాయి. న్యాయాలయాలు శాసనాంగమే కాకుండా కార్యాంగాల నియంత్రణకు లోబడవు. అవి పక్షపాతం లేకుండా, స్వతంత్రంగా కార్యాలు నిర్వహిస్తాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## సర్వోన్నత న్యాయాలయం

మన రాజ్యాంగం దేశ ఐక్యతను కాపాడు దృష్టితో, దేశం మొత్తానికి అన్వయించు న్యాయాంగ పద్ధతిని అలవరిచినది. దేశ అత్యున్నత న్యాయాలయమే సర్వోన్నత న్యాయాలయం (సుప్రీమ్ కోర్టు). ఇందులో ముఖ్య న్యాయమూర్తి మరియు ఇతర 25మంది న్యాయమూర్తులు ఉంటారు. వీరిని రాష్ట్రపతి నియమిస్తాడు. సర్వోన్నత న్యాయాలయం కొత్త ఢిల్లీలో ఉంది.



చిత్రం 11.1 - సర్వోన్నత న్యాయాలయ, కొత్త ఢిల్లీ

© KTBS Not to be republished

### సర్వోన్నత న్యాయాలయపు న్యాయమూర్తుల అర్హతలు

- ఏదైనా హైకోర్టులో కనీసం ఐదు సంవత్సరాల పాటు న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలి. లేదా
- కనీసం పది సంవత్సరాలపాటు హైకోర్టులో న్యాయవాదిగా పనిచేసి ఉండాలి. లేదా
- రాష్ట్రపతి అభిప్రాయంలో ప్రసిద్ధ న్యాయశాస్త్రజ్ఞుడు అయి ఉండాలి. న్యాయ మూర్తుల నివృత్తి వయోమితి 65 సంవత్సరాలు.

### సర్వోన్నత న్యాయాలయ కార్యాలు

- కేంద్రం, రాష్ట్రం మరియు రాష్ట్రంలోపలి వివాదాలను పరిష్కరించడం.
- పౌరుల మూలభూత (ప్రాథమిక) హక్కులను రక్షించడానికి వివిధ రిట్ ఆజ్ఞలను (సుగ్రీవాజ్ఞ) విడుదల చేయడం.
- రాజ్యాంగ అర్థం - వివరణలు ఇవ్వడం.
- రాష్ట్రపతి సర్వోన్నత న్యాయాలయ సలహాలు, అభిప్రాయాలు అడిగినప్పుడు వాటిని ఇవ్వడం.
- అవసరమైన నియమాలను రచించడం.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## ఉన్నత న్యాయాలయం

రాష్ట్రస్థాయిలో గల అత్యున్నత న్యాయాలయమే ఉన్నత న్యాయాలయం. కర్నాటక రాష్ట్ర ఉన్నత న్యాయాలయం (హైకోర్టు) బెంగళూరు మహానగరంలో ఉంది. ఉన్నత న్యాయాలయం ముఖ్య న్యాయమూర్తి మరియు ఇతర న్యాయమూర్తులను కూడి ఉంటుంది. మన దేశంలో మొత్తం 24 ఉన్నత న్యాయాలయాలు ఉన్నాయి.



*చిత్రం 11.2 - కర్నాటక ఉన్నత న్యాయాలయం, బెంగళూరు*

**ఉన్నత న్యాయాలయ న్యాయమూర్తుల అర్హతలు:**

• భారతీయ పౌరుడై ఉండాలి. • కనీసం పది సంవత్సరాలపాటు న్యాయాంగంలో సేవ చేసి ఉండాలి. లేదా • పది సంవత్సరాలపాటు హైకోర్టులో న్యాయవాదిగా సేవ చేసి ఉండాలి.

రాష్ట్రపతి ఒక రాష్ట్ర ముఖ్య న్యాయమూర్తిని నియమించునప్పుడు సర్వోన్నత న్యాయాలయ ముఖ్య న్యాయమూర్తి మరియు గవర్నర్‌తో సమాలోచన జరిపి నియమిస్తాడు. ఉన్నత న్యాయాలయ న్యాయమూర్తుల నివృత్తి వయోమితి 62 సంవత్సరాలు. ఉన్నత న్యాయాలయంలో ఇంగ్లీష్ లేదా స్థానిక భాషలను ఉపయోగించవచ్చు.

**ఉన్నత న్యాయాలయ కార్యాలు :**

• పౌరుల మూలభూత (ప్రాథమిక) హక్కులను రక్షించడానికి వివిధ రిట్ ఆజ్ఞలను విడుదల చేయడం. • ఆధీన న్యాయాలయాల కార్యాల పర్యవేక్షణ చేయడం మరియు వాటి కార్య నిర్వహణ చేయడం.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**వివిధ స్థాయిలలోగల న్యాయాలయాలు**

| | | |
|---|---|---|
| సర్వోన్నత న్యాయాలయం | ..... | దేశ స్థాయిలో (కొత్త ఢిల్లీ) |
| ఉన్నత న్యాయాలయాలు | ..... | రాష్ట్ర స్థాయిలో |
| అధీన న్యాయాలయాలు | ..... | జిల్లా న్యాయాలయం, మేజిస్ట్రేట్ న్యాయాలయం, జూనియర్ మేజిస్ట్రేట్ న్యాయాలయం, లోక్ అదాలత్‌లు |

## అధీన న్యాయాలయాలు

సర్వోన్నత న్యాయాలయం మరియు ఉన్నత న్యాయాలయాలే కాకుండా, భారతదేశ న్యాయాంగ వ్యవస్థ ఆధీనంలో అనేక అధీన న్యాయాలయాలు ఉంటాయి. సర్వోన్నత న్యాయాలయ ఆధీనంలో ఉన్నత న్యాయాలయాలుంటాయి. అదే విధంగా ఉన్నత న్యాయాలయాల ఆధీనంలో జిల్లా, తాలూకా మరియు నగర న్యాయాలయాలు ఉంటాయి.

**అధీన న్యాయాలయాలు రెండు రకాలు** : పౌర వ్యవహార (సివిల్) న్యాయాలయాలు మరియు నేర (క్రిమినల్) న్యాయాలయాలు. సివిల్ న్యాయాలయం డబ్బు, ఆస్తులు, వ్యవహారాలు మరియు ఒప్పందాలకు సంబంధించిన వివాదాల గురించి విచారణ జరిపి తీర్పులిస్తాయి. క్రిమినల్ (నేర) న్యాయాలయాలు హత్యలు, దొంగతనాలు, దోపిడీలు మొదలైన వివాదాల గురించి విచారణలు జరిపి తీర్పులిస్తాయి.

కొన్ని సందర్భాలలో అధీన న్యాయాలయాలు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఉన్నత న్యాయాలయానికి అప్పీలు (మనవి) చేసుకోవచ్చు. అలాగే ఉన్నత న్యాయాలయ తీర్పుకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయాలయంలో అప్పీలు చేయు అవకాశం ఉంటుంది.

## లోక్ అదాలత్ (జనతా న్యాయాలయం)

తక్కువ ఖర్చుతో త్వరగా మరియు పొందుకోవడం రాజీద్వారా వ్యాజ్యాలను తీర్మానించడానికి ప్రభుత్వం వేర్వేరు వ్యవస్థలు రూపించింది. ఇలాంటి ఒక వ్యవస్థే లోక్ అదాలత్ (జనతా న్యాయాలయం).

లోక్ అదాలత్‌లను రాష్ట్రం లేదా జిల్లాస్థాయి అధికారులు అనుకూలమైన స్థళాలలో అప్పుడప్పుడు వ్యవస్థ చేస్తారు. ఇరువర్గాల వారు పరస్పర ఒప్పుకోవడం వల్ల రాజీ చేసుకోవడానికి ఇష్టపడితే అలాంటి దావాలను లోక్ అదాలత్ స్వీకరిస్తుంది. దాని తీర్పు న్యాయాలయ తీర్పుకు సమానంగా పరిగణించి, జారీజేస్తుంది. లోక్ అదాలత్ తీర్పు చివరిదై, దీనికి ఇరువర్గాల వారు బద్ధులవుతారు. ఇందువల్ల తరువాతి ఖర్చులు, నష్టాలు మరియు నిదానం తప్పుతుంది. తీర్పుకు వ్యతిరేకంగా ఏ న్యాయాలయానికి అప్పీలు చేయకూడదు. ఒక వేళ ప్రాణ చెదిరింపు చేసి, ఒత్తిడితో రాజీ చేసినట్లయితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి, దావా వేయవచ్చు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇప్పటివరకు లోక్ అదాలత్‌లు అనేక ప్రకరణలు పరిష్కరించాయి. సదుపయోగం అయితే లోక్ అదాలత్‌లు చాలా ఉపయోగకర న్యాయాలయాలు కావడానికి అవకాశముంది.

**కొత్త పదాలు :** వ్యాజ్యం - తగువులాటలు, కలహాలు. నమోదు - దాఖలు

**మీకు తెలిసుండనీ**

*1 రాష్ట్రపతి అధికారావధిలో వారిని దస్తగిరి చేయకూడదు. వారికి వ్యతిరేకంగా క్రిమినల్ దావా వేయరాదు మరియు తమ అధికారాలు ఉపయోగించి నిర్వహించిన ఏ కార్యాన్ని, ఏ న్యాయాలయంలో కూడా ప్రశ్నించరాదు.*

*2 సార్వజనికి హితాసక్తి దావాలు (ప్రజాప్రయోజన వ్యాజ్యాలు) ప్రభుత్వ శాఖలో, సార్వజనిక ప్రాధికారాలలో చట్టాలను అతిక్రమించినచో లేదా దబాయించడం, అన్యాయం మరియు శోషణలాంటి కృత్యాలు చేస్తే, వీటినుండి ఇబ్బందిపడిన ఎవరైనా సరే నేరుగా న్యాయాలయానికి ఫిర్యాదు పత్రం రాయవచ్చు. ఆ పత్రాన్ని రిట్ అర్జీగా పరిగణించి, న్యాయాలయం శుల్కం లేకుండా, న్యాయాలయం ఫిర్యాదును విచారణ చేస్తుంది.*

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి.**

1 న్యాయాంగ ముఖ్య కార్యాలేవి?
2 దేశ స్థాయిలో గల అత్యున్నత న్యాయాలయం ఏది?
3 ఉన్నత న్యాయాలయం న్యాయమూర్తి కావడానికి ఉండవలసిన అర్హతలేవి?
4 సర్వోన్నత న్యాయాలయం కార్యాలేవి?

***చర్చించండి***

*1 న్యాయ నిర్ణయాలు నిదానం కావడాన్ని అరికట్టడం ఎలా?*
*2 న్యాయాలయాలకు మరిన్ని అధికారాలు ఇవ్వాలా? వద్దా?*

***కార్యాచరణాలు***

*1 మీ పాఠశాలలో 'చట్ట చైతన్యం సహాయం' కార్యక్రమం ఏర్పాటు చేయండి.*
*2 స్థానిక న్యాయవాదులను పాఠశాలకు పిలిపించి, చట్టాల గురించి వివరంగా తెలుసుకోండి.*
*3 పాఠశాలలో న్యాయాలయ రెక్కి దృశ్యం ప్రదర్శించండి.*
*4 మీకు సమీపంలోని న్యాయాలయాన్ని సందర్శించి, వాద వివాదాలను వినండి.*
*5 "నేను సర్వోన్నత న్యాయాలయం ముఖ్య న్యాయమూర్తి అయితే" ఈ విషయం గురించి విద్యార్థులు ఒక రెండు నిమిషాలు భాషణ చేయండి.*

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 12 | జాతీయ సమైక్యత |
|---|---|

## పాఠం పరిచయం

ప్రాచీన కాలంనుండి కూడా భారతదేశంలో ఎక్కువగా దేశప్రేమ భావనలు కనబడ్డాయి. మన పరంపరాగత జాతీయ మనోభావాలు, స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో రగిలిన అధిక జాతీయాలను పునాదిగా పెట్టుకొని, ఒక కొత్త ప్రాంతం నిర్మించే దశలో మనం పిల్లలు పెద్దలను దేశ ప్రేమవైపు తీసుకెళ్ళాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో జాతీయ సమైక్యత, వైవిధ్యం మరియు ఐక్యత యొక్క వివిధ ముఖాలు మరియు ఐక్యతకు సవాలొడ్డు భంగం కల్గించే అంశాలను ఈ పాఠంలో నిరూపించడమైంది.

## సామర్థ్యాలు

1 జాతీయ సమైక్యత అనునది జాతీయ ఐక్యతను మరియు దేశ ఐక్యతలో కలిసిన వారు అను భావనలు ప్రతినిధించు పరికల్పన అని తెలుసుకోవడం.

2 జాతీయ సమైక్యతా మహత్వాన్ని తెలుసుకోవడం.

3 మతధర్మం, భాషలు, లింగం మొదలైన బేధాలను ప్రక్కకు నెట్టి, ప్రజా హృదయాలను ఒకటి చేయు ప్రయత్నమే 'జాతీయ సమైక్యత' లో ఉందని తెలుసుకోగలరు.

4 జాతీయ సమైక్యతకు సవాలొడ్డు కులం, మతతత్వం, ప్రాంతీయతత్వం గుర్తించి తెలుసుకోగలరు.

©KTBS Not to be republished

**జాతీయ సమైక్యత అర్థం:** జాతీయ సమైక్యత అనగా ఒకరు మరొకరి గురించి లేదా ఒక కులంవారు మరొక కులంవారి గురించి ద్వేషం, అసూయ మరియు పూర్వాగ్రహ పీడితులు కాకూడదు. దీనికి బదులుగా ఒకరు మరొకరిని గౌరవించడం మరియు పరస్పరం సౌహార్దతతో జీవించడం. అందరూ ఒకే దేశం అను కుటుంబ సమాన సభ్యులు అను భావన కల్గడం.

## వైవిధ్యం

భారతీయ భిన్నత్వం నైసర్గిక వైవిధ్యం, జీవవైవిధ్యం మరియు జనజీవన వైవిధ్యంలో ప్రకటించబడినది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

• **నైసర్గిక వైవిధ్యం:** భారతదేశంలో చాలా ఎత్తైన పర్వత శ్రేణులు, చాలా పొడవైన నదులు మరియు విశాలమైన మైదానాలున్నాయి. అదే విధంగా అత్యంత చల్లటి మరియు ఉష్ణ ప్రదేశాలున్నాయి. వెచ్చటి ఎడారులు కూడా ఉన్నాయి. దట్టమైన అడవులు, చల్లటి సరోవరాలు, దుమికే జలపాతాలు, మనసు దోచే తీర(కోస్తా) ప్రాంతాలు, వందలాది చిన్న చిన్న ద్వీపాలు మొదలగునవి మనకు ప్రకృతి ప్రసాదించిన కానుకలు.



చిత్రం 12.1 - నైసర్గిక వైవిధ్యం

• **జీవ వైవిధ్యం:** భారత దేశ జీవ వైవిధ్యం అపారమైనది. ప్రపంచంలో ఇంతటి జీవ వైవిధ్య దేశాలు కొన్ని మాత్రమే ఉంటాయి.

*ఇప్పటివరకు 47,000 కంటే ఎక్కువ సస్యవర్గాలను గుర్తించి, వర్ణించడమైనది. దేశంలో సుమారు 90,000 రకాల వైవిధ్యమయ ప్రాణులున్నాయి. వాటిలో 1,232 రకాల పక్షులు మరియు 2,546 రకాల చేపలు ఉన్నాయి. వర్ణమయ పక్షి జాతులు భారతదేశ అమూల్యమైన ఆస్తి.*

• **జన వైవిధ్యం:** విశాలమైన భారతదేశంలో వివిధ రకాల సామాజిక వర్గాలకు చెందిన ప్రజలున్నారు. వారి రూపం, శరీర రూపం, భాష, వేషభూషణాలు, ఆహారం, రీతినీతి, ఆచార విచారాలు, మతధర్మాలు రకరకాలుగా ఉంటాయి. మన జన జీవన సొగసును కండ్లనిండా చూసి, అనుభవించడానికి భారతదేశమంతటా తిరిగి రావాలి.



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




చిత్రం 12.2 - జన వైవిధ్యం - మనమంతా భారతీయులం



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## భిన్నత్వంలో ఏకత్వం

మనమంతా ఒకటే అను సాంస్కృతిక జాగృత భావనలు వెనుకటి నుండి వచ్చాయి. ఈ దేశంలో ఇక్కడి నదుల గురించి, పర్వతాల గురించి పూజ్యభావం ఉండటం మనం చూస్తున్నాం. దక్షిణ భారతీయులు కాశి, గంగానది, హిమాలయాలలో గల బదరి, కేదార క్షేత్రాలను పవిత్రంగా నమ్ముతారు. ఉత్తర భారతీయులు కావేరినది, తిరుపతి, శ్రీ శైలం, రామేశ్వరం, కంచి మొదలైన క్షేత్రాలను పవిత్రమైనవిగా నమ్ముతారు. నాగుపాములు, గోవులు మొదలైన ప్రాణులు మరియు అశ్వత్థ చెట్టు మరియు కొన్ని రకాల వృక్షాలను పూజించు సంప్రదాయం సార్వత్రికంగా ఉంది.

సంస్కృత భాష ప్రాచీన భారతదేశ ప్రముఖ సాహిత్య భాషగా ఉండేది. భారతీయ మూల భాషలన్నింటి లిపిలూ అశోకుని కాలమంత వెనుకటి బ్రాహ్మీ లిపినుండి పుట్టాయి. హిందీ, కన్నడ, తెలుగు భాషల పైన సంస్కృత ప్రభావముంది. రాజ్యాంగ సభలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఏ భాషయైనా భారతీయ జాతీయ భాషగా అనిపించుకొను అర్హత కల్గి ఉన్నచో, అది సంస్కృత భాషగా ప్రతిపాదించాడు.

రామాయణం మరియు మహాభారతం మహాగ్రంథాలు, మననాటకాలు, సంగీతం, శిల్పాలు, సాహిత్యం, జానపదాలు మరియు కళాకృతులపైన ప్రభావాలు గాఢంగా పడ్డాయి. పెద్దలు, పిల్లలు మరియు మహిళలను గౌరవించడం, అతిథి సత్కారం, సోదర ప్రేమ మొదలగు విలువలు దేశమంతటా వ్యాపించి ఉన్నాయి.

"జీవించు, జీవించనివ్వు" అనునది భారతీయ సంస్కృతి ఏదైనా ధార్మిక మార్గాల గురించి ఇక్కడ నిసామరస్యంలేదు. చాలా అల్ప సంఖ్యాకులైన పారశీలు, యూదులూ ఇక్కడి భాషలలోనే మాట్లాడుతూ, సమాజ జీవనంలో మెలుగుతున్నారు. అయితే వారు తమ ధార్మిక ఆచరణలు వదల లేదు.

భారతదేశం సామరస్యానికి ప్రసిద్ధమైన దేశం. దీనివల్ల ఐక్యసాధన సాధ్యమయింది. అన్ని రకాల భేదాలు, వైవిధ్యాలను బంధించు ఏక సూత్రం ఇక్కడి వైశిష్ట్యం.

### జాతీయ ఐక్యతకు భంగం కల్గించు అంశాలు

- **కులవ్యవస్థ:** కులవాదం అనగా వేరే కులస్థులకు వ్యతిరేకంగా తమ కులస్థులను ఎత్తి చూపడం, కులవాదం ఐక్యతకు భంగం కల్గిస్తున్నది. దురదృష్టం ఏమనగా ప్రస్తుతం కులవ్యవస్థ అన్ని క్షేత్రాలలో ఆవరించింది. (కులవాదం మరియు మతవాదాల గురించి వెనుకటి తరగతిలో తెల్పడమైంది).

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

• **మతవాదం:** వేరే మతాలకు వ్యతిరేకంగా తమ మతమే శ్రేష్ఠమని నమ్మడం. కేవలం తమ మతం పరంగా మాత్రం కొట్లాడు కోవడంమే మతవాదం. మతవాదం లేదా మతతత్వం శాంతికి భంగం కల్గిస్తుంది. దీనివల్ల ప్రాణం మరియు ఆస్తిపాస్తులు నాశనమవుతుంటాయి. అంతేకాక ఇది ప్రజల మధ్య స్నేహ సౌహార్దాలను పాడుచేస్తుంది. నానా మతాల ప్రజలలో పొందిక లేకుండా చేసి, దేశ ప్రగతికి అడ్డంకి అవుతుంది.

• **ప్రాంతీయవాదం:** జాతీయ సమైక్యతకు అడ్డంకియైన మరొక అంశం ప్రాంతీయవాదం. తన ప్రదేశంపై గల శ్రద్ధ గురించి వ్యక్తులకు గల తీవ్రమైన ప్రామాణిక మరియు సంకుచిత భావనే ప్రాంతీయవాదం. ప్రాంతీయ వాదం మంచిది కాదు. మనం 'మొదట భారతీయులం, తరువాత రాష్ట్రం లేదా ప్రదేశానికి చేరినవాళ్ళం' అనునది తెలుసుకోవాలి. ప్రాంతీయ భావనలను పెంచుకోవడానికి వదిలితే, జాతీయ సమైక్యతకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. ✤

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 'భిన్నత్వంలో ఏకత్వం అనగానేమి?

2 భారతదేశంలో ఐకమత్యానికి పూరకమైన అంశాలు ఏవి?

3 జాతీయ ఐక్యతకు భంగం కల్గించు అంశాలు ఏవి?

***చర్చించండి***

*జాతీయ సమైక్యతను సాధించు దిశలో ఏ నిర్దిష్ట విధానాలు తీసుకోవచ్చు?*

***కార్యాచరణాలు***

1. ఐక్యతకు అడ్డంకియైన మీ గ్రామ స్థానిక సమస్యలను పట్టీ చేసి, పరిష్కారాలను గుర్తించండి.
2. ప్రస్తుతం భారతదేశంలో సమైక్యతా దృష్టిలో అనేక సమస్యలు ఎదుర్కోవడం మనందరి దృష్టికి వచ్చిన విషయం. దీనికి కారణాలేవి? వాటిని సరిచేయడం ఎలా? దేశంలో సమైక్యత ఎలా కల్గించవచ్చు? ఒక చర్చా గోష్టిని ఏర్పరచి, అక్కడ చర్చకువచ్చిన సలహాలను పట్టీచేయండి.

❀ ❀ ❀

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 13 | జాతీయ చిహ్నాలు |
|---|---|

**పాఠం పరిచయం**

ఈ పాఠంలో మన జాతీయ జెండా, జాతీయ చిహ్నం, జాతీయ చిహ్నం, జాతీయ పండుగలు మరియు దినోత్సవాలను పరిచయం చేయడమైంది.

**సామర్థ్యాలు**

1 జాతీయ జెండా విశేషాన్ని అర్థం చేసుకోవడం.

2 జాతీయ జెండా నియమాలు తెలుసుకొని, వాటిని పాటించడం.

3 జాతీయ చిహ్నం వివరాలు మరియు మహత్వం తెలుసుకొని, మెచ్చుకోవడం

4 జాతీయ గీతం మరియు జాతీయ పాట నేపథ్యం, మహత్వాలను తెలుసుకోవడం.

5 జాతీయ గీతం మరియు జాతీయపాటలు సరిగ్గా పాడటానికి సమర్థులవడం.

6 జాతీయ పండుగలు మరియు దినోత్సవాల మహత్వాలను తెలుసుకోవడం.

©KTBS Not to be republished

**జాతీయ చిహ్నాలు:** సామాన్యంగా ఒక దేశం తన సంస్కృతి మరియు సంప్రదాయాల (పరంపర) విశేషాలు ప్రతిబింబించు కొన్ని చిహ్నాలను ఉపయోగిస్తుంది. వాటిని జాతీయ చిహ్నాలు అంటారు. ముఖ్యంగా జాతీయ జెండా మరియు జాతీయ ముద్ర ఒక దేశ జాతీయ చిహ్నాలు. అలాగే ప్రతి దేశానికి తనదే అయిన జాతీయ గీతం ఉంటుంది. కొన్ని దేశాలకు జాతీయ ప్రాణి, జాతీయ పక్షి మరియు జాతీయ పుష్పాలు కూడా ఉంటాయి. పౌరులలో దేశాభిమానం మరియు సమైక్యత పెంపొందడానికి ఇవి పోషకాలు లాంటివి.

## మన జాతీయ జెండా

జెండా ఒక దేశ చిహ్నం. జాతీయ జెండా స్వాతంత్ర్యం, దేశప్రేమ, ఐకమత్యం మరియు నిజాయితీకి ప్రతీక. జెండా స్తంభం పైకి ఎగిరినప్పుడు ప్రతి ఒక్కరి హృదయం నిండి వస్తుంది.

**స్వతంత్ర భారతదేశ త్రివర్ణ పతాక వర్ణన :** మన జెండా మూడు రంగులతో కూడిన జెండా. పైన కాషాయం, మధ్యలో తెలుపు మరియు కింద ఆకుపచ్చ రంగులుంటాయి. తెలుగు వర్ణం మధ్యలో నీలంరంగు చక్రం ఉంటుంది. చక్రంలో ఇరవై నాలుగు అరలు(గీత) ఉంటాయి. చక్రం వ్యాసం తెలుపు రంగు వెడల్పంత ఉంటుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 13.1 - జాతీయ జెండా

©KTBS Not to be republished

*జెండా దీర్ఘచతురస్రాకారంలో ఉంటుంది. దాని పొడవు - వెడల్పుల నిష్పత్తి 3:2 ఉంటుంది. మూడు రంగుల పట్టీలు సమ ప్రమాణంలో ఉంటాయి. జెండా వస్త్రం పత్తి మరియు రేష్మ అయి ఉండాలి. దీనికి తోడు ఆ వస్త్రం చేతితో నేసినదై ఉండాలి. దాని దారం చేతితోనే తయారు చేసినదై ఉండాలి.*

**జాతీయ జెండా విశిష్టత**

మన జెండా రంగులు ఏమేమి తెలియజేస్తాయి? కాషాయం రంగు నిస్వార్థం మరియు త్యాగానికి సంకేతమైతే, తెలుపు రంగు సత్యం, శాంతి, పరిశుభ్రతకు ప్రతీక అయింది. ఆకుపచ్చ రంగు సస్యశ్యామలమైన భూమికి సంకేతం. వ్యవసాయం, పరిశ్రమల సమృద్ధికి గుర్తు. చక్రం సారనాథ్‌లోని అశోక స్తంభంలోగల చక్రానికి ప్రతిరూపం. అశోక చక్రం "ధర్మచక్రం" అంతే కాకుండా అది నిరంతర చలనానికి కూడా ప్రతీక.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**జాతీయ జెండా నియమాలు**

- జెండా మసకబారి ఉండకూడదు, చిరిగిపోయి ఉండకూడదు.
- ఎగురవేయునప్పుడు ఎల్లప్పుడూ కాషాయ వర్ణంపైకి ఉండునట్లు ఎగురవేయాలి.
- జాతీయజెండా ఎత్తుకు వేరే ఏ జెండా కూడ ఎగురవేయరాదు.
- స్తంభం తుదివరకు పైకి లాగి ఎగురవేయాలి.
- జెండాను ఎల్లప్పుడు సూర్యోదయం తరువాత ఎగురవేయాలి సూర్యాస్త సమయానికి ముందే దించి, మడచి ఉంచాలి.
- జాతీయ శోకాచరణ సమయాలలో జెండాను అర్ధం ఎత్తులో ఎగురవేయాలి.
- జెండాను కుడిచేత్తో పట్టుకొని నడవాలి.
- జెండాను నేలకు తాకించరాదు.

| |
|---|
| *ప్లాస్టిక్ జెండాను ఉపయోగించరాదు.* |

©KTBS Not to be republished

**మన జాతీయ చిహ్నం**

మన జాతీయ చిహ్నం ఒకసారి గమనించండి. ఇది సారనాథ్‌లోని అశోకుని శిలాస్తంభం ఉపరితల (పైభాగం) రూపాంతరం. ఉపరితలంలో సింహాలు ఉండటం వలన దీనిని "సింహ ఉపరి తలం" అంటారు. సారనాథ్‌లోని సింహ ఉపరితలం మన జాతీయ చిహ్నం లేదా ముద్ర.

మూల శిల్పకృతిలో నాలుగు సింహాలు నాలుగు దిక్కులకు ముఖం పెట్టి, ఒకదాని కొకటి వీపు ఉంచి, ఒక పీఠం పైన నిలబడ్డాయి. పీఠం గుండ్రంగా ఉంటుంది. దాని నాలుగు దిక్కులలోను ఒక్కొక్క చక్రం ఉంటుంది. ఆ చక్రాల మధ్య ఏనుగు, గూళి (దేవుడి నామంతో చెక్కిన శాసనం), గుర్రం, సింహాల చిత్రాలుంటాయి. పీఠంలోగల చక్రాన్ని "ధర్మచక్రం" అని పిలుస్తారు. మన జాతీయ జెండాలోని తెలుపు పట్టీ మధ్య ఈ చక్రపు చిహ్నం ఉంటుంది.




**చిత్రం 13.2 - జాతీయ చిహ్నం**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

భారత ప్రభుత్వం మన జాతీయ చిహ్నాన్ని 26-1-1950 న అంగీకరించింది. చిత్రంలో మూడు సింహాలు మాత్రమే కనిపిస్తాయి. పీఠం కింద దేవనాగరి లిపిలో రాసిన "సత్యమేవ జయతే" (సత్యమే గెలుస్తుంది) అను ముండక ఉపనిషత్ వాక్యం ఉంటుంది.

### **మన జాతీయ గీతం** (Our National Anthem)

జనగణమన భారత దేశ జాతీయ గీతం. దీనిని 1911 లో **రవీంద్రనాథ్ ఠాగూర్** బెంగాల్ భాషలో రాశారు. ఈ దీర్ఘగీతం యొక్క ఐదు వృత్తాలలో మొదటి వృత్తాన్ని మాత్రం జాతీయ గీతంగా రాజ్యాంగ సభ 24-1-1950 న అంగీకరించింది. గీతాన్ని పాడటానికి కావలసిన కాలావధి 52 సెకండ్లు. కొన్ని సందర్భాలలో సంక్షిప్తంగా గీతలోని మొదటి మరియు చివరి వరుసలు మాత్రమే పాడుతారు. దీనికి సుమారు 20సెకెండ్ల పట్టుతుంది.

జాతీయ గీతాన్ని గౌరవించడం ప్రతి భారతీయుడి కర్తవ్యం. దీనిని అగౌరవ పరచడం, అది పాడేటప్పుడు అడ్డుతగలడం శాసనం (చట్టం) ప్రకారం శిక్షార్హం నేరం.

- జాతీయ గీతం పాడేటప్పుడు క్రమశిక్షణతో నేరుగా నిలబడాలి.
- ఉచ్చారణలో తప్పులు లేకుండా పాడాలి.

### **మన జాతీయ పాట** (Our National Song)

రాజ్యాంగంలో జాతీయ గీతానికి సమాన స్థానం పొందిన 'వందేమాతరం' జాతీయ పాట అనిపించుకొంది. వేడుకలలో వందేమాతరం ప్రారంభంలో ప్రార్థనగానూ, జనగణమన చివరలో మంగళగీతంగానూ పాడబడుతోంది.

'వందేమాతరం' గీతాన్ని రాసినవారు ప్రఖ్యాత కవి **బంకిం చంద్ర చటోపాధ్యాయ.** వీరు తన 'ఆనందమఠం' నవలలో ఈ గీతం స్వాతంత్ర్యానికి పూర్వమే జాతీయగీతం యొక్క స్థానం పొందింది. ఇది భరత ఖండ సుందర జన్మభూమి ప్రేమను వర్ణిస్తున్నది. లక్షలాది మంది ప్రజలలో ఈ గీతం దేశభక్తిని ఉద్దీపనం చేసింది.

*దేశప్రేమ కొరకు, దేశ రక్షణ కొరకు తమ ప్రాణాన్ని పణంగా పెట్టి, తమ కొన ఊపిరి ఉన్నంత వరకు వందేమాతరం పాడాలి. దేశ ప్రజలలో ఇది కేవలం గీతం మాత్రమే కాదు. అగ్నిజ్వాల సమర్పణ మంత్రమైంది. ఈ గీతాన్ని జాతీయ గీతంగా అంగీకరించడానికి కొందరు ఒప్పుకోలేదు. రాజ్యాంగంలో దీనిని జాతీయ పాటగా అంగీకరించబడింది.*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## జాతీయ ప్రాణి, పక్షి మరియు పుష్పం

మన జాతీయ ప్రాణి పులి. అది చూడటానికి ఆకర్షణీయంగా ఉంటుంది. దాని శరీర నిర్మాణం బలంగా ఉంటుంది. మన జాతీయ పక్షి నెమలి. దీని ఎరుపు మరియు పసుపు మిశ్రమ వర్ణ రెక్కలు, తలపైన తురాయిలాగల జుట్టు గల నెమలి చూడటానికి మనోహరంగా ఉంటుంది. భారతీయ పరంపరలో మహత్వం అనిపించుకున్న తామర పుష్పమే మన జాతీయ పుష్పం.



**చిత్రం 13.3 - జాతీయ ప్రాణి పులి**



**చిత్రం 13.4 - జాతీయ పక్షి నెమలి**



**చిత్రం 13.5 - జాతీయ పుష్పం తామర**

***జాతీయ పంచాంగం :*** *భారత దేశమంతటా అనేక రకాల పంచాంగాలు ఉపయోగంలో ఉన్నాయి. దిననిత్య ఉపయోగానికి దేశానికంతటికి అన్వయమగు ఏకరూప పంచాంగం ఉండాలని భారత ప్రభుత్వం 22-3-1957న 'జాతీయ పంచాంగం' ఆచరణలోనికి తెచ్చింది. ఈ పంచాంగాన్ని తయారు చేయడంలో ప్రఖ్యాత విజ్ఞాని దినంగత మేఘనాద సహాగారు. వీరు ప్రముఖ పాత్ర వహించారు. జాతీయ పంచాంగం శక (శాలివాహన) సంవత్సరాన్ని అలవరచుకొంది. శక సంవత్సరం క్రైస్తవ సంవత్సర కంటే 78 సంవత్సరాల తరువాత ప్రారంభమవుతుంది. జాతీయ పంచాంగంలో సంవత్సరంలోని మొదటి నెల చైత్రమాసం. సంవత్సర ఆరంభం సామాన్యంగా మార్చి 22న, అధిక సంవత్సరంలో అది మార్చి 21న వస్తుంది. భారత ప్రభుత్వం జాతీయ పంచాంగం తేది మరియు క్రీస్తుశకం తేదీలు రెండూ తన పత్ర వ్యవహారాలు మరియు దాఖలాలలో ఉపయోగిస్తుంది.*

## జాతీయ పండుగలు

దేశంలోని అన్ని చోట్ల సార్వత్రికంగా ఆచరించు పండుగలే జాతీయ పండుగలు.

• **గణతంత్ర దినోత్సవం :** 26-01-1950 న గణతంత్ర రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జనవరి 26వ తేది భారతదేశమంతటా గణతంత్ర దినోత్సవం ఆచరిస్తారు. వివిధ క్షేత్రాలలో సేవ చేసినవారికి ఆ రోజు పారితోషికాలు ఇవ్వబడుతాయి. ముఖ్య అతిథుల సమక్షంలో రాష్ట్రపతి ధ్వజారోహణం చేసిన తరువాత మెరవణి ప్రారంభమవుతుంది. దేశ రాజధానియైన న్యూఢిల్లీలో జరుగు మెరవణి భవ్యంగా ఉంటుంది. అన్ని రాష్ట్రాల రాజధానులలో కూడా ప్రముఖ కార్యక్రమాలు జరుగుతాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

• **స్వాతంత్ర్య దినోత్సవం** : ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన మన దేశంలో స్వాతంత్ర్య దినోత్సవాలు జరుగుతాయి. డిల్లీలోని ఎర్రకోటలో విశేష వేడుకలు ఏర్పాటు చేస్తారు. స్వాతంత్ర్య ఘోషణ చేసినప్పుడు భారతదేశ త్రివర్ణ పతాకం ఇక్కడే ఎగురవేశారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేది ఉదయాన్నే దేశ ప్రధాన మంత్రి ఎర్రకోటపైన ధ్వజారోహణం చేస్తారు. అక్కడికి వచ్చినవారిని మరియు దేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతారు. స్వాతంత్ర్య దినోత్సవం దేశమంతటా జరుగు ఉత్సవం. అన్ని చోట్ల దేశ ధ్వజారోహణం, ధ్వజవందనం జరుగుతాయి.



చిత్రం 13.6 – గణతంత్ర దినోత్సవ పెరేడ్

• **గాంధీ జయంతి** : మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీజీ 'మహాత్ముడు'గా ప్రపంచంలో ప్రసిద్ధి కెక్కినారు. వీరి నాయకత్వంలో భారత స్వాతంత్ర్య సంగ్రామం కొత్త శక్తి పొందింది.



చిత్రం 13.7 – మహాత్మా గాంధీ

© Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వీరి గుర్తుగా గాంధీ పుట్టిన అక్టోబర్ 2వ తేదీన దేశమంతటా గాంధీజయంతి ఆచరించబడుతోంది. వీరితోపాటు అదే రోజు జన్మించిన లాల్ బహదూర్ శాస్త్రి గారి జన్మదినోత్సవం కూడా ఆచరించబడుతోంది.

## దినోత్సవాలు



చిత్రం 13.8

డా॥ బి.ఆర్. అంబేద్కర్.

• **అంబేద్కర్ జయంతి** : స్వతంత్ర భారతదేశ రాజ్యాంగాన్ని అత్యంత సమర్థవంతంగా రచించిన రచనా సమితి అధ్యక్షుడు భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ గారి జన్మదినమైన ఏప్రిల్ 14ను ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతిగా ఆచరించబడుతోంది.



చిత్రం 13.9

డా॥ ఎస్. రాధాకృష్ణన్

• **ఉపాధ్యాయ దినోత్సవం** : భారతదేశ రెండవ రాష్ట్రపతి డా॥ ఎస్.రాధాకృష్ణన్ గారి పాండిత్యం అపారమైనది. వీరు ఉత్తమ ఉపాధ్యాయుడు, తత్వజ్ఞానియైన రాధాకృష్ణన్ గారి జన్మదినమైన సెప్టెంబర్ 5 ను 'ఉపాధ్యాయ దినోత్సవం'గా ఆచరిస్తారు.



చిత్రం 13.10

జవహర్‌లాల్ నెహ్రూ

• **బాలల దినోత్సవం** : భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ గారి జన్మదినమైన నవంబర్ 14ను బాలల దినోత్సవంగా ఆచరించబడుతోంది. నేహ్రూ ప్రకృతి ప్రేమికుడు ఎర్రటి గులాబి పుష్పం వీరి ప్రీతికర పుష్పం.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

• **కర్నాటక రాష్ట్రావతరణ దినోత్సవం నవంబర్ 1:** బాంబె, మద్రాసు, హైదరాబాద్ మరియు కొడగు ప్రాంతాలలో ఉన్న కన్నడ భాష మాట్లాడే వారిని మైసూరు ప్రాంతంతో కలిపి 01-11-1956 న కన్నడ రాష్ట్రం ఒకటి నిర్మాణం చేశారు. దీనిని విశాల మైసూరుగా పిలిచారు. దీనికి గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 1 ని కర్నాటక రాష్ట్రావతరణ దినోత్సవంగా వైభవంగా ఆచరిస్తారు. 01-11-1973 లో అప్పటి ముఖ్యమంత్రి అయిన శ్రీ దేవరాజ అరసు మైసూరు రాష్ట్రాన్ని కర్నాటక రాష్ట్రంగా పునర్నామకరణం చేశారు.

• **స్వామి వివేకానందుడు - జాతీయ యువ దినోత్సవం:** స్వామి వివేకానందుడు (1863-1902) యువతకు అపారమైన చైతన్యాన్నిచ్చి దేశం మొత్తాన్ని కొత్త దిశలో తీసుకెళ్ళారు. మతధర్మాల పేరుతోనున్న అంధకారాన్ని పారద్రోలి, క్రాంతికారక విషయాలను ప్రాచుర్యంలోకి తెచ్చారు. రామకృష్ణ పరమహంస మిషన్‌ను స్థాపించాడు. సన్యాసి జీవనానికి సమాజసేవ యొక్క కొత్త ఊపిరినిచ్చినవారు స్వామి వివేకానందుడు. దరిద్రులు, అజ్ఞానులు, నిరక్షరాస్యులు, రోగులు మొదలగు వారు మీ దేవుళ్ళు కావాలన్నారు. వారి "సేవ చేయడమే సర్వశ్రేష్ట ధర్మమని తెలుసుకోండి". అని స్వామిజీ పిలుపునిచ్చారు.


చిత్రం 13.11
స్వామి వివేకానందుడు

స్వామి వివేకానందుడి 150వ జన్మదినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఆచరించబడుతోంది. వారి జన్మదినాన్ని యువ దిన్సోవం (జనవరి 12)గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా కర్మాటక ప్రభుత్వం యువకులకు ప్రోత్సాహమివ్వడానికి క్రొత్త ధోరణిని ప్రకటించింది.

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 మన జాతీయ జెండాలోని తెలుపు రంగు దేనికి సంకేతం?

2 మన జాతీయ చిహ్నంలో గల రాత మహత్వమేమి?

3 జాతీయ పాటను ఎవరు రచించారు?

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

4 జాతీయ జెండా నియమాలలో ఏ అంశాలున్నాయి?

5 జాతీయ పండుగలు ఏవి?

6 కొన్ని దినోత్సవాలను పేర్కొనండి.

***కార్యాచరణాలు***

*1 వివిధ దేశాల జాతీయ జెండాలను సేకరించండి.*

*2 విదేశీ జాతీయ గీతాలను ఆలకించండి.*

*3 జాతీయ పాటలోని పూర్తి గీతం పాడండి.*

*4 మీ గ్రామంలో ఆచరించు, స్థానిక పండుగలను గుర్తించండి.*

❀ ❀ ❀

©KTBS Not to be republished

మీలో మీకు శ్రద్ధ ఉండనీయండి. మీలో సకలశక్తులూ ఇమిడి ఉన్నాయని భావించుకొంటు ఆ శక్తులను ప్రకటించు కోండి, మీ వ్యక్తిత్వంలో చెప్పుకోండి.

- స్వామి వివేకానందుడు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 14 | యూరప్ - ఆసియా పర్యాయద్వీపం |
|---|---|

**పాఠం పరిచయం**

ఈ పాఠంలో యూరప్ ఖండ ఉనికి, విస్తీర్ణం మరియు భౌగోళిక సన్నివేశాలు. నైసర్గిక మరియు శీతోష్ణతి విభాగాలు, సహజ వృక్షజాలం, వ్యవసాయం, పాడిపరిశ్రమ మరియు మత్స్య పరిశ్రమ, ఖనిజాలు, మరియు పరిశ్రమలు, జనాభా అభివృద్ధి, పంపకం మరియు సాంద్రతలను పరిచయం చేయడమైంది.

**సామర్థ్యాలు**

1 యూరప్ ఉనికి, పరిమాణం మరియు భౌగోళిక సన్నివేశాలను తెలుసుకుంటారు.
2 యూరప్ నైసర్గిక మరియు శీతోష్ణస్థితి విభాగాలను తెలుసుకుంటారు.
3 సహజ వృక్షజాలం పైన శీతోష్ణస్థితి ప్రదేశాల ప్రభావం సమీకరించగలరు.
4 యూరప్ పరిశ్రమలను ఖనిజాలతో నిర్ధారమగుట గురించి జ్ఞానం పెంచుకోగలరు.
5 యూరప్ అసమాన జనాభా పంపకం, సాంద్రత మరియు వలసలను నియంత్రించు అంశాల గురించి వివరాలు తెలుసుకోగలరు.

©KTBS Not to be republished

⊛ **పీఠిక:** ప్రపంచంలో ఎక్కువ జనసాంద్రత మరియు నగరీకరణం చెందిన భూఖండాలలో యూరప్ కూడా ఒకటి. అంతే కాకుండా ఇది సమృద్ధమైన, పారిశ్రామికీ కరణం చెందిన భూఖండం ఇది విస్తీర్ణంలో ప్రపంచంలో ఆరవ స్థానంలో ఉంటుంది. ఇది సంకీర్ణ మరియు వైవిధ్యమయ భౌగోళిక సన్నివేశం, సామాజిక - సాంస్కృతిక, రాజకీయ వ్యవస్థ కల్గి ఉంటుంది. ఇది అనేక పెద్ద మరియు చిన్న దేశాలు కల్గి ఉండి, మొత్తం 56 దేశాలు ఉంటాయి.

## 1. ఉనికి, విస్తీర్ణం మరియు భౌగోళిక సన్నివేశాలు

**ఉనికి:** యూరప్ $10^0$ పశ్చిమం నుండి $60^0$ తూర్పు రేఖాంశం మరియు $36^0$ ఉత్తరం నుండి $72^0$ ఉత్తర అక్షాంశాలలో నెలకొనింది.

**విస్తీర్ణం:** యూరప్ ప్రపంచంలోని రెండవ చిన్న భూఖండం. దాని మొత్తం విస్తీర్ణం 10.4 మిలియన్ చ.కి.మీ.లు. ఇది భారతదేశ విస్తీర్ణం కంటే మూడు రెట్లు పెద్దది. ఈ ఖండం పృథ్వి యొక్క మొత్తం విస్తీర్ణంలో 7% భాగం కల్గి ఉంటుంది. అయితే ప్రపంచ జనాభాలో 1/4 భాగం కల్గి ఉంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**భౌగోళిక సన్నివేశం (భౌతిక స్వరూపం):** యూరప్ ఆసియా ఖండ పర్యాయ ద్వీపం. ఈ ఖండం మూడు వైపుల నీటితో ఆవరించి ఉంది. ఉత్తరంలో బేరెంట్ సముద్రం పశ్చిమంలో అట్లాంటిక్ మహాసముద్రం మరియు దక్షిణంలో మెడిటరేనియన్ సముద్రాలు ఆవరించాయి.




భూపటం 14.1- ప్రపంచంలో యూరప్ ఖండ ఉనికి




భూపటం 14.2 - యూరప్ ఉనికి, విస్తీర్ణ మరియు భూ స్వరూపాలు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

యూరప్ తూర్పు భాగంలో ఆసియా ఖండం ఉండి, దానిని యూరల్ పర్వతాలు, కకాసస్ పర్వతాలు మరియు క్యాస్పియన్ సముద్రాలు యూరప్ నుండి వేరుచేస్తున్నాయి. దక్షిణ దిక్కులో ఆఫ్రికా ఖండం ఉంది.

అయితే పైన తెల్పిన భౌతిక స్వరూపాలు ఏవి కూడా యూరప్ మరియు ఆసియా ఖండాల మధ్య సురక్షత సరిహద్దులు కావు. అందువల్ల ఇది "యూరేసియా" అని ఒకే పేరుతో పిలువబడుతోంది.

## 2. నైసర్గిక లక్షణాలు

యూరప్ ఖండం విశిష్టమైన నైసర్గిక లక్షణాలతో కూడుకొని ఉంటుంది. ఈ ఖండం పశ్చిమ మరియు దక్షిణ భాగాలలో హిమంతో ఆవృతమైన శిఖరాలు గల పర్వతాలు, గుహలు, లోయలు మరియు చిన్న మైదానాలుంటాయి. అయితే ఈ ఖండం తూర్పు భాగాన ఎక్కువ భాగం స్థిర పీఠభూములతో ఆవరించింది. అక్కడక్కడ కొద్దిగా మార్పులు కనబడుతాయి.

యూరప్ ఖండం చాలా ఎత్తైన బిందువు కకాసస్ పర్వత సరళి మౌంట్ ఎల్‌బ్రుస్ శిఖరం (5633 మీ.) అత్యంత తగ్గు ప్రదేశం క్యాస్పియన్ సముద్రం. ఇది సముద్ర మట్టానికి 28మీ. తగ్గులో ఉంటుంది.



చిత్రం 14.1 - ఎల్‌బ్రుస్ శిఖరం

వాస్తవానికి ఆసియా భూరాశిలో యూరప్ ఒక పెద్ద పర్యాయ ద్వీపం. ఈ ఖండంలో చాలా పర్యాయ ద్వీపాలు ఉంటాయి. **ఉదా:** స్కాండినేవియా, ఐబీరియా, జట్‌ల్యాండ్, బాల్కన్ మొదలైనవి. అందువల్ల యూరప్‌ను "పర్యాయ ద్వీపాల పర్యాయ ద్వీపం" అని పిలువబడింది.

యూరప్‌లో 80,500 కి.మీ. పొడవుగల లోపలికి చొచ్చుకొని పోయిన విస్తారమైన సముద్ర తీరం ఉంది. అది ఆసియా ఖండం తీరాని కంటే పొడవైనది. ఈ ఖండం తీరం పొడవునా వేలాది ద్వీపకల్పాలుంటాయి. వాటిలో బ్రిటన్, ఐర్లాండ్ పెద్దవి. శెట్‌ల్యాండ్, ఫైరోస్, ఓర్క్నెని, సిసిలి, సార్డినియా, కోర్సిక, క్రేట్ మరియు చానెల్ ద్వీపం మొదలగునవి ఇతర ప్రముఖ ద్వీపాలు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## నైసర్గిక విభాగాలు (భూ స్వరూపాలు)

భౌతిక లక్షణాల ఆధారంగా యూరప్ సామాన్యంగా నాలుగు భూస్వరూపాలుగా విభజించబడింది.

| | | | |
|---|---|---|---|
| 1. | వాయువ్య ఎత్తైన ప్రాంతాలు | 3. | కేంద్ర ఎత్తైన ప్రాంతాలు. |
| 2. | ఉత్తర యూరప్ మైదాన ప్రాంతాలు | 4. | దక్షిణ పర్వతాలు. |

**1. వాయువ్య ఎత్తైన ప్రాంతాలు:** ఈ నైసర్గిక స్వరూపం అత్యంత పురాతన పర్వత సరళులు గల ఫిన్‌ల్యాండ్, స్వీడన్, నార్వేలతో కూడుకొని ఉండి, ఐస్‌ల్యాండ్ మరియు బ్రిటన్ వరకు విస్తరించింది. అవి అవశేష పర్వతాలు, హిమనదుల సారవంతంవల్ల తక్కువ ఎత్తు కల్గి ఉంటాయి. అవి పురాతన శిలలతో నిర్మాణమయ్యాయి. స్కాండినేవియాలో వీటి సాధారణ ఎత్తు 2000 మీ. ఐర్లాండ్ మరియు స్కాట్లెండ్‌లలో 600మీ. మాత్రమే గోల్డోపిగ్గెన్ (2469మీ.) ఈ స్వరూపపు అత్యంత ఎత్తైన శిఖరం (నార్వే) స్కాట్లెండ్ యొక్క బెన్ నెవిస్ (1343మీ.) మరియు వేల్స్ యొక్క స్నోడోన్ (1085మీ.) ఇతర శిఖరాలు. ఈ స్వరూపం ఉత్తరం వైపు ఏటవాలుగా ఉంటుంది. తనద్వారా అనేక నదులు ప్రవహిస్తుంటాయి.




భూపటం 14.3 – యూరప్ నైసర్గిక స్వరూపాలు



Not to be republished ©KTBS

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**2. ఉత్తర యూరప్ మైదాన ప్రాంతాలు:** వీటిని 'కేంద్ర తగ్గు ప్రాంతాలు' అని కూడా పిలుస్తారు. ఇవి తూర్పున యూరల్ పర్వతాలనుండి పశ్చిమాన అట్లాంటిక్ మహాసముద్ర తీరం వరకు విస్తరించాయి. యూరప్‌లోని చాలా ప్రాంతాలు ఈ స్వరూపంలో ఉంటాయి. వీటిలో యూరోపియన్ రష్యా, పోలెండ్, ఉత్తర జర్మని, నెదర్లాండ్ (హాలెండ్), డెన్మార్క్, బెల్జియం, ఉత్తర ఫ్రాన్స్ మరియు ఇంగ్లాండ్ తూర్పు ప్రదేశాలు కలిశాయి.

ఈ ప్రాంత తూర్పు భాగం వెడల్పుగా ఉంటుంది. పశ్చిమానికి వెడల్పు తగ్గుతూ వెళ్ళుతుంది. నెదర్లాండ్ మరియు బెల్జియం దేశాల కొన్ని మైదానాలు సముద్ర మట్టం కంటే కూడా తగ్గులో ఉంటాయి.

ఇవి భారతదేశ సింధూ-గంగానది మైదానాలంత సమతలంగా ఉండవు. కొన్ని భాగాలలో ఈ మైదానాలు సాధారణ ఏటవాలులో ఉండగా, మరికొన్ని చోట్ల పర్వతాలు, కొండల వరుసతో ప్రత్యేకంగా ఉంటాయి. ఇక్కడ ప్రపంచంలోనే ప్రఖ్యాత సారవంతమైన వ్యవసాయ భూములుంటాయి.

**3. కేంద్ర ఎత్తైన ప్రాంతాలు:** ఇవి పురతాన శిలలతో నిర్మాణమై ఉండి, చాలా పురాతన పర్వతాలు, కొండలు మరియు పీఠభూములతో కూడుకొని ఉంటాయి. వాటి సరాసరి ఎత్తు సముద్ర మట్టంకంటే 600మీ. కంటే ఎక్కువగా లేవు.

ఈ ప్రాంత పశ్చిమంలో ఐర్లాండ్ నుండి తూర్పున రష్యావరకు విస్తరించింది. ఇందులో స్పెయిన్, పోర్చుగల్‌కు చెందిన మెసెట, ఫ్రాన్స్ కేంద్రం మాసిఫ్ మరియు వొస్జెస్, జర్మనీకి చెందిన బ్లాక్ ఫారెస్ట్ అలాగే జెక్ మరియు స్లోవేకియా గతతంత్ర దేశాలలో గల తక్కువ ఎత్తుగల చాలా సరళులు కలిశాయి.

ఈ ప్రాంతపు కొన్ని భాగాలు అడవులతో ఆవరించబడి ఉంటాయి. చాలా ప్రదేశం రాతిబండలతో కూడుకొని ఉంటుంది. ఇక్కడి మట్టి వ్యవసాయానికి సారవంతంగా లేదు. అయితే నదీలోయలు ఉత్తమ వ్యవసాయ భూమినిచ్చాయి.

**4. దక్షిణ పర్వతాలు:** ఈ ప్రాంతాన్ని (విభాగం) **"ఆల్పైన్ పర్వతాల ప్రాంతం"** అని కూడా పిలువబడింది. ఇందులో అనేక పర్వత శ్రేణులున్నాయి. అవి సియెర్రమొరేన (స్పెయిన్), ఫ్రాన్స్ మరియు స్పెయిన్‌ల మధ్యలో సరిహద్దులాంటి పిరనీస్ పర్వతాలు. ఇవి పశ్చిమాన అట్లాంటిక్ మహాసముద్ర తీరంనుండి తూర్పులో క్యాస్పియన్ సముద్రం వరకు ఒకదానికొకటి సమాంతర శ్రేణులతో వ్యాపించాయి. ఇవి హిమాలయాల లాగా ముడుత పర్వతాలయ్యాయి,

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 14.2 - బ్లాంక్ శిఖరం

ఈ భాగంలో ఆల్ప్స్ పర్వతాలు ముఖ్యమైనవి. మౌంట్ బ్లాంక్ (4807 మీ) ఇక్కడి అత్యంత ఎత్తైన శిఖరం. ఆల్ప్స్ పర్వతాలు ఫ్రాన్స్ ఆగ్నేయ భాగం, ఇటలీ ఉత్తరం, స్విట్జర్లాండ్‌కు చెందిన చాలాభాగం, జర్మని, ఆస్ట్రియా మరియు స్లోవేనియా భాగాలలో వ్యాపించాయి. ఇటలీలోని చాలా భాగాలలో అపనైన్ పర్వతాలు, క్రోసియా, బోస్నియా మరియు యుగొస్లోవియాలలో డినారిక్ ఆల్ప్స్, బల్గేరియాలోని బాల్కన్ మరియు ఉత్తర స్లోవేనియాలో, కార్పేథియన్ పర్వతాలుంటాయి.

### 3. శితోష్ణస్థితి ప్రదేశాలు మరియు సహజ వృక్షజాలం

యూరప్ శితోష్ణస్థితి ప్రదేశాలను గురించి చర్చించడానికి ముందు వాటి సామాన్య శితోష్ణస్థితుల పరిస్థితిని తెలుసుకుందాం. ఈ ఖండం యొక్క ఎక్కువ భాగం "సమశీతోష్ణవలయపు శితోష్ణస్థితి కల్గి ఉంటుంది. దీనిని హితకర శితోష్ణస్థితి'' అని కూడా పిలుస్తారు. ఇవి ప్రముఖ శితోష్ణస్థితి నియంత్రణ ఘటకాల పరస్పర ప్రక్రియల ఫలితంగా ఏర్పడినది. అవి ఏవనగా అక్షాంశాలు, ఉపరితల లక్షణాలు, పవనాలు మరియు ఉనికి. అయిననూ ఖండమంతటా ప్రచలితమైన అట్లాంటిక్ మహాసముద్రం నుండి వీచు పవనాలు, ఈ ఖండం చాలామటుకు శితోష్ణస్థితిపై ప్రభావం చూపుతాయి. దీనికి ముఖ్య కారణాలు గల్ఫ్ స్ట్రీమ్ ఉష్ణసాగర ప్రవాహం మరియు బలమైన పశ్చిమ పవనాలు.

సాధారణంగా దక్షిణ యూరప్ యొక్క చల్లటి అల్పావధి వేసవి కంటే ఉత్తరంలో చలికాలం ఎక్కువగా ఉండి, చల్లగా ఉంటుంది. అంతేకాక పశ్చిమ యూరప్ కంటే తూర్పు భాగంలో చలికాలం ఎక్కువ మరియు చల్లగానుండి, వేసవి అల్పావధి మరియు ఉష్ణం(వేడి)గా ఉంటుంది.

#### శితోష్ణస్థితి ప్రదేశాలు

యూరప్‌ను నాలుగు ప్రముఖ శితోష్ణస్థితి వలయాలుగా విభజించవచ్చు.

**1. వాయువ్య యూరప్ సాగరీయ శితోష్ణస్థితి ప్రదేశం:** ఈ ప్రదేశం నార్వే సముద్ర తీరం నుండి స్పెయిన్ ఉత్తరం మరియు మధ్య యూరప్ లోపలి ప్రాంతం వరకు విస్తరించింది. హితకరమైన చలికాలం, చల్లటి వేసవి కాలం మరియు చాలినంత వర్షం, కప్పుకొన్న మోడాలు మరియు సురక్షిత పగలు ఈ శితోష్ణస్థితి గుణలక్షణాలు చలి మరియు వేసవి రెండు కాలాలలో సాధారణ ఉష్ణోగ్రత ($10^0$ సె మరియు $18^0$ సె) మరియు ఉత్తమ వర్షపాతం (75 సెం.మీ.)



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




భూపటం 14.4 - యూరప్ వార్షిక ఉష్ణోగ్రత




భూపటం 14.5 - యూరప్ వార్షిక వర్షపాతం

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**2. ఖండాంతర శీతోష్ణస్థితి ప్రదేశం:** ఇది ఎక్కువగా పోలెండ్, స్లోవేకియా, జెక్ గణతంత్ర దేశం, హంగేరి, రుమేనియా మరియు బల్గేరియాలలో కనబడుతుంది. శీతలంతో కూడిన చలికాలం. వెచ్చటి వేసవి కాలం ($-12^0$ సె మరియు $10^0$ సె) మరియు సరాసరి వార్షిక వర్షపాతం 50 సెం.మీ. వేసవి ప్రారంభంలో చాలా ఎక్కువ జడి వర్షాలు కురుస్తాయి.

**3. మెడిటరేనియన్ శీతోష్ణస్థితి ప్రదేశం:** ఎక్కువ ఉష్ణోగ్రత, పొడి మరియు వేడితో కూడిన వేసవి, అలాగే స్వల్ప వర్షం కురిసే హితకరమైన చలికాలాలు ఈ శీతోష్ణస్థితి ప్రముఖ గుణలక్షణాలు. వర్షపాతం సమానత్వం లేదు. చలికాలంలో సరాసరి ఉష్ణోగ్రత $8^0$ సెల్సియస్ మరియు అది వేసవి కాలంలో $22^0$ సెల్సియస్‌లు ఉంటుంది. సరాసరి వార్షిక వర్షపాతం 75నుండి 100సెం.మీ. ఇలాంటి శీతోష్ణస్థితి విశేషంగా మెడిటరేనియన్ ప్రదేశాలు గల దక్షిణ యూరప్‌లో కనబడుతుంది.

**4. పర్వత శీతోష్ణస్థితి ప్రదేశం:** ఇలాంటి శీతోష్ణస్థితి ఆల్ప్స్ మరియు కకాసస్ పర్వత భాగాలలో కనబడుతుంది. ఇది ఎత్తు, సూర్యకిరణాల కోణాలు మరియు పవనాల నుండి నియంత్రించబడుతుంది. చలికాలం ఉష్ణోగ్రత $-4^0$సె. మరియు వేసవి కాలం ఉష్ణోగ్రత $16^0$ సె. సరాసరి వర్షపాతం పర్వతాల గాలికి వెనుక భాగాలలో 50 సెం.మీ. మరియు గాలికి అభిముఖ (ఎదురు) భాగాలలో 200సెం.మీ. అత్యంత ఎత్తైన భాగాలలో ఉష్ణోగ్రత నీరుగడ్డకట్టు బిందువుకంటే తక్కువగా ఉంటుంది.

**సహజ వృక్షం జాలం**

యూరప్‌లో చాలా పురాతన కాలంనుండి మానవులు నివసిస్తున్నారు. ఈ ఖండం అధిక జనసాంద్రత కల్గి ఉంటుంది. అందువల్ల సహజ వృక్షజాలం సంపూర్ణంగా నాశనమైంది. జన వసతికి ప్రతికూలమైన మరియు ఎత్తైన ప్రదేశాలలో మాత్రం కనబడుతుంది. యూరప్‌లో కింది విధంగా ఆరు రకాల వృక్ష జాలం ఉంటుంది.

**1. టండ్రా వృక్ష జాలం:** ఇది శిలావల్కం మరియు పాచితో (Lichens and mosses) కూడుకొని ఉంటుంది. ఇది ఐర్లాండ్, ఉత్తర నార్వే, స్వీడన్, ఫిన్‌ల్యాండ్‌లతో కూడిన చిన్నదైన ప్రదేశంలో టండ్రా వృక్షజాలం కనబడుతుంది. ఇలాంటి వృక్షజాలమే ఆల్ప్స్ మరియు ఉత్తర యూరల్ పర్వతాల ఎత్తైన భాగాలలో కూడా కనబడుతుంది.

**2. టైగా అరణ్యాలు:** నార్వే, స్వీడన్ మరియు ఫిన్‌ల్యాండ్‌లతో కూడిన ధ్రువ ప్రాంతాలలో టైగా వృక్షజాలం కనబడుతుంది. వీటిని **'శంఖువాకార వృక్షారణ్యాలు'** అని కూడా పిలుస్తారు. ఇక్కడ కొన్ని ప్రభేద వృక్షాలు పెరుగుతాయి. **ఉదా :** స్కాట్స్‌పైన్, స్ప్రూస్, మరియు లార్చ్. అవి సూదీమొనలాంటి ఆకులు కలిగి, శంఖువు ఆకారంలో ఉంటాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**3. మిశ్రమ అడవులు:** ఇవి దక్షిణ కేంద్ర ప్రదేశాలలో కనబడుతాయి. వీటిలో ఆకులు రాల్చు మరియు శంఖువాకార వృక్షాలు పెరుగుతాయి. వాటిలో ఓక్, ఆశ్, ఎల్మ్, పాప్లర్, విల్లో, బీచ్ మొదలగునవి ప్రముఖ వృక్షాలు.

**4. మెడిటరేనియన్ వృక్షజాలం:** ఇవి సామాన్యంగా మెడిటరేనియన్ సముద్ర తీరం పొడవునా కనబడుతాయి. ఇవి వెడల్పు గల ఆకులుండి, సదా పచ్చదనం గల వృక్షజాలం. ఎందుకనగా శరదృతువులో వృక్షాలు తమ ఆకులను రాల్చవు. కార్క్ ఓక్, ఆలివ్, లారెల్ మొదలగు వృక్షాలు ఇక్కడ పెరుగుతాయి.

**5. పచ్చిక బయళ్ళు:** ఇవి దక్షిణ భాగంలోని ఆకులు రాల్చు అరణ్యాలలో కనబడుతాయి. **ఉదా :** హంగేరి, బల్గేరియా, రుమేనియా మరియు యురేసియా. ఇవి విశాలమైన వృక్షాలు మరియు పచ్చిక గల స్టెప్పి వృక్షజాలం.

**6. ఆల్పైన్ వృక్షజాలం:** ఇవి యూరప్ దక్షిణ భాగంలో పర్వత భాగాలలో వ్యాపించాయి. **ఉదా :** ఆల్ప్స్, పిరనీస్, బాల్కన్, కార్పేథియన్ మరియు డినారిక్ పర్వతాలు.




భూపటం 14.6 - స్వాభావిక వృక్షజాలం

Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## 4. వ్యవసాయం, పాడిపరిశ్రమ, చేపల పెంపకం (మత్స్యపరిశ్రమ)

**వ్యవసాయం:** యూరప్‌లో పారిశ్రామికీకరణ తరువాత కూడా వ్యవసాయం ముఖ్య వృత్తిగా రక్షించబడుతోంది. ఈ ఖండం విశాలమైన, సమతలమైన, సారవంతమైన భూమి మరియు ఉత్తమ నీటి పారుదల సౌకర్యాలు కల్గియుండటం వల్ల అదృష్టశాలి. ఇక్కడి శీతోష్ణస్థితి కూడా వ్యవసాయానికి యోగ్యంగా ఉంటుంది.

స్కాండినేవియన్ దేశాలు మినహాయించి, యూరప్‌లోని చాలా దేశాలు వాటి విస్తీర్ణంలో 50శాతం కంటే ఎక్కువ భాగం వ్యవసాయానికి లోబడినవి. యూరప్ సరాసరి వ్యవసాయ సాగుబడి పరిమాణం 10 హెక్టార్లు.

యూరప్ పశ్చిమ దేశాలలో మిశ్రమ వ్యవసాయం రూఢీలో ఉంది. ఇది పంటల సాగుబడి మరియు పశువుల పెంపకం రెండింటినీ కూడి ఉంటుంది. ఇక్కడ వ్యవసాయ భూమిని పశువుల మేతకు, పంటలు పండించడానికి, కోళ్ళపెంపకానికి, పందులు పెంపకం మరియు వివిధ రకాల పండ్లు మరియు కూరగాయలు పండించడానికి ఉపయోగిస్తారు.

మెడిటరేనియన్ శీతోష్ణస్థితి గల దక్షిణ యూరప్ వ్యవసాయమే వేరుగా ఉంటుంది. అది ఏకదళ ధాన్యాలు, పండ్లు, కూరగాయల సాగుబడి మరియు పశువుల పెంపక సంయోజనంతో కూడి ఉంటుంది.

విశాలమైన మార్కెట్‌ను అవలంబించిన విశేష మాదరి వ్యవసాయం అభివృద్ధి చెందింది. అధిక జనసాంద్రత గల నగర ప్రదేశాల సమీప భాగాలలో వాణిజ్యం మరియు ఉత్తమ సంఘటిత వ్యవసాయం కనబడుతుంది. మొత్తానికి యూరప్ ప్రజలలో 10శాతం కంటే తక్కువ భాగం వ్యవసాయ వృత్తిలో పనిచేస్తున్నారు.

ఉన్నత లక్షణాలు, మట్టి, శీతోష్ణస్థితి, మార్కెట్ మరియు వ్యవసాయ కూలీలు లభించడం ఆధారంగా యూరప్‌లోని వివిధ భాగాలలో, వివిధ రకాల పంటలు పండిస్తున్నారు.

**గోధుమలు:** గోధుమలు యూరప్ ప్రముఖ ఆహారపంట. ప్యారిస్ మైదానం, యూరప్ మహా మైదానం, హంగేరి మైదానం, తగ్గు మైదాన దేశాలు మరియు ఇటలీలోని పో నదీ మైదానాలు యూరప్ యొక్క ప్రముఖ గోధుమలు ఉత్పత్తి చేయు ప్రదేశాలు.

**మొక్కజొన్నలు:** ఇవి యూరప్‌లోని రెండవ ప్రముఖ ఏకదళ ధాన్య పంట. ఫ్రాన్స్, ఇటలీ, హంగేరి, జర్మని మరియు స్పెయిన్ మొక్కజొన్నలు పండించు ప్రముఖ దేశాలు. రై అనునది మరొక ఆహార పంట. దీనిని ఎక్కువగా బ్రెడ్ మరియు మద్యపాన తయారీలో ఉపయోగిస్తారు. పోలెండ్, జర్మని, జెక్ మరియు స్లోవేకియా గణతంత్ర దేశాలు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ప్రముఖ రై ఉత్పత్తి చేయు దేశాలు. **బార్లీ** ఉత్పాదనలో కూడా యూరప్ ప్రముఖమైంది. దీనిని ఆహార ధాన్యంగా, పశువుల ఆహారం కొరకు మరియు మద్యం తయారీలో ఉపయోగిస్తారు. కొన్ని చోట్ల ఓట్స్‌ను కూడా పండిస్తున్నారు. అల్ప ప్రమాణంలో వరిని కూడా పండిస్తున్నారు. ఇది వేసవి పంట.

**చక్కెర గడ్డలు మరియు బంగాళ దుంపలు:** ఇవి యూరప్‌లో రెండు ప్రముఖ దుంప (గడ్డ) పంటలు. చక్కెర గడ్డలను చక్కెర తయారీలో మరియు పశువుల ఆహారం కొరకు ఉపయోగిస్తారు.

**బంగాళ దుంపలను** ఎక్కువగా కేంద్ర మరియు తూర్పు యూరప్ మైదానాలలో పండిస్తారు. యూరప్ ప్రపంచంలోనే ఎక్కువ బంగాళ దుంపలను ఉత్పత్తి చేస్తున్నది. **జనుపనార** (Flax) కూడా యూరప్‌లోని ప్రముఖ నార పంట.

యూరప్ కొండల వాలు ప్రదేశాలలో ద్రాక్ష, ఆపిల్, అంజూర, కమలా, నిమ్మ, ద్వీప ద్రాక్ష (ప్లమ్), దానిమ్మ, చెస్ట్‌నట్ మొదలైన పండ్ల వ్యవసాయం కనబడుతుంది. బల్గేరియా గులాబి పూలు, కూరగాయలు మరియు తోటల పెంపకం పంటలకు ప్రసిద్ధమైనది.

**పాడి పరిశ్రమ:** ఇది యూరప్‌లోని మిశ్రమ వ్యవసాయ పద్ధతిలో అత్యుత్తమ వ్యవస్థిత పరిశ్రమ. చల్లటి తేమతో కూడిన కూడిన శీతోష్ణస్థితి, అధిక జనసాంద్రత గల నగరాలు, సువ్యవస్థిత రోడ్లు, రైలు మార్గాల సౌకర్యాలు, అత్యుత్తమ జైవిక సాంకేతిక జ్ఞానాభివృద్ధి, శీతలీకరణం, వాణిజ్యం ఆదర్శ పాడిపరిశ్రమలో యాంత్రీకరణం మరియు యధేచ్ఛగా మేత సరఫరా యూరప్ పాడి పరిశ్రమ అభివృద్ధి ఉత్తేజనంగా ఉంటుంది.



చిత్రం 14.3 – పాడి పరిశ్రమ



Not to be republished © KTBS

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

డెన్మార్క్, నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్, జర్మని మరియు బ్రిటన్‌లలో పాడిపరిశ్రమ ఎక్కువ అభివృద్ధి చెందింది. అయితే డెన్మార్క్ అత్యంత ముఖ్యమైనది. యూరప్ దేశాలు తమ పాడి వస్తువులను ఎగుమతి చేస్తాయి. **ఉదా :** వెన్న, జున్ను, శీతలీకరించిన పాలు, చాక్లెట్లు మొదలైనవి.

**మత్స్య పరిశ్రమ (చేపల పెంపకం):** చరిత్ర పొడవునా యూరప్ మత్స్యపరిశ్రమను తన ఆహారపు ఆర్థికత్వానికి రూఢీ చేసుకొని వచ్చింది. తక్కువ లోతు గల సముద్ర భాగాలలో చేపలు పెంచబడుతున్నాయి. ప్రముఖ మత్స్య పరిశ్రమ ప్రదేశాలు వాయువ్య యూరప్‌లో ఉంటాయి. వాటిలో నార్వే, బ్రిటన్, డెన్మార్క్, స్వీడన్ మరియు జర్మనీ దేశాలు ఉన్నాయి. డాగర్ బ్యాంక్ మరియు గ్రేట్ ఫిషర్ బ్యాంక్ ప్రదేశాలు ఉత్తర సముద్రపు రెండు ప్రసిద్ధ మత్స్యపరిశ్రమల కేంద్రాలయ్యాయి. నార్వే ప్రజలు చేపల పెంపకంలో పరిణితులైనారు.

ధ్రువ ప్రదేశాలలో సీల్ మరియు తిమింగళాలను పట్టుకొంటారు. చాలా ఎక్కువ చేపలు ఉత్పత్తి చేయు మరియు ఎగుమతి చేయుదేశం నార్వే.




**భూపటం 14.7 - యూరప్ చేపల పెంపక వలయం**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వ్యవసాయ భూమి మరియు ఆహార ధాన్యాల కొరతవల్ల యూరప్‌లో చేపలపెంపకం అభివృద్ధి చెందింది.

### 5. ఖనిజాలు మరియు ప్రముఖ పరిశ్రమలు

**ఖనిజాలు :** యూరప్ ఖండంలో వివిధ రకాల ఖనిజాలు, శక్తి వనరులు లభిస్తున్నాయి.

ఈ ఖండంలో కావలసినంత ప్రమాణంలో ముడి ఇనుము ఉత్పాదన అవుతున్నది. యూరప్‌లోని చాలా దేశాలలో ముడి ఇనుము విస్తరించింది. ప్రపంచంలోని 5శాతం ముడి ఇనుము నిక్షేపం ఈ ఖండంలో లభ్యమౌతోంది. ఫ్రాన్స్, జర్మని, బ్రిటన్ మరియు స్వీడన్ దేశాలు ప్రముఖ ముడి ఇనుము ఉత్పాదనా దేశాలు.

బల్గేరియా మరియు పోలెండ్‌లు ప్రముఖ తామ్రం (రాగి) ఉత్పాదనా దేశాలు. యూరప్‌లో పెట్రోలియం మరియు సహజవాయువు సంపద చాలా తక్కువ. ఉత్తరసముద్రం, ఫ్రాన్స్, ఇటలి, నెదర్లాండ్స్ మరియు జర్మని ప్రముఖ పెట్రోలియం ఉత్పత్తిచేయు దేశాలు.




భూపటం 14.8 - యూరప్ ఖనిజాలు



Not to be republished ©KTBS

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

యూరప్ ప్రముఖ విద్యుచ్ఛక్తి సంపన్మూలం నేలబొగ్గు. స్కాండినేవియా మరియు మెడిటరేనియన్ దేశాలు మినహాయించి మిగతా ఖండమంతటా నేలబొగ్గు నిక్షేపాలు విస్తరించాయి. ఉన్నత శ్రేణి బిటుమినస్ నేలబొగ్గు యురోపియన్ రష్యా, జర్మని, బ్రిటన్ దేశాలలో విస్తరించబడి ఉంది. కొన్నిచోట్ల బాక్సైట్ మరియు పొటాస్‌లు కూడా దొరుకుతాయి.

## ముఖ్య పరిశ్రమలు

**ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ:** ఆధునిక యుగం ఇనుము మరియు ఉక్కు యుగం. ఇవి భారీ ప్రమాణ పరిశ్రమలై ఉండి, చాలా ఉప పరిశ్రమలకు అవసరమైన ఇనుము మరియు ఉక్కులను యూరప్ ఉత్పత్తి చేస్తున్నది. యూరప్‌లోని ప్రముఖ ఇనుము మరియు ఉక్కు ఉత్పాదన చేయు దేశాలు: 1) జర్మని: రోర్, సార్, వెసర్ నదీ మైదానాలు మరియు బెర్లిన్ ప్రదేశం. 2) బ్రిటన్: బ్లాక్‌కంట్రి, శెఫీల్డ్, ఈశాన్య తీరం మరియు వేల్స్ ప్రదేశం. 3) ఫ్రాన్స్: లొరైన్ వాయువ్య మరియు తూర్పు సరిహద్దు ప్రదేశాలు. పోలెండ్‌లోని సైలీసియా, ఇటలీలోని పో నదీలోయలు మరియ లంబార్డి మైదానం.

**నూలు (పత్తి) దుస్తుల పరిశ్రమలు:** యూరప్‌లో కూడా అనేక వ్యవసాయాధారిత పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. వాటిలో నూలు వస్త్రాల (దుస్తులు) పరిశ్రమ కూడా ఒకటి యూరప్ ఖండమంతటా పత్తి (నూలు) మిల్లులు ఉన్నాయి. ముడిపత్తిని విదేశాలనుండి దిగుమతి చేసుకుంటారు. బ్రిటన్ ఆధునిక నూలు వస్త్రాల పరిశ్రమ ఉద్భవస్థళం. అక్కడి లంకాషైల్, చెషై మరియు డర్బిషైర్‌లు ప్రముఖ పత్తి యంత్రాల కేంద్రాలు. జర్మని, ఫ్రాన్స్‌లు ఇతర ప్రముఖ పత్తి జవుళి వస్తువులను ఉత్పత్తి చేయు దేశాలు.

ఉన్నత శ్రేణి రేష్మ (పట్టు) బట్టలు, ఉన్నిబట్టలు మరియు కృత్రిమ నారబట్టలకు బ్రిటన్, జర్మని, ఫ్రాన్స్, బెల్జియం మరియు ఇటలీ దేశాలు ప్రసిద్ధి చెందాయి.

**ఓడల తయారీ పరిశ్రమ:** ఇదొక భారీ ప్రమాణ ఇంజనీరింగ్ మరియు విశేషంగా జోడించు పరిశ్రమ. సాంకేతిక జ్ఞానాభివృద్ధి, ఉత్తమ రేవుల సౌకర్యం, పారిశ్రామికాభివృద్ధి మొదలగునవి. ఈ పరిశ్రమ అభివృద్ధికి ప్రోత్సాహదాయకమయ్యాయి. యూరప్‌లో జర్మని ప్రముఖ ఓడల తయారీ దేశం. స్వీడన్, బ్రిటన్ మరియు ఫ్రాన్స్‌లు యూరప్‌లోని ఇతర ఓడల తయారీ దేశాలు.

**స్వయంచాలక వాహనాల పరిశ్రమ:** ఇది కార్లు, ట్రక్కులు, బస్సులు, స్కూటర్‌లు మొదలైనవి మరియు మోటార్ ఇంజిన్ సహాయంతో చలించు ఏదైనా ఇతర వాహనాలను తయారు చేయు పరిశ్రమ. ఇదొక జోడించు పరిశ్రమ. అత్యుత్తమ సాంకేతిక మరియు ఖర్చుతో కూడుకొన్న పరిశ్రమ. జర్మని, ఫ్రాన్స్, ఇటలీ మరియు బ్రిటన్ యూరప్‌లోని ప్రముఖ స్వయంచాలక వాహన తయారీ పరిశ్రమల దేశాలు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## 6. యూరప్ ప్రముఖ పారిశ్రామిక ప్రదేశాలు

యూరప్ ప్రముఖ పరిశ్రమలు మరియు పారిశ్రామిక కేంద్రాలు ఒక రకమైన త్రిభుజ రూపంలో కేంద్రీకరణం చెందాయి. దీనిని యూరప్ పారిశ్రామిక హృదయం అంటారు. ఈ త్రిభుజం ఉత్తర సముద్రంనుండి పోలెండ్ మధ్యభాగం మరియు దక్షిణాన ఇటలీలోని 'పో' నదీలోయలనుండి ఉత్తరాన స్వీడన్ దేశంవరకు వ్యాపించాయి.

యూరప్ ప్రముఖ పారిశ్రామిక వలయాలు కింది విధంగా ఉంటాయి.

1. బ్రిటన్ పారిశ్రామిక వలయం.
2. పశ్చిమ త్రిభుజ పారిశ్రామిక వలయం.
3. ప్యారిస్ పారిశ్రామిక వలయం, దీనిని "ఫ్రాన్స్ పారిశ్రామిక హృదయం" అంటారు.
4. లోరైన్ సార్ పారిశ్రామిక వలయం.
5. రైన్ నది యొక్క పైలోయల వలయం.
6. సైలేసియా యొక్క పైలోయల వలయం.
7. దక్షిణాన స్కాండినేవియా వలయం స్టాక్‌హోమ్‌ను కల్గిఉంది.
8. తూర్పు జర్మని నుండి ఈశాన్య జెక్ మరియు స్లోవేకియా వలయం.
9. ఉత్తరాన ఇటలీ పారిశ్రామిక వలయంలో పో నదీ మైదానం.

## 7. జనాభా

యూరప్ భౌగోళిక క్షేత్రాలను పోల్చి చూసినప్పుడు వాటి జనాభా ఎక్కువగా ఉంటుంది. యురోపియన్ రష్యాను మినహాయించి ప్రపంచంలోని 11శాతం భూభాగం కల్గి ఉంది. అయితే ప్రపంచంలోని ఐదింట ఒక భాగమంత కల్గి ఉంది. యూరప్ మొత్తం జనాభా 738.2 మిలియన్‌లు (2010). ఇందులో నగర జనాభా భాగం ఎక్కువ.

**విస్తరణ:** యూరప్‌లో జనాభా సమానంగా విస్తరించలేదు. జర్మని, బ్రిటన్, ఇటలి మరియు ఫ్రాన్స్‌లు యూరప్ జనభరిత దేశాలు. వాయువ్య యూరప్ జనసాంద్రత తక్కువ. ఆల్ప్స్, కకాసస్, తక్కువ పొడి ప్రదేశంగల ఆగ్నేయ యూరప్ భాగాలలో కూడా జనసాంద్రత తక్కువగా ఉంటుంది.



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

బెల్జియం, లక్షంబర్గ్, నెదర్లాండ్స్ మొదలగునవి యూరప్‌లోని అధిక జనసాంద్రత గల దేశాలు. దీనికి ముఖ్య కారణం పారిశ్రామికీకరణం, రవాణా సౌకర్యాలు, సహజ వనరులు మరియు సాంకేతిక జ్ఞాన ప్రగతి.

**జనాభా అభివృద్ధి:** యూరప్‌లోని చాలా దేశాలు తక్కువ మరియు తగ్గు ముఖం పడుతున్న జనాభా వృద్ధి లక్షణాలతో కూడినాయి. జనాభా అభివృద్ధి ఒకచోటనుండి మరోచోటికి మారుతుంటుంది.

**వలసలు:** గడచిన 200 సంవత్సరాలలో యూరోపియన్లు వేరే దేశాలకు వలసలు వెళ్ళారు. మరియు అనేక కారణాలతో వేరే దేశ ప్రజలు యూరప్‌కు వలసలు వచ్చి అక్కడే స్థిరపడ్డారు.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం వివిధ ఖండాలు మరియు దేశాలనుండి ప్రజలు బ్రిటన్‌కు వలసవచ్చారు. వారిలో ఎక్కువగా ఇటలీవారున్నారు.

©KTBS Not to be republished




భూపటం 14.9 - యూరప్ జనసాంద్రత



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్లు వేర్వేరు దేశాలకు వలసలు వెళ్ళారు. పోలెండ్, రుమేనియా, హంగేరి, జెక్, స్లోవేకియా మరియు యుగొస్లోవియాలలో జర్మన్లు అల్పసంఖ్యాకులుగా కనబడుతారు.

**జనసాంద్రత:** యూరప్‌లో జనసాంద్రత వైవిధ్యమయంగా ఉంటుంది. తీవ్ర అభివృద్ధి చెందిన నెదర్లాండ్స్‌లో ప్రతి చ.కి.మీ.కు 950 మంది ఉండగా, ఐస్‌ల్యాండ్‌లో ప్రతి చ.కి.మీ.కు ముగ్గురు మాత్రమే ఉన్నారు. ఉత్తర యూరప్‌లోని తగ్గు ప్రదేశం చాలా ఎక్కువ జనసాంద్రత కల్గి ఉంటుంది.

పారిశ్రామిక జిల్లాలు, బెల్జియం మరియు జర్మనీ నేలబొగ్గు గల ప్రదేశాలు, గ్రేటర్ లండన్, నెదర్లాండ్స్, రైన్ నదీ మైదానం, ఉత్తర ఇటలి మరియు స్పెయిన్ కోస్తా (తీర) ప్రదేశాలు యూరప్‌లోని చాలా ఎక్కువ జనసాంద్రత గల ప్రదేశాలు.

మధ్య ఫ్రాన్స్, పర్వతమయ ప్రదేశాలు, బాల్కన్ వలయం మరియు స్కాట్లండ్‌లోని ఉన్నత భాగాలు విస్తారమైన జనసాంద్రత గల ప్రదేశాలు.

**కొత్తపదాలు**

ఆల్పైన్, ఆల్ప్స్, స్వయంచాలక, జనుపనార, కావలుమయం, హిమ పర్వతాలు, సాగరీయ శీతోష్ణస్థితి, మాసిఫ్, మెసెట, వలసలు, పర్యాయ ద్వీపం, టైగా, జవుళి పరిశ్రమ.

**మీకు తెలిసుండనీ**

*1 స్కాండినేవియా : యూరప్‌లోని ఉత్తరభాగమై, నార్వే, స్వీడన్ మరియు ఫిన్‌ల్యాండ్‌లతో కూడి ఉంది.*

*2 బ్రిటన్ లేదా గ్రేట్ బ్రిటన్ : యూరప్‌లోని చాలా పెద్ద ద్వీపమై ఉండి ఇంగ్లాండ్, స్కాట్లండ్, వేల్స్ పర్వతాలతో కూడి ఉంది. ఉత్తర ఐర్లాండ్‌ను కలుపుకొని, ఇది సంయుక్త రాష్ట్రం (యు.కె.) అయింది.*

*3 సుమారు 500 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం యూరప్‌ను ప్రపంచ హృదయ భాగమని పిలువబడేది.*

*4 బ్లాక్ ఫారెస్ట్ అనునది అడవి కాదు. అదొక పర్వత ప్రదేశం. అది దక్షిణ జర్మనీలో ఉంది. దీని లోపలి భాగం దట్టమైన అడవితో చీకటిగా ఉండటంవల్ల దానికి ఈ పేరు వచ్చింది.*



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 యూరప్ నైసర్గిక ఉనికిని తెల్పండి.
2 "యూరప్‌ను ఆసియా పర్యాయద్వీపం" అంటారు ఎందుకు?
3 యూరప్ నైసర్గిక ప్రదేశాలను తెల్పండి.
4 యూరప్‌లోని ప్రముఖ పర్వతాలు మరియు శిఖరాలను తెల్పండి.
5 యూరప్‌లోని ప్రముఖ శీతోష్ణస్థితి ప్రదేశాలేవి?
6 యూరప్‌లోని సహజ వృక్షజాలం రకాలను తెల్పండి.
7 యూరప్‌లో ప్రసిద్ధ పాడి పరిశ్రమ దేశాలను పేర్కొనండి.
8 యూరప్‌లోని ప్రముఖ ఆహార పంటలేవి?
9 యూరప్‌లోని ప్రముఖ చేపల పెంపకం (మత్స్యపరిశ్రమ) వలయాలను తెల్పండి.
10 యూరప్‌లోని ప్రముఖ ఖనిజాలేవి?

***కార్యాచరణాలు***

*1 భూపటంలో యూరప్ ఖండ ప్రముఖ నైసర్గిక ప్రాంతాలను గుర్తించండి.*

*2 భూపటంలో ఉపాధ్యాయుల సహాయంతో యూరప్ ఖండ ప్రముఖ పర్వతాలు, శిఖరాలను గుర్తించండి.*

*3 మీరు నివసిస్తున్న చుట్టు ప్రక్కల స్థలాలను గమనించి, అక్కడి భూస్వరూపాలు, వృక్షజాలం మరియు పంటల పట్టిక తయారు చేయండి.*

*4 భూపటంలో యూరప్ దేశాల రాజధానుల పేర్లు, పర్యాటక కేంద్రాలు మరియు పారిశ్రామిక ప్రదేశాలను గుర్తించండి.*

©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 15 | ఆఫ్రికా-కేంద్రీయ భూఖండం |
|---|---|

**పాఠం పరిచయం**

ఈ పాఠంలో మీరు ఆఫ్రికా నైసర్గిక ఉనికి, విస్తీర్ణం, భౌతిక స్వరూపాలు నైసర్గిక లక్షణాలు, నదుల వ్యవస్థ, శీతోష్ణస్థితి, సహజ వృక్షజాలం మరియు ప్రాణుల సంపదలు, వ్యవసాయం, పరిశ్రమలు, విలువైన ఖనిజాలు, జనాభా అభివృద్ధి, విస్తరణ మరియు జనసాంద్రతల గురించి తెలుసుకుంటారు.

**సామర్థ్యాలు**

1 ఆఫ్రికా ఖండ ఉనికి, విస్తీర్ణం, భూస్వరూపాలు మరియు నైసర్గిక లక్షణాలు తెలుసుకుంటారు.

2 ఆఫ్రికాలో ప్రముఖ నదుల వ్యవస్థ, శీతోష్ణస్థితి మరియు శీతోష్ణస్థితి ప్రదేశాలు, సహజ వృక్షజాలం మరియు ప్రాణుల సంపదలను గురించి తెలుసుకుంటారు.

3. వ్యవసాయం, పరిశ్రమలు మరియు విలువైన ఖనిజాలను గురించి తెలుసుకోగలరు.

4 ఆఫ్రికా జనాభా, అభివృద్ధి, విస్తరణ మరియు జనసాంద్రత, గురించి తెలుసుకోగలరు.

© KTBS Not to be republished

❀ **పీఠిక:** ఆఫ్రికా ఖండం ఆసియా తరువాత ప్రపంచలోని రెండవ అత్యంత పెద్ద ఖండం. ఇది జనాభాలో రెండవ స్థానంలో ఉంది. ఇటీవలి కాలం వరకు ఆఫ్రికా ఖండాన్ని చీకటి ఖండం అని పిలిచేవారు. దీనికి కారణం ఈ ఖండంలో ప్రధానంగా నల్లజాతివారు ఉండటం కాదు, అందులో పీఠభూములు, సముద్ర తీరం వరకు విస్తరించి ఉండటం, ఉత్తరంలో సహారా ఎడారి ఉండి, అది బయటి ప్రపంచానికి చాలా కాలం వరకు పరిశోధనలకు లోనుకాకుండా మిగిలింది. ఈ ఖండం 52 దేశాలు కల్గి ఉంది.

## 1. ఉనికి, విస్తీర్ణం మరియు భౌతిక స్వరూపాలు

**ఉనికి:** ఆఫ్రికా ఖండం $37^0$ ఉత్తర మరియు$35^0$ దక్షిణ అక్షాంశాలు అదేవిధంగా $17^0$ పశ్చిమం మరియు $50^0$ తూర్పు అదేవిధంగా రేఖాంశాం మధ్య వెలసింది. ఆఫ్రికా ఖండ పశ్చిమ భాగంలో భూమధ్య రేఖ ఉత్తర దక్షిణంగా సాగిపోతుంది. ప్రత్యేక విషయం ఏమనగా ఈ ఖండంలో కర్కాటక రేఖ మరియు మకర సంక్రాంతి వృత్తం రెండూ సాగిపోతాయి. భూమధ్య రేఖ హెచ్చుతక్కువగా ఈ ఖండం మధ్యభాగంలో సాగిపోవడంవల్ల, దీనిని 'కేంద్రీయ భూఖండం' అంటారు.

**విస్తీర్ణం:** దీని మొత్తం విస్తీర్ణం30.4 మిలియన్ చ.కి.మీలు. ఇది దక్షిణోత్తరంగా 8000 కి.మీ. పొడవు మరియు తూర్పు - పడమంగా 7400కి.మీ. వెడల్పు ఉంటుంది. అల్-ఘిరమ్ (టునిసియా) ఆఫ్రిక ఉత్తర తుదికాగా, అగుల్ హాస్ (దక్షిణ ఆఫ్రికా) దక్షిణ తుది అయింది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




*భూపటం 15.1- ప్రపంచంలో ఆఫ్రికా ఉనికి*




*భూపటం 15.2 - ఆఫ్రికా ఖండ ఉనికి మరియు భూ స్వరూపాలు*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**భౌతిక స్వరూపాలు:** ఆఫ్రికాలోని చాలా భూభాగం ఏదో ఒక సముద్రం లేదా మహాసముద్రాలతో చుట్టూ ఆవరించబడి ఉంది. ఉత్తరంలో మెడిటరేనియన్ సముద్రం, పశ్చిమాన అట్లాంటిక్ మహా సముద్రం, తూర్పున ఎర్రసముద్రం మరియు హిందూ మహాసముద్రం చుట్టూ విస్తరించాయి. పూర్వం ఈ ఖండంలోని ఈశాన్య భాగం సినాయ్ పర్యాయ ద్వీపంతో ఆసియాలో కలపబడి ఉండేది. ఇప్పుడు అది సూయెజ్ కాలువ నుండి వేరుచేయబడింది. జిబ్రాల్టర్ జలసంధి నుండి యూరప్ ఖండం మరియు ఎర్రసముద్రం నుండి అరేబియా పర్యాయ ద్వీపం ఆఫ్రికానుండి వేరు చేయబడినది. ఆఫ్రికా ఖండ సుముద్రతీరం 30500 కి.మీ.ల పొడవు ఉంది.

## 2. నైసర్గిక లక్షణాలు

ఆఫ్రికా ఖండ నైసర్గిక లక్షణాలు వాటి ఆంతరిక నిర్మాణాల ప్రతి బింబాలయ్యాయి. మొత్తం ఖండాన్నే విశాలమైన పీఠభూమిగా పరిగణించడమైంది. అది పురాతన స్ఫటికశిలలతో నిర్మాణమయింది. అది సన్నటి సముద్రపు అంచులతో తక్కువ ఎత్తుగా ఉన్న పీఠభూమి. అందువల్ల ఈ ఖండం లోపలికి ప్రవేశించడం కష్టం. ఈ ఖండంలోని పీఠభూమి ఆగ్నేయ భాగంలో ఎత్తుగా ఉండి, ఈశాన్యంలో మృధువైన ఏటవాలు కల్గి ఉంది. ఆఫ్రికా ఖండం విస్తీర్ణంతో పోల్చినప్పుడు అది ఇతర ఖండాల కంటే తక్కువ ఎత్తుగల పర్వతాలు మరియు తగ్గ (లోతైన) మైదానాలు కల్గి ఉంది.



*భూపటం 15.3 - మహా సీళులోయ*

ఆఫ్రికా సముద్ర తీరం హెచ్చు తక్కువ నేరుగా ఉంటుంది. అది కొన్ని పెద్దతగ్గ మైదానాలు, సహజ ఓడరేవులు మరియు అఘాతాలు కల్గి ఉంటుంది. అక్కడ ఎటువంటి ఖాతం(Bay) మరియు లోపలికి చాచులు లేవు. సముద్రతీరం లోపలి భాగాలు లోతుగా కత్తరించునట్లుంటాయి.

**మహా సీళు లోయ:** రెండు సాధారణ స్తరభంగాలు (ఇరుకైన పొరలు) లేదా రెండులోతుల మధ్య భూభాగం కుదించడంవల్ల నిర్మాణమైన సమతలం గల లోయను సీళులోయ అంటారు. ఆఫ్రికాలోని సీళులోయ చాలా పొడవైనది (6900 కి.మీ.) అందువల్ల దీనిని 'మహా సీళులోయ' అని పిలుస్తారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




**భూపటం 15.4 - ఆఫ్రికా నైసర్గిక లక్షణాలు**

ఆంగ్ల అక్షరం Y ఆకారంలోగల చాలా పెద్ద సీళులోయ ఆఫ్రికా ఖండం లేచి కనబడు చాలా స్పష్టమైన నైసర్గిక లక్షణం. ఇది దక్షిణ మొజాంబిక్ నుండి ప్రారంభమై మాలవి, టాంజేనియా, కీన్యా మరియు ఇథియోపియాల ద్వారా సాగి, ఎర్ర సముద్రం వరకు వ్యాపించింది. అక్కడి నుండి క్యూబా ఖారి, మృత సముద్రం మరియు గాలిలీ సముద్రంనుండి కొనసాగి జోర్డాన్‌లోని సిరియాలోయలో అంత్యమవుతుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ఆఫ్రికా తగ్గు ప్రదేశాలు :** ఆఫ్రికా ఖండంలో ఐదు ప్రముఖ తగ్గు ప్రదేశాలుంటాయి. వాటి వివరాలు కింది విధంగా ఉంటాయి.

1. **సూడాన్ తగ్గు ప్రదేశం** ఇది తెలుపు మరియు నీలం నైలు నదులు ప్రవహించు ప్రదేశం. ప్రపంచంలోనే చాలా విస్తారమైన ఈ సౌడు (జవుగు) భూమిని 'సడ్' (Sudd)అని పిలుస్తారు.

2. **చాడ్ తగ్గు ప్రదేశం** ఇది చాడ్ సరోవరంతో ఆవరించబడి ఉంటుంది. ఇది కూడా సౌడు (జవుగు) ప్రదేశమై ఉంది. దీనిని సహారా ఎడారి ఆక్రమిస్తున్నది.

3. **జోఫ్ (Djouf) తగ్గు ప్రదేశం** ఇది సహారా ఎడారి పశ్చిమ భాగాలతో కూడుకొని ఉండి, మారిటానియామాలి సరిహద్దు పొడవునా కావలసినంత విస్తరించింది. దీనిద్వారా నైజర్ నది ప్రవహిస్తుంది.

4. **కాంగో (జైరె) తగ్గు ప్రదేశం** ఇది ఒక నిర్మాణాత్మక భూస్వరూపమై ఉండి. చుట్టూ పీఠభూమితో ఆవరించబడి ఉంది. ఇదొక అటవీప్రదేశం.

5. **కలహరి తగ్గు ప్రదేశం** ఇది చాలావరకు ఎడారి మరియు స్టెప్పీస్ పచ్చిక మైదాన ప్రాంతం. ఇది చుట్టూ పీఠభూములతో ఆవరించి ఉంది.

**సరోవరాలు:** ఆఫ్రికా ఖండం ఆర్థిక సామర్థ్యం పెంచు అనేక సరోవరాలు కల్గి ఉంది. వాటిలో ఎనిమిది ముఖ్యమైనవి, తూర్పు ఆఫ్రికా ఖండంలో అతి పెద్ద మరియు లోతైన సరోవరాలున్నాయి. అవన్నియు సాధారణంగా సీళు లోయలతో సంబంధం కల్గి ఉంటాయి. సీళులోయ పశ్చిమాన అల్బర్ట్, ఎడ్వర్డ్, కివు, టాంగనిక మరియు న్యాస సరోవరాలుంటాయి. అవే కాకుండా సీలు లోయ తూర్పున రుడాల్ఫ్ (టుర్కాన్), నట్రోన్ మరి యు ఇయాసి సరోవరాలున్నాయి.




*భూపటం 15.5 - ఆఫ్రికా తగ్గు ప్రదేశాలు*

టాంగనిక సరోవరం ప్రపంచంలోని రెండవ పెద్ద సరోవరం అది సుమారు 1,436 మీ.లోతు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఉంటుంది. సీళులోయ రెండు వరుసల మధ్యగల విక్టోరియా సరోవరం ఆఫ్రికాలోని చాలా పెద్ద సరోవరం. అది సుమారు 69,481 చ.కి.మీ. విస్తారంగా ఉంటుంది. అక్కడి నుండి నైలు నది ఉద్భవిస్తుంది.

**పర్వతాలు:** ఆఫ్రికా ఖండంలో చాలా పర్వతాలు ఉన్నాయి. ఆఫ్రికా సమతలమైన మైదాన ప్రాంతాలలో అక్కడక్కడ కొన్ని చిన్నచిన్న కొండ శ్రేణులు ఉన్నాయి. వాటిలో అట్లాస్ సరళి, డ్రేకన్స్ బర్గ్ పర్వతం మరియు కిలిమంజారో పర్వతాలు ప్రముఖమైనవి.

**అట్లాస్ సరళి:** ఇవి మన భారతదేశ హిమాలయా పర్వతాలలాగా ముడుత పర్వతాలు, ఇవి దక్షిణ యూరప్ పర్వతాలు కొనసాగింపు అయ్యాయి. మౌంట్ టాబ్కాల్ ఎత్తైన శిఖరం . అట్లాస్ సరళులు అల్జీరియా, మొరాకో మరియు టునీసియాలలో వ్యాపించాయి.

**డ్రేకన్స్ బర్గ్ పర్వతాలు:** ఆఫ్రికా ఖండ ఆగ్నేయ సముద్ర తీరం పొడవునా ఇవి వ్యాపించాయి. ఇవి పేరుకు మాత్రమే పర్వతాలు, కాని పీఠభూముల ఏటవాలు అంచులు.

**కిలిమంజారో పర్వాతాలు:** ఈ పర్వత శ్రేణి ఆఫ్రికాలోని తూర్పుభాగంలో ఉంటుంది. ఇది ఆఫ్రికా ఖండంలోని చాలా ఎత్తైన శిఖరం కల్గి ఉంది. దాని ఎత్తు 5,895 మీటర్లు. ఇది భూమధ్య రేఖకు సమీపంలో ఉన్ననూ, దీని శిఖరం ఎల్లప్పుడూ హిమం (మంచు)తో కప్పబడి ఉంటుంది. దానికి కారణం దాని ఎత్తు.



**చిత్రం 15.7 - ఆఫ్రికా కిలిమంజారో పర్వతాలు**

పైన తెలియజేసినవే కాకుండా ఆహాగ్గార్, టిబెస్టి, రువెంజోరి, కేప్ సరళి మరియు తూర్పు ఆఫ్రికా సరళులు ఆఫ్రికాలోని ఇతర పర్వతాలు.

*ఆఫ్రికాలో అత్యంత ఎత్తైన శిఖరం కిలిమంజారో మరియు అత్యంత తగ్గు ప్రదేశం అసల్ (జిబోటి) సరోవరం.*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**సూయెజ్ భూకంఠం:** రెండు విశాలమైన భూభాగాలను కలుపు మరియు రెండు జలరాశులను వేరుచేయు భూభాగాన్ని "భూకంఠం" అంటారు. అలాంటి వాటిలో సూయెజ్ భూకంఠం ముఖ్య మైనది.

సూయెజ్ భూకండం మెడిటరేనియన్ సముద్రం మరియు ఎర్ర సముద్రాల మధ్య ఇరుకైన భూభాగం అది ఆఫ్రికా మరియు ఆసియా ఖండాలను కలుపుతున్నది. ప్రస్తుత ఆఫ్రికా ఖండంలోని దేశాలలో ఒకటైన ఈజిప్ట్ దేశానికి ఈ భూకంఠ భాగం కలిసింది మరియు ఆఫ్రికా ఈశాన్య భాగంలో ఉంది. అది సూయెజ్ కాలువ నిర్మించడానికి అనుకూలమైంది. ఈ కాలువ అసాధారణ మానవ నిర్మితమైనది. అది మెడిటరేనియన్ సముద్రం మరియు ఎర్రసముద్రాలను కలుపుతున్నది. ఇది ప్రపంచలోనే ఎక్కువ ఓడలు సంచరించు ముఖ్య మహాసముద్రమార్గమై ఉండి, యూరప్ మరియు ఆసియాలను తక్కువ అంతరంలో కలుపుతున్నది.

©KTBS Not to be republished




భూపటం 15.6 - ఆఫ్రికా సూయెజ్ భూకంఠం




భూపటం 15.7 - ఆఫ్రికా సూయెజ్ కాలువ



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

# 3. జల వనరులు

## ఆఫ్రికా నదులు

ఆఫ్రికా ఖండం నదుల వ్యవస్థ తనదే అయిన వైశిష్ట్యం కల్గి ఉంది. చాలా నదులు తమ పైకనుమ (లోయల)ల యోగ్యమైన, లోతైనగుహలతో నిర్మాణమయ్యాయి. జలపాతాలు త్వరిత ప్రవాహాలు (Rapids) కల్గి ఉంటాయి. వర్షాలు ఋతుకాలిక విస్తరణ పరిణామంగా తాత్కాలికంగా కురుస్తాయి. ధారాళమైన నౌకాయానానికి అనుకూలంగా లేవు. జీవనదులు తక్కువ. ఇక్కడ లోపలి ప్రాంత నదులే ఎక్కువ.

ఆఫ్రికా ఖండం నాలుగు ముఖ్య నదులు కల్గి ఉంది. అవి నైలు, కాంగో (జైరె), నైజర్ మరియు జాంబెజి నదులు.

సెనెగల్, ఆరెంజ్ మరియు లింపోపోలు ఆఫ్రికా ఖండ ఇతర మహత్తర నదులు.

**నైలు నది:** నైలునది ప్రపంచ అతి పొడవైన నది. ఇది 6,650 కి.మీ. పొడవు ప్రవహిస్తుంది. విక్టోరియా సరోవరంలో నైలునది ఉద్భవించి, సహారా ఎడారి గుండా ఉత్తరాభిముఖంగా ప్రవహించి, మెడిటరేనియన్ సముద్రంలో కలిసిపోతుంది. నైలునది మైదానం అత్యంత సారవంతమైనది వేలాది మంది జీవనానికి సహకారియై, ప్రజలు దాని నీటిని నీటిపారుదలగా ఉపయోగిస్తూ జీవనం సాగిస్తున్నారు. అల్-గజల్ అనునది ఎడమవైపు ఉపనది. సూబత్, నీలినైలు మరియు అట్బార అనునవి కుడివైపు ఉపనదులు.

నీలి నైలు నది థానా సరోవరంలో (ఇథియోపియా) ఉద్భవించి, కార్టోమ్ అనుచోట తెలుపు నైలు నదిలో కలుస్తుంది. నైలు నది ప్రపంచంలోనే ప్రసిద్ధ సారవంత భూమిని ఏర్పరిచి (నిర్మించి) నది. ఈ నదికి నిర్మించిన ఆనకట్టలలో అస్వాన్ అనకట్ట పెద్దది.

**కాంగోనది:** కాంగో లేదా జైరె నది ఆఫ్రికాలోని రెండవ పొడవైన నది. ఆఫ్రికా ఖండ ప్రజలు ఈ నదిని వివిధ రకాల పేర్లతో పిలుస్తారు. దీని ఉద్భవస్థానంలో ఈ నదిని **లు ఆపులా** అని మరియు మిగిలిన బోట్ల **లు ఆలాబ** అని పిలుస్తారు.

కాంగోనది భూమధ్య రేఖకు సమీపంలో ఉద్భవించి మొదట ఉత్తరంవైపు, తరువాత నైఋతివైపు 4,640 కి.మీ దూరం ప్రవహిస్తూ అట్లాంటిక్ మహాసముద్రంలో కలుస్తుంది ఇది ఆఫ్రికా మధ్య భాగంలోని భూమధ్యరేఖ అడవుల మధ్య ప్రవహిస్తుంది. ఇది ప్రసిద్ధ లివింగ్‌స్టన్ జలపాతాన్ని నిర్మిస్తున్నది. అయితే నది సారవంత భూమిని కలిగిలేదు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




©KTBS
Not to be republished

*భూపటం 15.8- ఆఫ్రికా నదులు*

**నైజర్ నది:** ఇది ఆఫ్రికా ఖండంలోని మూడవ పొడవైన నది. ఈ నది పశ్చిమ కోస్తా (తీర) ఎత్తైన భాగంలో ఉద్భవించింది ఇది కూడా అట్లాంటిక్ మహాసముద్రంలో కలుస్తుంది. ఇది సంవత్సరం పొడవునా ప్రవహించు నది కాదు. ఈ నది పొడవు 4000 కి.మీ



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 15.2 - విక్టోరియా జలపాతం

**జాంబెజి నది:** ఇది ఆఫ్రికా ఖండంలోని నాల్గవ ప్రముఖ నది. ఇది ఆఫ్రికాలోని దక్షిణ భాగంలో గల మహత్వమైన నది. ఇది కేంద్ర ఆఫ్రికా ప్రదేశంలో పుట్టి, ఆగ్నేయం వైపు ప్రవహిస్తూ, హిందూ మహాసముద్రంలో కలుస్తుంది. ఇది తన ప్రాంతం పొడవుగా కావలసిన త్వరిత ప్రవాహం మరియు జలపాతాలు ఏర్పరచుతుంది. వాటిలో అత్యంత ప్రసిద్ధమైనది విక్టోరియా జలపాతం. ఈ నది చాలాలోతైన గుహల ద్వారా ప్రవహిస్తుంది. వాటిలో **'కరిబ గుహ'** ప్రసిద్ధమైనది. ఈ నది పొడవు సుమారు 3,500 కి.మీ.లు

**సెనెగల్ నది:** ఇది గినియా ఫౌటా జాల్లోన్ పీఠభూమిలో ఉద్భవిస్తుంది. అనంతరం వాయువ్యానికి సుమారు 1,640 కి.మీ ప్రవహించి, చివరకు అట్లాంటిక్ మహాసముద్రంలో కలుస్తుంది. ఇది మారిటానియా మరియు సెనెగల్ ప్రాంతాల మధ్య సరిహద్దుగా ప్రవహిస్తుంది.

## 4. శీతోష్ణ స్థితి, సహజ వృక్షజాలం, జంతు సంపద

**శీతోష్ణస్థితి:** అత్యంత పొడవు మరియు వెడల్పు గల ఆఫ్రికా ఖండం ఉత్తరార్ధగోళం మరియు దక్షిణార్ధగోళాలలో విస్తరించింది. అందువల్ల ఇది కేంద్రీయ భూఖండమని పిలువబడింది. ఈ భూఖండం మధ్య భాగంలో భూమధ్య రేఖ సాగిపోవడం వల్ల సూర్య కిరణాలు నిటారు (లంబం)గా ప్రసరిస్తాయి. అందువల్ల ఈ ఖండంలో ఉష్ణవలయ శీతోస్థితి ఉంటుంది. దీనికితోడు మరికొన్ని అంశాలు ఆఫ్రికా శీతోష్ణస్థితిపై ప్రభావం చూపుతాయి. **ఉదా:-** ఎత్తైన పర్వతాలు ఉండటం, మహా సముద్రాల ప్రవాహాలు తూర్పు పడమరకు ఎక్కువ విస్తరణ మరియు స్వరూపాలు సహారా పశ్చిమ అంచు పొడవునా ప్రవహించు (కెనరి ప్రవాహం) మరియు కలహరి యొక్క పశ్చిమ కోస్తాకు పొందు కొనునట్లు ప్రవహించు శీతసాగరం (బెంగ్వల ప్రవాహం) ప్రవాహాలు కోస్తా (తీర) తగ్గు ప్రదేశాలకు పొందుకొని ఉన్న భాగాల ఉష్ణోగ్రతను తక్కువ చేస్తాయి ఈ రెండు శీతల ప్రవాహాలుండటం వల్ల, అవి ఎక్కువ తేమాంశం తీసుకు రాలేవు. అయితే ఆగ్నేయ కోస్తాకు పొందుకొని ప్రవహించు మొసాంబిక్ ఉష్ణ సాగర ప్రవాహం ఎక్కువ తేమాంశం తేవడంతోపాటు వర్షాలు కురిపిస్తాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఎత్తైన పర్వతాలు లేకుండుట మరియు శీతోష్ణస్థితి యొక్క ఇతర ప్రదేశాల కొరత కూడా ఇక్కడ ఉష్ణవలయ వాయువుల ధారాళమైన చలనాలకు అనుకూలం చేస్తాయి అందువల్ల శీతోష్ణస్థతిలోని మార్పులు నిధానంగా సాగుతాయి.

ఆఫ్రికా శీతోష్ణస్థితిపై వర్షపాతం మహత్తర పాత్ర వహిస్తున్నది. భూమధ్య రేఖ దగ్గర వర్షపాతం ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రదేశంలో వార్షిక సరాసరి వర్షపాతం 200 సెం.మీ కురుస్తుంది. భూమధ్య రేఖ నుండి వెళ్ళేకొద్దీ వర్షపాతం తక్కువ అవుతుంది. సహారా, కలహారి మరియు నమీబియా ప్రదేశాలలో వర్షపాతం కేవలం 15 సెం.మీ కురుస్తుంది. అదేవిధంగా ఆఫ్రికాలోని క్యామరోన్ అత్యంత తేమ ప్రదేశమై ఉండి, వార్షిక సరాసరి వర్ష పాతం 1016 సెం.మీ పొందుతోంది.

శీతోష్ణస్థితి పరిస్థితుల ఆధారంగా ఆఫ్రికా ఖండాన్ని ఎనిమిది వలయాలుగా విభజించారు. అవి కింది విధంగా ఉన్నాయి.

1. భూమధ్య రేఖ తేమ ప్రదేశం
2. సవన్నా మాదరి శీతోష్ణస్థితి ప్రదేశం.
3. ఉష్ణవలయ ఎడారి ప్రదేశం.
4. మెడిటరేనియన్ ప్రదేశం
5. సమశీతోష్ణగడ్డిభూముల ప్రదేశం
6. ఎత్తైన శీతోష్ణస్థితి ప్రదేశం
7. ఆర్ద్ర ఉపఉష్ణవలయం
8. పొడి (శుష్క) చలికాలం గల ఉపఉష్ణ వలయం

**1. భూమధ్య రేఖ తేమ ప్రదేశం :** ఇది భూమధ్యరేఖకు రెండు వైపులా వ్యాపించిన తగ్గు ప్రదేశం మరియు కాంగొ మైదానంనుండి గిని ప్రదేశం వరకు విస్తరించింది. ఇక్కడ శీతోష్ణస్థితి ఏడాది పొడవునా ఎక్కువ వేడిమి మరియు వర్షంతో కూడుకొని ఉంటుంది. ఇక్కడ ప్రతినిత్యం అపరాహ్న సమయాలలో జడివర్షం (down pour) కురుస్తుంది. అది సంప్రదాయరీతి వర్షం. అతి వేడిమి మరియు తేమ పరిస్థితి యొక్క ఈ శీతోష్ణస్థితి హితకరమైనదికాదు.

**2. సవన్నా మాదరి శీతోష్ణస్థితి ప్రదేశం :** ఇది సోమాలియా, ఇథియోపియా, సూడాన్, చాడ్ మరియు నైజర్ ప్రాంతాల భాగాలతో కూడుకొని ఉంది. ఈ మాదరి శీతోష్ణస్థితి ఎక్కువగా సూడాన్‌లో కనబడుతుంది. అందువల్ల దీనిని సూడాన్ మాదరి శీతోష్ణస్థితి అనికూడా పిలుస్తారు. ఇక్కడ వేడిమి ఎక్కువ. అది తగ్గు ప్రదేశాల కంటే తూర్పు ప్రాంతంలోని ఎత్తైన ప్రదేశాలలో తక్కువ. వేసవి కాలంలో వర్షపాతం ఎక్కువ.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




*భూపటం 15.9 - ఆఫ్రికా శీతోష్ణస్థితి ప్రదేశాలు*

**3. ఉష్ణ వలయ ఎడారి ప్రదేశం:** ఆఫ్రికా ఖండం ఉత్తర భాగం మరియు దక్షిణ భాగం రెండింటిలోను ఎడారులున్నాయి. ఈ ప్రదేశంలో వేసవి కాలం ఎక్కువగా వేడిగా ఉండి. చలికాలం చల్లగా ఉంటుంది. వేసవిలో చలికాలం కంటే పగలు మరియు రాత్రుల ఉష్ణోగ్రత విస్తరణలో ఎక్కువ వ్యత్యాసముంటుంది. వర్షం చాలా అపురూపం మోడాలు ఆకాశంలో చాలా అపురూపంగా ఏర్పడుతాయి.

**4. మెడిటరేనియన్ శీతోష్ణస్థితి ప్రదేశం:** ఆఫ్రికా ఖండంలోని ఉత్తర కోస్తా ప్రదేశం మరియు దక్షిణ తుది భాగాలలో ఇలాంటి శీతోష్ణస్థితి కనబడుతుంది. ఈ ప్రదేశంలో మొరాకో, ఉత్తర అల్జీరియా మరియు కేప్ ప్రాంతాలు కలిశాయి. అతి ఉష్ణం మరియు పొడి వేసవి అలాగే చల్లటి మరియు వర్షం కురియు చలికాలాలు ఈ శీతోష్ణస్థితి యొక్క ముఖ్య లక్షణాలు. ఇదొక్కటే చలికాలంలో వర్షం కురియు శీతోష్ణస్థితి ప్రదేశం.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**5. సమశీతోష్ణస్థితి గడ్డి భూముల ప్రదేశం :** దీనిని ఉన్నత వెల్డ్ ప్రదేశమని కూడా పిలుస్తారు. డచ్ బాషలో వెల్డ్ (Veldts) అనగా 'క్షేత్రం' అని అర్థం. ఈ శీతోష్ణస్థితి ప్రదేశం దక్షిణ ఆఫ్రికాలోని లోపలి ప్రదేశంలో కనబడుతుంది. ఇది సముద్ర తీరంనుండి దూరంగా ఉంటుంది. దీనివల్ల చలికాలం మరియు వేసవి కాలాల ఉష్ణోగ్రతా ప్రమాణంలో ఎక్కువ వ్యత్యాసముంటుంది. వేసవి కాలంలో వేడిమి ఎక్కువగాను, చలికాలంలో చల్లగాను ఉంటుంది. ఈ రెండు కాలాలలో వర్షపాత ప్రమాణం తక్కువగా ఉంటుంది.

**6. ఎత్తైన శీతోష్ణస్థితి ప్రదేశం:** ఇది ఇథియోపియాలోని ఎత్తైన భాగాలు మరియు తూర్పు ఆఫ్రికాలోని భాగాలతో కూడి ఉంటుంది. సముద్రమట్టానికి కంటే ఎక్కువ ఎత్తుగల ఈ ప్రదేశంలో చల్లటి శీతోష్ణస్థితి ఉంటుంది. వర్షపాతం తక్కువ అది వేసవి కాలంలో మాత్రం కురుస్తుంది.

**7. ఆర్ద్ర - ఉప ఉష్ణ వలయ శీతోస్థితి ప్రదేశం:** ఈ ప్రదేశం డ్రేకన్స్ బర్గ్ పర్వత భాగాలు మరియు మడగాస్కర్ ద్వీపాలు కలుపుకొని, తూర్పు కోస్తా వరకు విస్తరించింది. ఇక్కడి శీతోష్ణస్థితి వేసవి కాలంలో వేడిమి ఎక్కువగా ఉండి. వర్షాలుకురుస్తాయి. చలికాలంలో చల్లగా ఉండి, పొడిగా ఉంటుంది.

**8. శుష్క (పొడి) చలికాలం గల ఉప-ఉష్ణ వలయం:** ఇది ఆఫ్రికాలోని ఆగ్నేయ భాగాలతో కూడి ఉంది. అతి వేడిగా, వర్షాలు కురియు మరియు ఆహ్లాదకరమైన, పొడి వాతావరణం గల చలికాలాలు ఈ శీతోష్ణస్థితి ముఖ్య లక్షణాలు. భూమధ్య రేఖా ప్రదేశం తేమ శీతోష్ణస్థితి వలయ మాదరి లాంటి వర్షపాతం ఇక్కడ కూడా కనబడుతుంది. అయితే ఎత్తైన మరియు దట్టమైన మంచువల్ల ఉష్ణోగ్రత విస్తరణలో మార్పులు ఉంటాయి.

## సహజ వృక్షజాలం

ఆఫ్రికాలోని సహజ వృక్ష సంపదలో వైవిధ్యత ఉంటుంది. ఎందుకనగా వృక్షజాలం, జీవుల (ప్రాణులు) మధ్య శీతోష్ణస్థితి, మట్టి, భౌతిక లక్షణాలు మరియు మానవుని ప్రవేశాల పరస్పర పూరక ప్రభావం నేరుగా కనబడుతుంది. ఈ ఖండంలోని చాలా భాగాలలో వృక్షసంపద స్వరూపం మానవ కృత్యాల వల్ల మారిపోయింది. చాలా అరణ్యాలు, గడ్డి భూములు వివిధ ఉద్దేశాల వల్ల అంతరించి పోతున్నాయి. మరియు దహించుపోతున్నాయి. అందువల్ల ఆఫ్రికా ఖండంలోని ప్రస్తుత వృక్షాజాలంలో అన్ని 'స్వాభావికంకావు'

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




*భూపటం: 15.10 - ఆఫ్రికా సహజ వృక్షసంపద*

భూమధ్య రేఖయొక్క అధిక ఉష్ణోగ్రత మరియు ఆర్ద్ర భరిత శీతోష్ణస్థితి అక్కడ దట్టమైన అడవులు పెరుగునట్లు చేసింది. వృక్షాలు ఎత్తుగా పెరుగుతాయి. భూమధ్య రేఖ యొక్క సదా హరిద్వర్ణ అరణ్యాల ముఖ్య లక్షణమేమనగా అవన్నీ కూడా వెడల్పైన ఆకులు కల్గి ఉండి. అప్పు సస్యం (అధి సస్యం) గుణాలు కల్గి ఉంటాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

విశేష లక్షణాలు గల ప్రచేధ వృక్షాలు ఇక్కడ చాలా అపురూపం అదేవిధంగా ఉష్ణవలయ విలువైన గట్టి వృక్షాలైన రబ్బర్, బీటె, ఎబోని, సింకోన, తేగ, మహాగని, ఖర్జూరం మొదలగు వృక్షాలు పెరుగుతాయి. మ్యాంగ్రోవ్ వృక్షాలు కూడా సముద్ర తీరాలలోని సౌడు (జవుగు) ప్రదేశాలలో పెరుగుతాయి.

సదా హరిద్వర్ణంగా గల భూమధ్య రేఖా అడవుల నుండి ఉత్తర దక్షిణ భాగాలలో జాలి మరియు బెఅబ్యాబ్ (Baobab) వృక్షాలతో ఆవృతమైన సవన్నా అరణ్యాలున్నాయి. వర్షపాతం తక్కువగా గల ప్రదేశాలలో సవన్నా అడవులు ముళ్ళ పొదలు మరియు గడ్డి భూములకు దారి కల్పిస్తుంటాయి. ముళ్ళపొదలు, పైన్, జునిపర్, కార్క్, సిడార్, ఫిగ్ మరియు ఆలివ్ వృక్షాలు మెడిటరేనియన్ శీతోష్ణస్థితి గల ప్రదేశాలలో కనబడుతాయి.



*చిత్రం 15.3 - బెఅబ్యాబ్ వృక్షం*

పీఠభూముల ఎత్తైన ప్రదేశాలలో పర్వత వృక్షజాలం మరియు సహారా, కలహరి భాగాలలో ఎడారి వృక్షజాలం ఉంటుంది. ధక్షిణ ఆఫ్రికాలోని కర్రూ ప్రాంతంలో ప్రసిద్ధ పొట్టి వృక్షజాలం, నైలునది మైదానంలో 'సడ్' అను విశేష వృక్షజాలం పెరుగుతుంది.

**వన్యప్రాణిసంపద**

ఆఫ్రికాలోని వన్య ప్రాణి సంపదలో చాలా వైవిధ్యత ఉంటుంది. ఇక్కడ శీతోష్ణస్థితి పరిస్థితి, భౌతిక లక్షణాలు, అరణ్యాలు, మట్టి విధానాలు మరియు ఆసియా, యూరప్ ఖండాల సంపర్కం గురించిన ప్రాణుల వైవిధ్యతకు కారణమయ్యాయి వర్షం అడవుల ప్రదేశం చాలా వరకు ప్రాణుల స్థావరాలయ్యాయి. చింపాంజి, వివిధ రకాల కోతులు, గొరిల్లా, అడవి బర్రెలు, చిరుతలు మరియు ఇతర గొట్టెలుగల ప్రాణులు ఇక్కడ కనబడుతాయి.

మొసళ్ళు, నీటి ఏనుగులు, నదులు మరియు జలావృత తడి (బురద) ప్రదేశాలలో కనబడుతాయి. ఆకర్షణీయమైన వివిద రంగుల పక్షులు ఇక్కడ సర్వ సాధారణం **ఉదా:** ఉష్ణ పక్షి, గరుడ పక్షి, మిణుగురు పురుగులు మొదలగునవి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 15.4 - ఆఫ్రికా ప్రముఖ వన్య జీవులు

జీబ్రా, అడవి పిల్లి, జిరాఫి, ఖడ్గ మృగం, ఏనుగు, కృష్ణజింక, చిరుత పులి మరియు ఆఫ్రికా సింహాలు ఉష్ణ వలయపు గడ్డిభూములు మరియు సవన్నా ప్రదేశాలలో కనబడుతాయి.

ఎడారి ప్రదేశంలో తేళ్ళు, ఒంటెలు, బల్లులు, ఎడారి నక్కలు, వివిధ రకాల క్రిమి కీటకాలు కనబడుతాయి. వీటితో పాటు జింక జాతికి చెందిగ సుందర ప్రాణి (ఇంపాల) గాడిదలు, గుర్రాలు మరియు అడ్డాక్ష్ (Addax) కనబడుతాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



చిత్రం 15.5 - ఇంపాల మరియు అడ్డాక్స్‌లు

ఒంటె చాలా మహత్తర మరియు అందరికీ తెలిసిన ఎడారి ప్రాణి, దీనిని 'ఎడారి ఓడ' అని పిలుస్తారు.

**ఉష్ణపక్షి**

ఇది ఆఫ్రికా ఖండ మూలవాసి అయి, కలహారి ఎడారి, ఆఫ్రికా దక్షిణా మైదానాలలో కనబడుతుంది. ఇది ప్రపంచంలోనే జీవించగల అత్యంత పెద్ద పక్షి. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రమాణం గల గ్రుడ్లు పెడుతుంది. ఇది ఎగురలేదు. అయితే అత్యంత వేగంగా పరుగెడు పక్షి. తన కాళ్ళకు రెండు వ్రేళ్ళు కల్గిన ప్రపంచంలోని ఏకైక పక్షి.



చిత్రం 15.6 - ఉష్ణపక్షి

## 5. వ్యవసాయం మరియు పరిశ్రమలు

ఆఫ్రికా ఖండంలోని చాలా దేశాలలో వ్యవసాయం చాలా మహత్తర ప్రజా ఆరి ధ్క కార్యాచరణం సుమారు 75శాతం కంటే ఎక్కువ మంది వ్యవసాయ వృత్తిలో పని చేస్తున్నారు.

భూమధ్య రేఖ ప్రదేశం మినహాయించి ఆఫ్రికాలోని చాలా దేశాలలో రైతులకు వ్యవసాయం జీవనాధారం. ఆధునిక పద్ధతులైన రసాయనిక ఎరువులు, క్రిమిసంహారకాలు వాడకం చాలా తక్కువ. చాలాచోట్ల వ్యవసాయం మానవ శ్రమతో జరుగుతుంది. ప్రతి హెక్టార్ పంటరాబడి కూడా చాలా తక్కువ.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

చాలా వ్యవసాయ ప్రదేశాలలో ఆహార ధాన్యాలు, పప్పు ధాన్యాలు మహత్తర స్థానం పొందాయి. మొక్కజొన్న, వరి, చిరుధాన్యాలు, బంగాళదుంపలు, గెణుసు గడ్డలు, వేరుశెనగ, బటాణి మరియు గోధుమలు ఇక్కడి ప్రధాన పంటలు. భూమధ్య రేఖ వలయం శీతోష్ణస్థితిగల ప్రదేశాలలో పండ్లతోటల వ్యవసాయం ముఖ్యమైనది. బురుండి ప్రదేశం ఎగుమతుల కొరకు కాఫి, కోకో పంటలు కోటె-డి-వోరె మరియు ఘాన దేశాలలో ఘానలలో మరియు బటాణిలాంటి పప్పుధాన్యాలు గ్యాంబియా దేశాలలో పండించ బడుతున్నాయి. ఆఫ్రికాలో పండు ఇతరపంట లేవనగా చెరకు, అరటి, టీ(తేయాకు), నూనె గింజలు మరియు నిమ్మజాతి పండ్లు, ఇవన్నియుపెద్దపెద్ద ఎస్టేట్‌లలో మరియు నీటిపారుదల వ్యవసాయంలో పండిస్తారు.

సెనెగల్, మారిటానియా, మాలి, నైజర్, చాడ్, ఉత్తర సూడాన్, ఇథియోపియా, మరియు సోమాలియా దేశాలు (Sahel) పైపైన కరువుకులోనవుతుంటాయి. దీనితో అక్కడి ప్రజలు ఆకలితో అలమటిస్తారు.

ఆఫ్రికా ఖండం వివిధ రకాల పండ్ల జాతులకు ప్రసిద్ధమైంది. మెడిటరేనియన్ ప్రదేశంలో నిమ్మ జాతికి చెందిన ఆలివ్, నిమ్మ, కమల, ద్రాక్ష మొదలగు పండ్లు సామాన్యంగా ఉంటాయి. తూర్పు ఆఫ్రికాలో ముంతమామిడి (గోడంబి) పండిస్తారు. జాంజీబార ద్వీపం మరియు టాంజేనియాలు లవంగాల పంటకు ప్రసిద్ధి చెందాయి.

ఇక్కడ మొక్కజొన్నలు చాలా మహత్వం పొందాయి. స్వల్ప ప్రదేశాలలో వరి, చెరకు పంటలు పండిస్తారు. వాణిజ్య పంటలైన కాఫి, నూనెలు, వేరుశనగలను మధ్య, తూర్పు మరియు ఆఫ్రికాలోని ఇతర భాగాలలో పండిస్తారు. ఇథియోపియాలో వేలసంవత్సరాల నుండి కాఫి పంట పండిస్తున్నారు. ప్రత్తి పంటకు ఈజిప్ట్ దేశం ప్రసిద్ధమైనది.

యూరోపియన్లు నివసిస్తున్న (స్థిరపడిన) కీన్యా, దక్షిణాఫ్రికా మరియు జింబాబ్వేలలో పశువుల పెంపకం ముఖ్యవృత్తి, ప్రపంచంలోని 15శాతం పశువులు ఆఫ్రికా ఖండంలోనే ఉన్నాయి.

**వ్యవసాయం కుంటుబడటానికి కారణాలు:** ఆఫ్రికా ఖండంలో వ్యవసాయం వెనుక (కుంటు) బడటానికి కారణం పాత వ్యవసాయ పద్ధతులు, జీవనోపాధి వ్యవసాయ విధానం, పాత వ్యవసాయ పనిముట్లు ఉపయోగించడం, నిరక్షరాస్యత, బుడ కట్టు పద్ధతి, పెట్టుబడి మరియు విదేశీ పెట్టుబడుల కొరత మొదలగునవి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### పరిశ్రమలు నిధానాభివృద్ధికి కారణాలు

ఆఫ్రికాలోని అనేక దేశాలు నీరు, అరణ్యాలు మరియు ఖనిజ సంపదలు సమృద్ధిగా ఉంటాయి. ఈ సహజ వనరుల విస్తరణ సమానంగా లేదు. ఇక్కడి చాలా దేశాల ఆర్థికత్వం వ్యవసాయంపై ఆధారపడు గుణలక్షణాలు కల్గి ఉంటుంది.

గత శతాబ్దం మధ్య కాలం వరకు ఆఫ్రికా సహజ వనరులు యూరోపియన్ల నుండి లూటీ అయ్యేవి. ఇది అక్కడి పారిశ్రామికీకరణ నిధానం కావడానికి కారణమైంది. దీనితో పాటు పారిశ్రామికీకరణకు కావలసిన మూల భూత సౌకర్యాల కొరత, తక్కువ పెట్టుబడి, సాంకేతికజ్ఞానం కొరత, నిపుణులైన కార్మికుల కొరత, తక్కువ ప్రమాణ శక్తి, మరియు రాజకీయ అనిశ్చితులు ఆఫ్రికా దేశాలలో పారిశ్రామికాభివృద్ధి కుంటుపడటానికి కారణమైనాయి.

గతకొద్ది దశాబ్దాలలో జింబాబ్వే, నైజీరియా, ఈజిప్ట్, అల్జీరియా మరియు దక్షిణ ఆఫ్రికా పారిశ్రామికీకరణకులోబడిన దేశాలు. స్వాతంత్ర్యం పొందిన తరువాత ఆఫ్రికాలోని చాలా దేశాలు కుటీర పరిశ్రమల అభివృద్ధిలో ఆసక్తి చూపాయి. జవుళి (వస్త్ర) పరిశ్రమ, ఔషధులు, ఆహార సంస్కరణ మరియు పానీయ పరిశ్రమలు అమల్లోకి వచ్చాయి.

భారీ పరిశ్రమలైన ఇనుము, ఉక్కు, రబ్బర్, సిమెంట్ మరియు పెట్రోరసాయిన తయారీకేంద్రాలు దక్షిణఆఫ్రికాలో కేంద్రీకరణ చెందుతున్నాయి. అల్జీరియా, టునిసియా, ఈజిప్ట్ మరియు జింబాబ్వే దేశాలలో ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు విస్తరించాయి. విద్యుత్ యంత్రాలు, రవాణా ఉపకరణాలు, ట్రాక్టర్ల తయారీ మరియు యుద్ధాలకు ఉపయోగించు విమాన పరికరాలు మొదలనగునవి ఆఫ్రికా ఖండంలోని ఇతర ప్రముఖ పరిశ్రమలు.

## 6. విలువైన ఖనిజాలు

### వజ్రాలు మరియు బంగారం

ఆఫ్రికా ఖండం అపారమైన ఖనిజ సంపద కల్గి ఉంది. అయితే విలువైన ఖనిజాలైన వజ్రాలు, బంగారం మరియు ప్లాటినమ్‌లను ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్నది.

**వజ్రాలు:-** ప్రపంచంలోని మొత్తం వజ్రాల నిక్షేపాలలో 80శాతం ఆఫ్రికాలోనే కనబడుతాయి. జైరె మరియు దక్షిణాఫ్రికా దేశాలు చాలా ఎక్కువ వజ్రాలను ఉత్పత్తి చేస్తున్నాయి. అంగోల, నమీబియా మరియు ఘూన దేశాలు ఇతర ఉత్పత్తి దేశాలు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వజ్రాలను పారదర్శక మరియు పారిశ్రామిక వజ్రాలుగా విభజించడమైంది. పారిశ్రామిక వజ్రాలు ముఖ్యంగా కాగితం మరియు గుజ్జు కత్తరించు ఉపకరణాల తయారీలో ఉపయోగిస్తారు.

**బంగారం**:- ప్రపంచంలోని సగభాగం బంగారు నిక్షేపాలు దక్షిణ ఆఫ్రికా ఒకే దేశంలో కనబడుతాయి. విట్ వాటర్స్ ర్యాండ్ (ట్రాన్స్‌వాల్) మరియు ఆరెంజ్ ఫ్రీస్టేట్‌లు బంగారం విస్తారంగా వ్యాపించిన ముఖ్య స్థళాలు. ఈ ఖండం మొత్తం బంగారం ఉత్పాదనలో 50శాతం కంటే ఎక్కువ భాగం దక్షిణాఫ్రికా, జింబాబ్వే మరియు కాంగో (జైర్) గణతంత్ర దేశాలనుండి సరఫరా అవుతున్నది.




*భూపటం 15.11 - ఆఫ్రికా ప్రముఖ ఖనిజాలు*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## 7. జనాభా అభివృద్ధి, విస్తరణ, మరియు సాంద్రత

ప్రపంచంలో మొట్ట మొదట మనిషి కనిపించినది మరియు ఉపకరణాలు ఉపయోగించడం నేర్చుకొన్నది ఆఫ్రికాలోనేనని పరిగణించండమైనది మానవ శాస్త్రజ్ఞులు మరియు విజ్ఞానుల అభిప్రాయం ప్రకారం హోమోసెపియన్లు ఆఫ్రికాలోని కీన్య మరియు ఇథియోపియాలలోని తూర్పు సరోవరం దగ్గర కనిపించినట్లుగా తెలుస్తోంది.

అక్కడ ప్రధానంగా నీగ్రో మరియు వారి మూల నివాసుల గుంపుల నుండి కూడి ఉంది. ప్రస్తుతం ఆఫ్రికా కూడా వివిధ రకాల ప్రజలు మరియు కులస్థులను కల్గిఉంది. ఈ ఖండంలో వివిధ రకాల ప్రజలు, భాష మరియు సంస్కృతులు కలిసిపోయాయి.

Not to be republished ©KTBS




*భూపటం 15.12 - ఆఫ్రికా జనసాంద్రత*



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సుమారు 1051 మిలియన్ల జనాభా ఆఫ్రికా ఖండంలో నివసిస్తున్నారు. నైజీరియా, ఈజిప్ట్, ఇథియోపియా, జైరె మరియు దక్షిణాఫ్రికాలు ఎక్కువ జనసాంద్రత కల్గి ఉన్నాయి. గత మూడు దశాబ్దాలలో ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాలలో మరణ ప్రమాణం తగ్గింది దానికి కారణం ఎక్కువ ఆహార ఉత్పత్తి, ఔషధాల సరఫరా మరియు పరిశుభ్రత నిర్వహణా సంస్కరణలు. అయితే జనన ప్రమాణం పెరిగి అధిక జనసాంద్రతకు కారణమైంది. ప్రపంచాన్ని పోల్చి చూసినప్పుడు ఆఫ్రికా జనాభా అభివృద్ధి రేటు ప్రపంచ సరాసరి లేదా దానికి ఎక్కువగా ఉంటుంది.

సోమాలియా, ఇథియోపియా, చాడ్, నైజీరియా, మాలిగ మొదలగు కొన్ని దేశాలలో జీవితావధి చాలా తక్కువ. అనగా 50 సంవత్సరాలు మాత్రమే.

ప్రత్యేక విషయమేమనగా జనాభా విస్తరణ అసమాధానంగా ఉండటం అంత్యంత ఎక్కువ జనసాంద్రత ఆఫ్రికాలోని గిని కోస్తా ప్రదేశం, నైలు నదీలోయలు, తూర్పు ఆఫ్రికాలోని ఎత్తైన ప్రదేశం, మడగాస్కర్ మరియుఉత్తర కోస్తా, దక్షిణాఫ్రికా, జింబాబ్వే, జైరెల నగర మరియు గనుల ప్రదేశాలతో నిండుకొంది.

తక్కువ జనసాంద్రత ఎడారులు, పర్వత ప్రదేశాలు మరియు భూమధ్య రేఖా అభయారణ్యాలలో కనబడుతుంది. లిబియాలోని సహారా, అల్జీరియాలలో తక్కువ జనసాంద్రత ఉంటుంది. ఇక్కడి జనసాంద్రత ప్రతి చ.కి.మీ.కు 15 మంది.

ఆఫ్రికా ప్రజలను నాలుగు గుంపులుగా విభజించవచ్చు. అవి 1) పిగ్మీలు, బుశ్ మెన్‌లు మరియు మసాయిలు. వీరు సహారా ఎడారిలోని దక్షిణ భాగంలో నివసిస్తున్నారు. 2) అరబ్బులు వీరు ఉత్తర ఆఫ్రికాలో నివసిస్తున్నారు 3) ఇండియనులు వీరు దక్షిణ మరియు తూర్పు ఆఫ్రికాలో నివసిస్తున్నారు 4) యూరోపియన్లు వీరు దక్షిణ ఆఫ్రికాలో మరియు ఇతర సారవంతమైన నదీ మైదానాలలో నివసిస్తున్నారు.

**కొత్త పదాలు**

పర్యాయ ద్వీపం, ఖాతం, ఎడారి, సీళులోయ, సరోవరాలు, జీవితావధి, జనసాంద్రత, భూమధ్యరేఖ, భూకంఠం, కర్కాటక రేఖ, మకర సంక్రాంతి రేఖ, సవన్నా.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**మీకు తెలుసుండనీ**

- నైలు నది పొడవైన చాలా భాగం సహారా ఎడారిలో సాగుతుంది అయిననూ అది ఎప్పుడు ఎండిపోదు. దీనికి ముఖ్య కారణం నైలునది యొక్క జలాశయ ప్రదేశాలలో భారీప్రమాణంలో వర్షాలు కురవడం.
- సహారా ఎడారి ఆఫ్రికా ఖండం ఉత్తర భాగాన్ని ఆవరించిన ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన ఎడారి.
- లిబియాలోని ఇల్ అజిజియాలో ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ ఉష్ణోగ్రత $50^0$ సెల్సియస్ నమోదు అవుతున్నది.
- అడ్డాక్స్ అను ప్రాణి పొడవైన తిరిగిన కొమ్ములు శిఖరాలుగా గల జింక ఇది నీరు త్రాగదు. దీనికి బదులుగా తనకు కావలసిన నీటిని తాను మేయు గడ్డి మరియు మొక్కల నుండి స్వీకరిస్తుంది.
- ఆఫ్రికా ఖండంలో బెఅబ్యాబ్ అను వృక్షం ఉంటుంది. ఇది బాటల్ (సీసా) ఆకారంలో ఉండి, దీని కాండం నీటిని నిల్వ చేసుకోవడానికి ఉబ్బుకొని ఉంటుండి. ఇది 1000 నుండి 1200 లీటర్ల నీటిని నిల్వ చేసుకుంటుంది. నీరు కావలసిన ప్రయాణికులు కొన్నిసార్లు ఈ వృక్ష నీటిని ఉపయోగించుకుంటారు.
- ప్రపంచంలోని 24శాతం కాఫి ఉత్పత్తి ఆఫ్రికా ఖండంలోనే ఉత్పాదన అవుతున్నది.
- ప్రపంచంలోని 50శాతం కంటే ఎక్కువ కోకోను ఆఫ్రికా ఖండమే ఉత్పాదన చేస్తున్నది.
- పిగ్మిలు ప్రపంచంలోనే చాలా పొట్టి ప్రజలు. వారు కాంగో లోయలో నివసిస్తున్నారు.
- ఆఫ్రికా ఖండ ప్రజలు ఎక్కువ ఆరోగ్యకర శక్తి కల్గి ఉంటారు. అయితే వీరి నిరీక్షణా వయస్సు తక్కువ
- ఆఫ్రికా ఖండంలో 800 కంటే ఎక్కువ భాషలు మాట్లాడు వారున్నారు.
- ఆఫ్రికా ఖండంలో గ్రామీణ జనాభా ఎక్కువ. ఇది తక్కువ నగరీకరణం గల ఖండం

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 ఆఫ్రికా ఖండాన్ని చీకటి ఖండం అని ఎందుకు పిలుస్తారు?
2 ఆఫ్రికా ఖండాన్ని కేంద్రీయ భూఖండం అంటారు. ఎందుకు?
3 భూకంఠం అనగానేమి? ఆఫ్రికా ఖండంలోని భూకంఠం ఏది?
4 ఆఫ్రికా ఖండంలోని తగ్గు ప్రదేశాలను పేర్కొనండి.
5 ఆఫ్రికా ఖండంలోని చాలా ఎత్తైన పర్వత శిఖరం ఏది?
6 ఆఫ్రికా ఖండంలోని వివిధ రకాల వృక్షజాలం తెల్పండి.
7 ఆఫ్రికా ఖండంలోని అత్యంత పొడవైనది ఏది?
8 ఆఫ్రికా ఖండంలోని ముఖ్య ఆహార పంటలు ఏవి?
9 ఆఫ్రికా ఖండంలో వజ్రాల నిక్షేపాలు కనబడు దేశాలు ఏవి?

**కార్యాచరణాలు**

*1. భూపటంలో ఆఫ్రికా ఖండంలోని సీళులోయలో వచ్చే ముఖ్య సరోవరాలను గుర్తించండి.*

*2 భూపటంలో ఆఫ్రికా ఖండంలోని ముఖ్య నదులు, పర్వతాలు గుర్తించండి.*

*3. కర్నాటకలో బెఅబ్యాబ్ (సీసా ఆకారం) వృక్షం చిత్రం సేకరించండి.*

*4. ఆఫ్రికాలోని అడ్డాక్ష్ మరియు భారత దేశ జింకలతో పోల్చి, రాయండి.*

*ఇతరులకు కీడు చేయకండి. ఇతరులపైన కాలుపెట్టకండి.*
*మీా చేతనైనంత ఇతరులకు మంచి చేయండి.*
*సాధ్యమైనంత మంచి పనులు చేయండి*
*శక్తియే జీవితం. దుర్బలమే మరణం*
*-స్వామి వివేకానందుడు*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com